

ఆంధ్రసచిత్రవారపత్రిక



22-10-76
75 పైసలు


నిజాలని తెలుసుకోడానికి అబద్ధాలు అస్తమానం ప్రయాణించేస్తాయి - దీనికి టిక్కెట్టు లేదు
కానీ నిజాన్ని తెలుసుకోడానికి మాత్రం టిక్కెట్టు కావాలి
PURNA
రాజ్‌బాబు సమర్పించు బాబ్ అండ్ బాబ్ రిక్రియేషన్స్
మనిషి రోడ్డున పడ్డాడు
కథ: రాజ్‌బాబు
స్క్రీన్‌ప్లే దర్శకత్వం: సి.వి.రమణ్‌జీ
నిర్మాత శ్రీమతి లక్ష్మీఅమ్మాలు
సహనిర్మాతలు: జె వి యస్.ఆర్.శాస్త్రి చిట్టిబాబు B.com
మాటలు: భమిడిపాటి సంగీతం: శంకర్-గణేష్ కెమెరా: ఆర్ మధుసూదన్ కూర్పు: ఆత్మ కళ: భాస్కరరాజు నృత్యం: తార
అన్నపూర్ణ ఫిలింస్


నటసామ్రాట్, పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు నటించిన
రాజేశ్వరీ చిత్రా వారి
మహాత్ముడు
ఈస్ట్‌మన్ కలర్
కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం-నిర్మాణం
ఎమ్.ఎస్.గోపీనాథ్
సంగీతం:
టి.చలపతిరావు
ఫొటోగ్రఫీ:
పి.సెల్వరాజ్
నిర్మాణ నిర్వహణ:
బి.కృష్ణమూర్తి
VEEKAY



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938–1972]
శుక్రవారం : 22–10–'76
నళనామ సం. ఆశ్వయుజ బ. చతుర్థి
సంపుటము *70* : సంచిక : *8*

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టుతో ఏడాది చందా రు. 41–60
" ఆరుమాసాల చందా రు. 20–80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–520003.


విషయానుక్రమణిక

'సుప్రభాతం' పై మా ఒకటి

సీరియల్ కథలు :

వ్యాసాలు, శీర్షికలు :

మీకు వచ్చే వడ్డీ మీద కూడా మీరు వడ్డీ సంపాదిస్తున్నారా?



స్టేట్ బ్యాంక్ రిఇన్‌వెస్ట్‌మెంట్ ప్లాన్

ద్వారా మీరు మూలధనము మీద వచ్చే వడ్డీయే కాకుండా, ఆ వడ్డీ మీద కూడా వడ్డీ ఆర్జింపగలరు.

ధన సంపాదన కోసం మీరు చాల కష్ట పడతారు. మీరార్జించిన ధనం గూడ మీ కోసం స్టేట్ బ్యాంక్‌లో సంపాదించ నీయండి. స్టేట్ బ్యాంక్ రిఇన్‌వెస్ట్‌మెంట్ ప్లానులో రు. 1000/- (లేక వాటి గుణిజ ములలో) పెట్టుబడి పెట్టండి—వడ్డీ మీద వడ్డీ వస్తుంది.

మీ మొట్టమొదటి డిపాజిట్ నెల నెలా వడ్డీ సంపాదిస్తుంది. ఈ నెలసరి వడ్డీ మీద తిరిగి వడ్డీ లభిస్తుంది.

మీ కుమార్తె వివాహం, కుమారుడి ఉన్నత విద్య లేక మీ స్వంత ఉద్యోగ విరమణము వంటి అవసరాలకు సరిగ్గా సమయానికి అంది వచ్చేలా మీకు అనుకూలమైన కాల-వ్యవధిని ఎంచుకోండి.

ఏ కారణం చేతనైనా, మీకు డబ్బు అత్యవసరమైతే, వెంటనే మీకు మీ డిపాజిట్ పై అప్పు లభిస్తుంది.

PIN CODE FOR FAST MAIL

రక్తదానం చేయండి
ఒక ప్రాణాన్ని కాపాడండి.

పన్నుల విషయంలో లాభం:
మీరు ఏ సంవత్సరానికా సంవత్సరం వచ్చే వడ్డీ మీద ఆదాయపు పన్ను కట్టవలసి ఉంటుంది. కాని డిపాజిట్ కాల-వ్యవధి పూర్తియైన తరువాత జమ అయ్యే మొత్తం వడ్డీ మీద మాత్రం కాదు.

బ్యాంక్ డిపాజిట్ మరియు కొన్ని ఇతర పెట్టుబడులపై వచ్చే వడ్డీపై సాలుకు రూ. 3000 వరకు ఆదాయపు పన్ను లేదు.

విరిపి చేయబడిన చేతనాలు, కరువు భత్యాలు మీకు చెల్లింప బడినప్పుడు వాటి ద్వారా దీర్ఘ కాలిక ప్రయోజనాలను పొందేందుకు ఒక చక్కని అవకాశం.

వాటిని స్టేట్ బ్యాంకివారి రీఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ క్రింద పెట్టుబడి చేయండి.


100 రూ లు లేదా అంతకు మించిన (వదుల హెచ్చింపులోని) డిపాజిట్లు మాత్రమే స్వీకరించబడతాయి.

మాసముల సంఖ్య	స్టేట్ బ్యాంక్ రీఇన్‌వెస్ట్‌మెంట్ ప్లాన్ క్రింద రూ 1000 పైన జమ అయ్యే మొత్తం
13	రూ. 1090 22
25	రూ. 1180.71
37	రూ. 1318 46
49	రూ. 1442 14
61	రూ. 1659.02
62	రూ. 1672,84
72	రూ. 1817 59
84	రూ. 2007 92
96	రూ. 2218 17
108	రూ. 2450.45
120	రూ. 2707.04

ఇంకా ఎక్కువ వివరాలకు దేశమంతటా ఉన్న 4000 స్టేట్ బ్యాంక్ ఆఫీసులలో ఏ ఒక్క ఆఫీసుకైనా వెళ్ళి తెలుసుకోండి.

స్టేట్ బ్యాంక్

SBI-22-203 R Tel



రైలు ఆగింది. కిటికీలోంచి తల బయటికి పెట్టి చూసేను. సామర్లకోట! మా కంపార్టుమెంటులో ఉన్నవాళ్లలో ఓ ముగ్గురు అక్కడే దిగిపోయేరు. ఆ పెట్టెలో పాతికమందిదాకా ఉన్నాం. అదయినా ఆమూల కొందరూ, యీమూల కొందరూ విసిరేసినట్టుగా ఉన్నాం, నాకీ విధమైన వాతావరణ మంటె యిష్టంలేదెందుమాత్రవూ.

రైలు కిటకిటలాడుతుంటే అదో అనందంగా, అలజడిగా ఉండి, నాలో ఏదో ఉత్సాహాన్ని, ప్రేరేపణ శక్తినీ కలిగిస్తుంది.

"నువ్వెప్పుడూ ఏదో రాసేయాలనే తపన కొద్దీ మనుషుల్ని పరిశీలించాలని తాపత్రయ పడుతుంటావ్. కానీ మాలాటివాళ్లకా వాతావరణం మహా బోరు కొట్టేస్తుంది. అందుకే మేం ఏకాంతాన్ని కోరుకుంటాం" అన్న గోపీగాడి మాటల్లో ఎంతవరకు నిజముందా అని ఆలోచించేను.

"ఇక్కడే కూర్చుందామమ్మా!"

యీ లోకంలోకి వచ్చిపడ్డాను.


"ఎవరో "మెరుపుతీగ" మా పెట్టెలోకి ఎక్కుతోంది. ఆమెని చూడగానే నాలో అదో విధమైన ఆనందం కలిగింది. ఎందుక్కలిగిందీ? అనడిగితే కారణం మాత్రం చెప్పలేను. ఆమె మళ్లీ మళ్లీ చూడాలనిపించేంత అందంగా ఉంది. ఆ అందానికి కారణం ఆమెలో ఉందో, ఆమె కట్టుకున్న చీరలో వుందో తేల్చుకోలేక పోయేను.

ఆమెవేపు చూస్తున్నాను. ఆమె నావేపు చూసి పెట్టెలు సర్దుకోడం మొదలెట్టింది. ఆమె వెనక ముసలావిడ పోర్టరుతో దెబ్బలాడుతోంది. వాడు సామాను పెట్టేక– "పెట్టె చాలా బరువుంది. మరో పావలా ఎక్కువివ్వండి" అన్నాడు. కానీ ఆవిడ మాత్రం "నువ్వరిచిచచ్చినా యివ్వనుగాక యివ్వను...ఏం చేసుకుంటావో చేసుకో!...చూడబ్బాయ్! వీడి ఆగడం..." అని నాతో ఫిర్యాదు చేసింది. నేనా పోర్టరుని రెండు కసిరి, కిందికి దిగిపొమ్మన్నాను. వాడు ఏరేం మాట్లాడలేదు. ఏదో గొణుక్కుంటూ కిందికి దిగి పోయేడు.

ఈ దెబ్బలాట ఆ అమ్మాయికిష్టంలేదని మొదట్నుండి తెలుస్తూనే ఉంది. అందుకే "నువ్వూరుకో అమ్మా!... వాడే ఊరుకుంటాడు" అని తల్లిని కసిరింది విసుక్కుంటూ. అయినా ముసలావిడ ఊరుకోలేదు. అభిరికి నేను కలగజేసుకోడంతో, ఆ

నేను రచయితనయ్యాను

కొల్లూరు కోటేశ్వరరావు



అరుపులకో ఫుల్‌స్టాప్ పడింది. ఆమె నా వేపు కృతజ్ఞతగా చూసింది. ముసలావిడ తనను 'సపోర్ట్' చేసినందుకు నావేపు మెచ్చుకోలుగా చూసింది.

అది చాలు! నేను వాళ్లదగ్గర 'ఛాన్స్' అవడానికి!...

పెట్టెలూ, అవీ సర్దుకున్నాక, ముసలావిడని "ఎక్కడికెళ్తున్నారు?" అని అడుగుదామనుకున్నాను. కాని ముసలావిడే నన్నడిగింది.

"హైదరాబాద్ వెళ్తున్నాం నేనూ, మా ఫ్రెండూ..." అన్నాను.

ముసలావిడ మా ఫ్రెండు - అదే గోపీ - వేపు చూసింది. బెర్త్ మీద హాయిగా పడుకున్నాడు.

"మీరెంతవరకండీ ?" అనడిగేను, హైదరాబాదే అయితే బాగుణ్ణనుకుంటూ.

"విజయవాడ బాబూ !"

"ఆహా"

"హైద్రాబాద్ దేనికి ? ఉద్యోగానికా ?"

"కాదండీ ! ... ఆడిట్ పనిమీద ... " ఆవిడకి వివరంగా చెప్పినా అర్థంకాదేమోనని, వివరించి చెప్పలేదు.

"ఆహా" మరేం మాటల్లేవు.

ఆఅమ్మాయి నాయెదుటిసీట్లో కూర్చుని కిటికీలోంచి బయటికి చూస్తోంది. నేను కూడా కిటికీలోంచి బయటికి చూస్తూ మధ్య మధ్య పెట్టెలోకిదృష్టి సారిస్తున్నాను. అందుక్కారణం అమెవేపు దొంగచూపులు చూడాలని తప్పితే మరేం ఉద్దేశాలు లేవు.

ఆ అమ్మాయికూడా నావేపు చూస్తోందనీ కానీ నా చూపుల్తో తన చూపులు కలవకుండా జాగ్రత్తపడుతోందని నా అనుమానం !

ముసలావిడ కూర్చునే నిద్రపోతోంది.

"మీరిక్కడ పడుకోండి. నేనింకోదగ్గర కూచుంటాను కావలిస్తే..." ఏదో పెద్ద త్యాగానికి సిద్ధపడుతున్నవాడిలా లేచి నిలబడి అన్నాను.

ఆవిడ నన్ను బలవంతంగా కూర్చోపెట్టేసింది. నిజానికి ఆసీటు మారితే, మరి ఆ అమ్మాయిని ఎదురుగా చూసే అవకాశం ఉండులేదు. తర్వాతగానీ, నాకా ఆలోచన తట్టలేదు నన్నునేను రెండు తిట్టుకుని, ముసలావిడని నాలుగుసార్లు మనసులోనే మెచ్చుకుని, నవ్వుకుని కూర్చున్నాను.

ఏదో స్టేషన్ వచ్చింది ముసిలావిడ కళ్ళు తెరిచింది.

"బాబూ ! యిక్కడెక్కడేనా కాస్త చల్లని మంచినీళ్ళు దొరుకుతాయేమో !... తెచ్చిపెడ్తావూ..." అనడిగింది.

"అలాగే..." అని మరచెంబు అందుకుని రైలుదిగేను.

కావాలనే రైలు కదుల్తుండగా పరిగెత్తుకునివచ్చి యెక్కేను. ఆ అమ్మాయి మనసులో ఎటువంటి భావాలు కదలాడుతాయో అన్న భావనకలిగే, అపనిచేసేను. నేనాశించినట్టుగానే ఆ అమ్మాయి కిటికీలోంచి నావేపే చూస్తోంది. రైలు కదుల్తున్నా నేను యెక్కనందుకు ఆమె యెంతో బాధపడుతున్నట్టుగానూ, యింకేదోలాగనూ చూస్తున్నట్టనిపించింది నాకు.

మరచెంబు ముసిలావిడ చేతిలో పెట్టేను. 'మ్మనాయనే !' అందావిడ.

ఆ అమ్మాయివేపు గర్వంగా చూసేను ఆమె చూపుల్లో ఏదో నిశ్చింతా, తృప్తీ కనిపించేయి. నేను రైలు అందుకోగలిగినందుకేనేమో ? అనుకున్నాను.

ఇంతలో గోపీగాడు లేచేడు. బెర్త్‌మీద నుండి కిందికి దిగేడు. "ఎక్కడవరకు వచ్చేం ?" అనడిగేడు, కళ్ళు ఆదోలా తిప్పుతూ.

వాడు నేను పడుతున్న తాపత్రయాన్ని గాని గమనించలేదుకదా ? అని అనుకున్నాను.

"సామర్లకోట దాటేం..." అన్నాను ముభావంగా. కానీ ఆ భావాన్ని బయటికి

కనిపించనీయకూడదని కిటికీలోంచి బయటికి చూడసాగేను.

వాడు నా పక్కనే కూర్చుని, సిగరెట్ ముట్టించేడు. ఓ అయిదు నిముషాలు కూర్చుని, ఉన్నట్టుండి లేచేడు.

"మేడమ్! కొంచెం పక్కకి జరుగుతారా?" అన్నాడామెతో.

ఆమె చురుగ్గా చూసింది వాడివేపు.

"పెట్టెలో టవలూ, సబ్బూ తీసుకోవాలి..."

ఆమె అవతలి వేపుకి జరిగింది. నాకు వాడి ప్రవర్తన ఏ మాత్రం నచ్చలేదు. కావాలనే సినిమా డైలాగులు వల్లించేడు. అందుకు ఆమెకి కోపం వచ్చింది. వీడు భయపడి ఏవో అతకని మాటలు చెప్పేడు. వీడి వెధవాలోచన్ను నాకు తెలియకనా? ... కానీ ఆశ్చర్యమేమిటంటే ... ముసిలావిడ ఏం అనుకున్నట్టుగా కనిపించలేదు నా మట్టుకు...ఒకవేళ నన్నూ, నా మంచితనాన్నీ చూసి, యీ వెధవ అకతాయితనాన్ని క్షమించి ఉంటుందేమో!

వాడు పెట్టె తెరిచి, టవలూ సబ్బూ తీసుకుని బాత్‌రూం కెళ్లాడు. ఆమె మళ్లీ ఇటువేపువచ్చి కిటికీలోంచి చూడసాగింది. ఆమె ముఖంలో ఏవో విచార రేఖలు తొంగి చూస్తున్నట్టుగా అనిపించింది నాకు.

బహుశా గోపీగాడి మాటలవల్ల బాధపడిందేమో! ... వెధవని ఆ చెంపా, యీ చెంపా వాయించి కాళ్లమీద పడెయ్యాలనుకున్నాను. లేదా 'ఏమండీ! మా వాడి ప్రవర్తనని గురించి, వాడి మాటల్ని గురించి బాధపడకండి...వాడిలాటి వాళ్లకి ఎంత చదువుకున్నా మంచి సంస్కారం ఎలా అలవాటవుతుంది? ఆ ఇడియట్ తరఫున నన్ను క్షమించండి'

నేను రచయితను కాను

అన్నైనా కనీసం కోరుకోవాలనుకున్నాను.

కానీ — ఎందుకో అలా చేయలేకపోయాన్నేను.

ఇంతలో వాడు బాత్‌రూం నుండి వచ్చేడు. ఫ్రెష్‌గా ఉన్నాడు. యీసారి వాడు రాగానే ఆమె యివతలవేపు జరిగింది.

నాకెందుకో సంతోషమనిపించింది. అలాటి వెధవలకి వేరే తిట్లక్కర్లేదు కొట్నక్కర్లేదు. వాళ్లవేపు చూసే చూపులే చాలు' వాళ్లని దహించి వేయడానికి! చెప్పుతో కొట్టినట్టే అవుతుంది. ఆమె వాడివేపు చూసిన చూపులో వాడిపట్ల ఆమెకున్న అసహ్యం, కోపం, నిర్లక్ష్యం స్పష్టంగా నా కళ్లక్కనిపించాయి.

ముసలావిడ గాఢ నిద్రలో ఉన్నట్టుంది. ఎందుకంటే ఇంతకు ముందు నేను అటు నుంచి యిటు కదిలినా, వెనకసీట్లో ముసి అతను దగ్గినా కళ్లు తెరిచి చూసేది. హాయిగా నిద్రపోతున్న ఆవిడని చూడగానే నాకూ నిద్ర పోవాలనిపించింది.

యీ హైదరాబాద్ ప్రయాణమంటే యింతే! మా ఊరినుండి యీ ఎక్స్‌ప్రెస్‌ని అందుకోవాలంటే రాత్రి రెండు గంటలకే స్టేషన్‌లో ఉండాలి. అంటే రాత్రికి నిద్ర త్యాగం చేయాల్సన్నమాట!

రైలెక్కిన దగ్గర్నుంచి యిప్పటివరకు ఆపుకోగలిగాను కానీ, యిప్పుడు మరి నిద్ర ఆపుకోలేకపోయేను.

"నేను పడుక్కున్నాక యీ వెధవగానీ, ఆమెతో అసభ్యంగా ప్రవర్తిస్తే?... అమ్మో! యింకేమన్నా వుందీ?...వీడివల్ల నా పరువు కూడా పోతుంది...యెలారా భగవంతుడా?.."

అనుకుంటూ బెర్త్ ఎక్కి ఏదో ఆలోచించ సాగేను.

నా ఆలోచనల్లో నేనుండగానే. నిద్ర మబ్బులా కమ్మేసింది. మరి నాకు తెలివి రానంతగా నిద్ర పట్టేసింది.

* * *

మళ్లీ తెలివొచ్చేసరికి, రైల్లో వెలుతురు బాగా తగ్గినట్టనిపించింది. టైమ్ చూసుకున్నాను. బాప్‌రే!...అయిదున్నరయింది.

ఇంకేముంది? విజయవాడ వచ్చేసుంటుం దీపాటికి!

గాభరాగా బెర్త్‌మీదనుండి కిందికి దిగేను. గోపీగాడూ. ఆమే ఏవో మాట్లాడుకుని నవ్వుకుంటున్నారు. ముసలావిడ లేదు. బాత్రూం కెళ్లినట్టుంది.

ఆమె నావేపు చూసి పలకరింపుగా నవ్వింది.

నాకు అది సంతోషంగానే అనిపించినా, ఆమె వాడితో మాట్లాడడం మాత్రం ఎందుకో నచ్చలేదు. ఆమె నా కిష్టంలేని పనేదో చేస్తున్నట్టు ఫీలయేను.

నేను ఆమెని అంతగా పరిశీలిస్తున్నానా?.. అయినా ఆమె ఎవరితో మాట్లాడితే నాకేం? నాకసలు ఏమవుతుందని?...

అలా సరిపెట్టుకుందామనుకున్నా, నా మనసులో అలజడి మాత్రం తగ్గలేదు. నా సొత్తుని ఎవరో ఎత్తుకుపోతున్నట్టు ఫీలవసాగేను.

'ఒరే! నీ కథలంటే ఆమెకి చాలా యిష్టంట...నీ కథలన్నీ ఆసక్తిగా చదువుతుంది." అన్నాడు.

"థాంక్స్!" కృతజ్ఞతగా చూస్తూ అన్నాను.

ఆమె నన్నూ నా కథల్నీ "లైక్" చెయ్యడం నాకెంతో సంతోషమనిపించింది. కానీ వాడు ఆమెని ఏకవచన ప్రయోగం చేయడం నేను ఏంతమాత్రం 'లైక్' చెయ్యలేక పోయేను.

వాళ్లిద్దరూ అంతగా సన్నిహితులయేరా? మొదట ఆమె వాడిని చూసిన చూపు నాకిప్పటికీ గుర్తే! ... అటువంటి...ఆమె! వాడితో మాట్లాడుతూ, పగలబడి నవ్వడం నాకేమిటోలా అనిపించించి... వీడేదో వలపన్ని, మత్తుని కలిగించి ఉంటాడు. ఆమె వీడి ఆకర్షణశక్తికి లోనై ఉంటుంది.

అదే వీడిలోని టెక్నిక్!... ఎటువంటి వారినైనా తనమాటల్తో వశపర్చుకోగలిగే



శక్తి పీడికుంది ... ఆశక్తి కథలలో తప్ప, నిజజీవితంలో నాకు అణుమాత్రమైనా లేదు. ఉంటే ఎంతోమంది అమ్మాయిల్ని నాచుట్టూ తిప్పుకునుండేవాణ్ణి కానూ?

"కొత్తకథలేమైనా రాసేరా?" అమె అడిగింది.

"ఏవో రాస్తున్నానండీ ... ఇంకా అచ్చు కావలసినవి రెండు మూడు పత్రికలలో ఉన్నాయి..." గర్వాన్ని అణిచిపెట్టి అన్నాను.

"మీ పడబోతున్న కథగురించి చెప్పండి" ఆసక్తిగా అడిగిందామె.

నాకథగురించి ఆమె కుతూహలాన్ని ప్రకటించడం నాకు చాలాహాయినికలిగించింది. కథ వినిపించసాగేను. ఆమె కుతూహలంగా వింటోంది అ ప్రేమకథని. కథ చెప్తున్నంత సేపూ ఆమె నా కళ్ళలోకి ఆసక్తిగా చూస్తూనే ఉంది. అలా చూస్తున్నపుడు నాలో ఏవో అలజడి రేగింది. తత్ఫలితంగా ఒకసీక్వెన్స్ ముందరా, రెండోసీక్వెన్స్ చివరా...యిలా గందరగోళంగా తయారైంది ఆమెకూడా నావేపు ఆశ్చర్యంగా చూసింది, ఇదేంకథన్నట్టు ?...అప్పటికిగాని నన్ను నేను సర్దుకుని, కథ పూర్తిచేయలేక పోయేను.

గోపీగాడు మధ్య మధ్య తన ఉనికిని తెలియచేయడానికేనా అన్నట్టు దగ్గడం, తుమ్మడం లాటివి చేసేడు. ఆమె వాడిని గురించి అసలు పట్టించుకోలేదు, కథ పూర్తయేవరకూ. కథ చివర్న హీరో, హీరోయిన్తో తనామెని ప్రేమిస్తున్నట్టుగా చెప్పే సీక్వెన్స్ గమ్మత్తుగా రాసేను. ఆ సీక్వెన్స్ని యథాతథంగా చెప్పేక, ఆమె చాలా మెచ్చుకుంది.

"చాలా బాగా రాసేరుకదూ?" అని గోపీని కూడా అడిగింది.

అవునన్నట్టుగా తలూపేడు. కానీ ఏం మాట్లాడలేదు. నిజానికి ఆ కథ రాస్తున్నపుడు ఎలా ముగించాలా అని తన్నుకు చచ్చేను. వీడు ఇలా ముగింపుని సూచించేడు "నువ్ కూడా కథలురాయగలవురోయ్..." అని వాణ్ణి ఉబ్బేసి, అ ముగింపురాసేను. "అది నేను చెప్పిందేనండీ..." అని యిప్పుడెక్కడనేస్తాడోనని, ఆమె వాడినికూడా మెచ్చుకుంటుందనీ చాలా భయపడి చచ్చేను. కాని వాడేం అననందుకు ఎంతో సంతోషించేను. "టైమెంతయిందండీ?..." నన్నడిగింది.

వాడిదగ్గర వాచీ ఉన్నా నన్నే అడగడం, నాకో ప్రత్యేకతని ఆపాదిస్తున్నట్టేకదా మరి?

"పావుతక్కువ ఆరు" అన్నాను.

"యిక విజయవాడ వచ్చేస్తుందీ..." అని లేచి ఆమె సామాన్లు సర్దుకోసాగింది.

అప్పుడు ఆమె పైట జారి కిందపడింది. నేను మర్యాదస్తుడిలాగా, మరోవేపు తిరిగి కూర్చున్నాను. గోపీగాడు మాత్రం ఆమెవేపే చూస్తున్నాడు.

పదిహేను, యిరవై సెకండ్ల తర్వాతే మళ్ళీ ఆమె ముఖంలోకి చూసేను. ఆమె ముఖంలో గోపీపట్ల అసహ్యాభావం కనబడుతుందని నేనూహించేను. కానీ అటువంటిదేమీ జరగలేదు. ఆమె మామూలుగానే మాట్లాడసాగింది.

ఇంతలో ముసిలావిడ బాత్రూం నించి వచ్చింది. "అమ్మాయ్! సామాన్లన్నీ సర్దేసేవా? వచ్చేదే విజయవాడ" అని కంగారు పెట్టేసింది.

నేను నవ్వుతున్నాను. బాత్రూంలో ముఖం కడుక్కుని వచ్చేసరికీ, అరైంది. సామాన్లు తలుపు దగ్గరికి చేరవేసుకుంటున్నారు ఆడవాళ్ళిద్దరూ. నేను కూడా వాళ్ళకి సాయం చేసేను. నన్నుచూసి గోపీగాడు కూడా సాయం చేయసాగాడు.

పెట్టెని చేరవేస్తున్నపుడు కావాలనే ఆమె చెయ్యిపట్టుకున్నాను—ఆ పని కాకతాళీయంగా జరిగిందనిపించేలాగ.

ఆమె నా ముఖంలోకి చూసింది. కానీ ఆ ముఖంలో ఏ విధమైన కోపంగానీ, అసహ్యభావం కానీ లేవు. పైగా నన్నుచూసి నవ్వింది. నన్నునేనే మరిచిపోయేలా చేసింది ఆ నవ్వు. ఆ తర్వాతేం చేయాలో నాకు తోచలేదు. చెయ్యి వదిలేసి, 'సారీ!' అన్నాను.

విజయవాడలో రైలాగింది.

వాళ్ళిద్దరూ కిందకి దిగిపోయేరు. అక్కడ ఇరవై నిముషాలకి పైగా ఆగుతుంది. మేం కూడా ప్లాట్ఫారం మీదకి దిగి, నిలబడ్డాం. వాళ్ళ సామాన్లకని, పోర్టరుతో బేరం కుదిర్చేను. వాళ్ళు వెళ్ళడానికి సిద్ధమవుతూ, "మరి మేం వెళ్తామండీ" అని ఆమే, "వెళ్తాంబాబూ!" అని ముసిలావిడా అన్నారు.

"అలాగేనండీ" అన్నాన్నేను.

"అలాగే విజయవాడీసారొచ్చినప్పుడు తప్పకుండా కలుస్తాను" అన్నాడు వాడు.


"తప్పకుండా" అందామె నవ్వుతూ. అప్పుడామె కళ్ళలో ఏవో మెరుపులు కనిపించేయి.

తర్వాత వాళ్ళిద్దరూ బయటికెళ్ళిపోయేరు. మేమిద్దరం కాంటీన్లో కూర్చున్నాం, "టిఫిన్ తీసుకుందామా?" అనడిగేను.

"నాకేంవద్దు. మేం రైల్లో ఉన్నాం యిందాక" అన్నాడు.

ఆమెతో టిఫిన్ తినడమే గొప్పగా ఫీలవుతున్నట్టున్నాడు. అది నాకు చెప్పాలనీ ఎదన పీడికి!

నే నొక్కణ్ణే టిఫిన్ తీసుకున్నాను. కాఫీ



మాత్రం అరకప్పు తాగేడు. రైలెక్కి మా సీట్లలో కూర్చున్నాం. వాడేమైనా చెప్తాడేమో —ఆమె గురించి—అనుకున్నాను. కాదు కాదు. ఆశించేను. కానీ అదేం జరగలేదు. వాడంతట తనే ఏ సంగతేనా చెప్పే అలవాటుంది వీడికి! ఆ సంగతి తెలిసే అడగలేదు నేను. పైగా అడిగితే మరింత "ఫోజు" కొడతాడు కూడా.

అదీకాక ఆమె గురించి అడిగితే — "నీకేమిటా యింటరెస్ట్ ?" అని వాడు అనటం ఖాయం. అప్పుడు నేను మాటలకోసం తడుముకోలేక చావాలి.

అందుకే నే నడగలేదు.

అయితే వాడుకూడా ఏం చెప్పలేదు!!

* * *

ఇది జరిగి ఆర్నెల్లు దాటింది. ఆఫీసు పనిమీద గోపీని విజయవాడ పంపించేను. అది చాలా ముఖ్యమైంది. అందుకే వెళ్ళిన తర్వాత ఏం జరిగిందీ టెలిగ్రామ్ యిమ్మన్నాను. అన్నట్టుగానే టెలిగ్రామ్ యిచ్చేడు.

మర్నాడే వాడిదగ్గర్నుంచి ఉత్తరం కూడా వచ్చింది.

వాడిదగ్గర్నుంచి ఉత్తరం వస్తుందని నే

నేను రచయితనుకాను

హించలేదు. ఉత్తరం తెరిచేను:

"ఒరేయ్ !

ఆర్నెళ్ళ క్రిందట రైల్లో మనకో అమ్మాయి. దాన్తోపాటు ఓ ముసల్ది ఎదురయ్యేరు... గుర్తుందా?..ఉండేవుంటుందిలే! రాస్తానుండు...

నిన్న రాత్రి రూములో చలిగా ఉంది. ఎముకల్లో కొరికగా ఉంది. ఓర్చుకోలేక పోయేను. ఖరీదైన అందాన్ని కొనుక్కుందికి టాక్సీలో బయల్దేరేను. [బోరు కొడుతోందా ఏం చేస్తాం?... సినిమాటిక్‌గా ఉత్తరాలు రాయడం నీ సహవాస దోషంవల్లే వచ్చింది.]

టాక్సీ ఓ యింటిముందాగింది. వాడి చేతిలో అయిదు రూపాయల నోటు పెట్టి, లోపలకెళ్ళేను.

లోపల చీకటిగా ఉంది. ఎవరో కూర్చుంది.

"ఎవరు కావాలి బాబూ?" అనడిగింది.

"ఎవరో ఒకరు..." డైలాగు బాగుంది కదూ ?

"రండి..." ఆ గొంతెక్కడో విన్నట్టుగా గుర్తు.

క గదిముందు ఆగిందామె. నేనా గదిలోకి వెళ్ళేను. లోపల అందమంతా వెదజల్లుతూ 'ఆమె' మంచంమీద కూర్చుంది.

"మీరా?" అంది ఆశ్చర్యంగా.

"మీరనుకోలేదు..." తడబడుతూ, ఎందుకో సిగ్గుగా కూడా అన్నాను.

"నేనని తెలిస్తే రాకపోయేవారా?" [illegible]రగా నవ్వుతూ అంది.

"ఎందుకురానూ?... వస్తాను మాటిస్తేనుగా..." అన్నాను చేతులు ఆమెచుట్టూ వేసి.

"ఆహా...భలే వాడు..." మరి మాట్లాడ దాన్నికవకాశం లేకుండా చేసేను.

ఆ తర్వాత ఆమె చేతులు నా చుట్టూ పెనవే.........

ఇక రాయడం— అసభ్యమనిపించి, ఇంతటితో ముగిస్తున్నాను.


తా. క. :— నువ్వు రచయితవి కావంది... సారీ ! గోపి."

ఉత్తరం మడిచి డ్రాయర్లో పడేస్తూ— "నిజమే! నేను రచయితను కాను." అనుకోకుండా ఉండలేకపోయా నెందుకో !

క్షయ - 3
క్షయరోగ శాస్త్రం

డా॥ ఓ. ఏ. శర్మ

(గత సంచిక తరువాయి)



క్షయవ్యాధి శరీరములో ఏభాగమునకైనా సోకవచ్చును

ఊపిరితిత్తులు

క్షయ క్రిములు మనిషి ఊపిరితిత్తులలోకి ప్రవేశించి వాటిలోని 'అల్వియోల్'లో లేక వాయుగోళాలలో స్థావరాలు ఏర్పరచుకుంటాయి. ఇక్కడ క్రిములు, రక్తకణాలు, చీములన్నీ కలిసిన పదార్థం పేరుకుంటుంది. ఈ పదార్థాన్ని ఇంగ్లీషులో "ఎక్సుడేట్" అంటారు. [తెల్లకణాలు క్రిములతో పోరాడుతూ ఉంటాయి.]

ఆరోగ్యవంతుల ఊపిరితిత్తులు ముట్టుకుంటే లేడిగుడ్డలాగ, బోలు బోలుగానూ ఉంటాయి.

క్షయ వచ్చినవారి ఊపిరితిత్తులు గట్టిపడిపోయి దుంపలాగ ఉంటాయి స్పర్శకి. ఇంగ్లీషులో దీనిని కన్సాలిడేషన్ అంటారు.

వాయుగోళాలు (అల్వియోలిలో) వ్యాధికి గురిఅయి వాటిలోని క్రిమిస్థావరాలు శిలలు వేసిన దశలో "నాడ్యులర్ ట్యూబర్ క్యులోసిస్" అంటారు. అంతకి ముందే బ్రాంకోనిమోనియా దశ వస్తుంది.

ఏయి దశలో మారిన పిదప జబ్బు చేసిన భాగం మురిగిపోయిన జున్ను లాగ తయారవుతుంది. చెడిపోయిన మాంసం దగ్గు ద్వారా కఫంతో బయటికి వచ్చేస్తుంది. జున్నులాంటి వస్తువు ఏర్పడే ఈ మార్పుని "కేసియేషన్" అంటారు. ఇది బయటికి వెళ్ళిపోయిన తరువాత ఖాళీలు ఏర్పడుతాయి. కనుక అవి "ఎక్స్‌రేల"తో కనపడుతాయి. ఈ ఖాళీని ఇంగ్లీషులో "కావిటీస్" అంటారు.

శరీరం క్రిమితో యుద్ధానికి పూనుకున్నప్పుడు యుద్ధం చేసే శరీర భాగపు మాంసం గట్టిపడుతుంది. ఒక విధంగా ఇది కాంక్రీటుతో గట్టిపడినట్లు భావించవచ్చు! ఈ పద్ధతిని ఇంగ్లీషులో "ఫైబ్రోసిస్" అంటారు. ఇది మచ్చలాగ కనిపిస్తుంది.

పయిన చెప్పిన కావిటీలలోని ద్రవపదార్థం క్రిములతో కూడి శరీరంలోని ఇతర ప్రదేశాలకి పోరి జబ్బుని రేకెత్తింప చేస్తుంది. అంతే కాక జబ్బు ఉన్న రక్తనాళాలు పగుళ్ళన్నీ పోయి పగిలి రక్త స్రావానికి దారి తీస్తుంది. ఇది క్షయ కనిపించే భయంకర లక్షణాలలో ఒకటి. అప్పుడు ఆయాసం ఎక్కువ అయి పేషంటుని ఆసుపత్రికి తీసుకుపోవలసి వుంటుంది.

గుండె, ఊపిరితిత్తులు రెండిని నడిపే జోడెద్దుల లాంటివి. ఊపిరితిత్తులలో రక్త స్రావం కుంటుపడితే గుండెకి దెబ్బ - గుండె రక్తాన్ని ప్రాణవాయువుకోసం వీటికి పంపుతుంది కనుక ఈ పరిస్థితి ఏర్పడినప్పుడు ఆయాసం వస్తూ వుంటుంది. శరీరంకూడా వాపు చూపుతూ వుంటుంది.

ఊపిరితిత్తిని ప్లూరా అనే సన్నని పొర ఆవరించి వుంటుంది. ఇందులో నెడునీరు ఆవరించటం క్షయ లక్షణాలలో ఒకటి. ఈ నీటిని తీస్తే ఆయాసం తగ్గుతుంది.

ఊపిరితిత్తులలో శిలలలాగ కనిపించే క్షయ రక్తనాళాలద్వారా కాలేయం, బొమికలు, మెదడు పయిపొర, మొదలయినవాటికి పోక వచ్చు. మెదడుమీద వస్తే టి. బి. మెనిన్జయిటిస్ అంటారు.

క్షయ గొంతుకలో జబ్బ పెట్టికి పంపించవచ్చు.

పొట్ట, పేగులు

క్రిమి కలుషితమయిన కఫాన్ని మింగితే గొంతుకలో పుళ్ళు పుట్టవచ్చు.

పేగులలోనూ పుళ్ళు ఏర్పడి అవి పెద్దవి కావచ్చు. కడుపునెప్పి, జ్వరం, ఆకలి లేకపోవటం, బరువు తగ్గటం మొదలయినవి రోగలక్షణాలుగా తెలుతాయి. పేగులలోనూ ఊపిరితిత్తులలోలాగే "ఫైబ్రోసిస్" రావచ్చు అప్పుడు పేగులలో కదలికలుతగ్గి కడుపునెప్పి, వాంతులు మొదలుపెడతాయి. సత్వర చికిత్స అవసరం.

కడుపు లోపలిభాగం చుట్టూ ముట్టి పొర ఒకటి వుంటుంది. దీనిని "పెరిటోనియమ్" అంటారు. దీనికి క్షయ వస్తే కడుపులో నీరు చేరుతుంది. పొట్ట బానలాగ తయారవుతుంది.

మూత్రపిండాలు

వీటిలో కూడా జున్నులాంటి పదార్థం


(46వ పేజీ చూడండి)

ఏది పాపం!

బొంబాయిలో యిదేప్పగా దట్టెట్టి పేకా ట్టానికి వీల్లైన హోటళ్ళు నిర్మిస్తున్నారట. ఇలా పేకాటనేజూదాన్ని ప్రోత్సహించ వచ్చునా అని చట్ట సభలో అడిగితే "పేకాట జూదంకాదు జూదం పాపంకాదు. మనిషి మనస్సులో తీరని కోర్కెలా మిగలడమే పాపం" అన్నారట మంత్రి గారు.

ఎలుకలకి కరువా?

మనదేశంలో ఎలుకలు అధికమనీ, ఎలుకలు తాకిడికి దేశం దద్దరిల్లి పోతోందనీ, సాటొక్క విపర్యాలతో వార్తలున్నాయి. కానీ తిరుచ్చి కాలేజి అధికారులు జువాలజీ విభాగంలో పాటాలు బోధించి, ప్రాక్టికల్స్ చేయించాలంటే ఎలుకలే దొరకటం లేదనీ, చాలా కష్టంగా వుందనీ అంటున్నారట. వచాకాలే



జికి రోజా యిరవై ఎలుకలు కావాలి. దొరక్క నానాఅవస్థ పడుతున్నాము. అని తిరుచ్చి బిషప్ హెబ్బార్ కళాశాల ప్రొఫెసర్ అన్నారట. తిరుచ్చిలోనే మొసళ్ళను పెంచే వో పెద్ద మనిషి తాను ప్రతిష్ఠాపకూ వో ఏలుకలబోను యిచ్చినట్టు రోజా ఆ పాపంను వెళ్ళిబోనులో పట్టుబడ్డ ఎలుకలను తెచ్చి తన మొసళ్ళకు ఫలహారంగా యిస్తున్నట్టు ప్రకటించారట.

మావో-మెచ్చుకున్న తెలుగు రుచులు

మా—సే—టుంగ్ విపరీతమైన కారంతినే వారట. ఎంతకారం పెట్టినా కూడా ఇంకావాల్నే ఉనేవారట. వో సారి ఆంధ్రా పూరణాలు, పచ్చళ్లు పెట్టెపరికవి రుచిచూసి, ఆహా ప్రహ్మాండంగా వున్నాయి అన్నారట—వార్చి!

పెళ్లివారికి దారుని ఢీకొన్న లారీ

మధుర "తిరుపరకుంద్రం" సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సన్నిధిలో పెళ్ళి చేసుకోడానికి పెళ్లి కూతురుతో సహా పన్నెండుమంది కారులో

ఫాల్కుని డైరి

వెళ్తుండగా పాండ్య రాజపురం అనేచోట అకారో నో లారీ బలంగా ఢీకొందట. ఆత్ఫలితంగా పెళ్ళి కూతురు వలుగురు అన్నలలో ముగ్గురు అన్నలు, పెళ్లి కూతురు వదినగారు, పెళ్ళి కూతురు చెల్లెలు, వో ఇద్దరాడపిల్లలు మొత్తం అక్కడికక్కడే చనిపోయారట.

పెళ్లికూతురు మధుర ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రమాద స్థితిలో వున్నదట.

వృధా అయిన ఖర్చు

తమ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి రెండువందల సంవత్సరాలు నిండిన శుభ సంవత్సరంలో అమెరికా నైలాను గుడ్డలో 350 అడుగులు పొడుగు 190 అడుగులు వెడల్పు వున్న తమదేశపు జండాను 75 వేల డాలర్ల ఖర్చుతో కుట్టించిందట. తీరా ఆ జెండా ఎగురవేయబోయే సరికి గాలి దెబ్బకది రెండుగా చిరిగిపోయిందట.

భర్తకు రెండో పెళ్లి చేసి ఆత్మహత్య చేసుకున్న భార్య

రాసిపురం (తమిళనాడు)లో 40 ఏళ్ల సింగోటన్ అనే అతనికి, అతని భార్య 35 ఏళ్ల తంగాయికి ఒక్కగానొక్క కొడుకు 18 ఏళ్ల గనేశన్ ఏదో జ్వరం వచ్చి చనిపోయాడట. ఇహసంతానం వుండదనీ అలా అవ్వనీక్లేదని తంగాయి తన భర్తను ఒప్పించి రెండోపెళ్లి తాను దగ్గరుండి మరీ జరిపించిందట. తీరా పెళ్లయ్యాక భర్త ఎంతసేపూ రెండోభార్యతో వుంటున్నాడని తనవేసి కూడా చూడటంలేదని తంగాయి ఆత్మహత్య చేసుకుందట.

మూడొంతులు మన దేశంలోనే

ప్రపంచంలోవున్న గుడ్డివారిలో మూడో వంతుమంది మన దేశంలో వున్నారట. లెక్కలోకి రాని గుడ్డివారు మన దేశంలో యింకా వుండి వుంటారని నిపుణుల అభిప్రాయమట.

విదేశీయుల కోసం కుక్కల పందాలు!

మహారాష్ట్ర ప్రభుత్వం బొంబాయిలో కుక్కల పందెం ప్రారంభించ నున్నట్లు ప్రకటించిందట. గుర్రప్పందాల్లాగానే యీ పందాలూ వుంటాయట. ఈ పందాలు ఆరంభించడానికి కారణ మేమంటే విదేశీయుల్ని ఆకర్షించడానికన్నమట. చెడ్డపనులు, చెడ్డ గుణాలూ మనోళ్ళ కోసమని చెప్పడంలో ఆనందం వుందా!

ఏటా అరవైవేల ఆత్మహత్యలు!

మనదేశంలో ప్రతియేటా సుమారు అరవై వేలమంది ఏదోవో కారణంగా ఆత్మహత్య చేసుకుంటున్నారట వీరిలో 25 శాతం పద్దెనిమి దేళ్ల వయస్సువారట. 60 శాతం ముప్పయేళ్ల వారట. జీవితంలో యింకా చాలా భాగం అనుభవించవలసివున్న వారే ఆత్మహత్య చేసుకునే వారంతా! మర్లేపోతే వయస్సు పోయినవారూ రోగులూ అనేవారూనా యీ పని చేస్తోంది!

ప్రియుని ఆత్మహత్యకి దారితీసిన ప్రేమ కలాపం!

తంజావూరుకు చెందిన వో వూరిలో మణి అనే అతనూ, లక్ష్మి అనే అమ్మాయి పరస్పరం ప్రేమించుకుని అంతట మించడానికి ఆవూరిలో కుదరక సేలం వచ్చి వో లాడ్జిలో గది తీసుకున్నారట. హాయిగా మాట్లాడుకునే మాటల్లో ఏదో మాట తేడవచ్చి అదే మాట పట్టింపై ఆనక పంతమయి, ప్రేయసి లక్ష్మికి కోపం వచ్చి ప్రియుడు మణి మీద కోపగించుకని రిప్పన హాండుబ్యాగు చేత్తో పుచ్చుకుని హోటలు దాటి బజారెళ్లినట్టెళ్ళి పోయిందట. ఈ సంఘటనతో నిరుత్సాహం వచ్చిన మణి తలుపులేప అలు వేసుకుని వురిపోసుకు ప్రాణాలు తీసికున్నాడట.

విలాస భవనాల నుంచి కొండ గుహలకు!

ప్రాన్సులో కొంత మంది జనం భవనాలు వదిలి ఎసతులు వదిలి కొండ గుహల్లోకి తమ కాపరాలను తరలిస్తున్నారట. ఏవోటి ఏ గుహలో ఏం సుఖముందో!!

యువతరం

కార్టూన్సు గీయటమే కాకుండా హాస్య రచనలు చదవటమంటేనూ నాకు ఇష్టం అంటున్న పండరినాథ్ కి పేకాట్టం రాదుట.



మనకు జాతీయ క్రీడ అనేది వున్నదన్న సంగతి తెలీని పండరినాథ్ క్రికెట్ ఆడటమే కాక మంచి బ్యాట్స్ మన్ గా కూడ పేరు తెచ్చుకున్నాననిచెప్పాడు. సైకిల్ తొక్కటమూ' ఓ వ్యాయామమే అంటున్న ఈ యువ కార్టూనిస్టుకి అమ్మాయిలతో పరిచయం లేదు యింతవరకూ. జీవితంలో ఓ ప్రభుత్వాధికారిగా, కార్టూనిస్టుగా పేరు తెచ్చుకోవాలని ఇతని ఆశయం. ఇతని కార్టూన్లు పత్రికలలో పడ్డాయి. ఇంకా వాటిని యింప్రూవ్ చేస్తాడని ఆశిద్దాం.

— మ్మ

హైదరాబాద్ నోట్ బుక్

మహాపురుషుడు నరేంద్రజీ

"క్యోఁ రే ఛోక్రా, తూ ఆర్యసమాజ్ న హోదేగా (ఏరా అబ్బీ! ఆర్యసమాజం వదలవా?) అని ప్రశ్నించాడు. నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్. "సర్కార్, మేరీ జాన్ హాజిర్ హై! (సర్కార్, నా ప్రాణాలు మీ ఎదుట ఉన్నాయి) అన్నాడు పదహారు పచ్చీస్‌లో వున్న యువకుడు సవినయంగా. ఒక సామ్రాజ్యం వంటి పెద్ద సంస్థానికి అధీశుడు, అఘటనఘటనా సమర్థుడు, ప్రపంచంలోని సంపన్నులలో అగ్రేసరుడు అయిన తాను చెబుతూంటే, వినకపోగా, ఎత్తిపొడిచినట్లు ప్రాణాలు మీ ఎదుట ఉన్నాయంటాడా? ఎంత పొగరు! సరే వీని పొగరు అణుగుతుందిలే. కాలాపానీ శిక్ష తప్పదు. "తుమ్ కో బారబార్ హిదాయత్ దేనేపర్ భీ తుమ్ సర్కార్ కే ఖిలాఫ్ కామ్ కర్ రహేహో. ఇసీలియే తుమ్‌కో మన్ననూర్‌మే తీన్ సాల్‌తక్ నజర్ బంద్ రఖ్‌నేకేలియే హుకుం దేరహాహూ) నీకు పదేపదే హితవు చెప్పినా—నీవు సర్కారుకు విరుద్ధంగా పని చేస్తున్నావు. కనుక నిన్ను మన్ననూరులో మూడేళ్ల పాటు డిటెన్యూగా వుంచడానికి ఉత్తరువు చేస్తున్నాను) అని స్వహస్తాక్షరాలతో అనతిచ్చాడు నిజాం నవాబు. ప్రజాసేవకు, తాను నమ్మిన ధర్మానికి ప్రాణాలు పణంగా ఒడ్డిన ఆ ధీర యువకుడు పండిత నరేంద్రజీ. నరేంద్రజీ జీవితం పాత హైదరాబాదు రాజ్యం స్వాతంత్ర్యోద్యమంలో, ఆర్యసమాజోద్యమంలో ముడిపడి వుంది. నిజాం నవాబు దేవిడీ ఎదుట మహాత్మాహాంలో, మహావేశంలో ఆయన చేసిన ప్రసంగాలు ఇంకా నా చెవులలో గింగురుమంటున్నాయి. ఆయన ప్రసంగాలు వినడానికి ప్రజలు సముద్ర తరంగాలలాగ తోసుకు వచ్చేవారు. అలాటి మహావక్త. మహారచయిత. హైదరాబాదు స్వరూపాన్నే మార్చి, దానిని వివరూపంలో విలీనం చేయడానికి జరిగిన మహా సమరం పోరాటంలో అగ్రగణ్యులాయన. నరేంద్రజీ నైష్ఠిక బ్రహ్మచారి. భీష్మసదృశుడు. గడచిన మే నెల 14వ తేదీన సన్యాసం స్వీకరించి సోమానంద అని ఆశ్రమ నామం స్వీకరించారు. నరేంద్రజీ పెక్కుసార్లు కారాగార క్లేశం అనుభవించారు. తండ్రి మన్సబ్‌దార్ శ్రీ శేష్ ప్రసాదు సక్సేనా, తల్లి శ్రీమతి గుణవంతి దేవి. నిజాం ప్రభుత్వంలో ఉన్నత పదవులు లభించేవే. నరేంద్రజీ జన్మించిన కాలం (1907 ఏప్రిల్ 15) ప్రభుత్వోద్యోగాలకు ఎవరైనా అంగలార్చేకాలం. కాని అయన జనసేవ కోసమే ప్రజా జాగరణకోసమే అవతరించారు గనుక, ఆ దృష్టి ఎప్పుడూ కలుగలేదు. కాంగ్రెసుతో పుష్కలుడు, పదవులు ఆశించలేదు. ఆర్యసమాజ్‌లోను, కాంగ్రెస్‌లోను ఉన్నతపదవులు నిర్వహించి సంస్థను పటిష్ఠం చేశారు. ఈ మహా యోధుడు సేనాని, సారథి. అస్వస్థతతో ఉస్మానియా ఆస్పత్రిలో సెప్టెంబర్ 24న అస్తమించడంతో పాతతరం మహానాయకుని స్థానం ఒకటి శాశ్వతంగా రిక్తమయింది. ఆయన అంత్యక్రియల్లో లక్షలాది పౌరులు పాల్గొనడమే ప్రజాప్రేమకు తార్కాణం. గవర్నరు, ముఖ్యమంత్రి తదితరులు ఆయనకు జోహార్లర్పించారు.

డాక్టర్ డి. ఎస్. రెడ్డి కాలధర్మం :

ప్రముఖ విద్యావేత్త, ప్రతిభాశాలి, అగ్రశ్రేణి ప్రమాణిగలవారు, ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ వైస్ చాన్సలర్, విద్యాశాఖ మాజీ డైరెక్టర్ డాక్టర్ డి. సదాశివరెడ్డి సెప్టెంబర్ 21 వ తేదీన మరణించారు. ఆయన వయస్సు 79 సంవత్సరాలు. గవర్నర్ ఖండూభాయ్ దేశాయ్, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, విద్యామంత్రి శ్రీ వెంకటకృష్ణారావు, మాజీ వైస్ చాన్సలర్ శ్రీ నరోత్తమరెడ్డి మొదలయిన వారు డి. ఎస్. రెడ్డి సమర్థపాలకుడని విద్యావేత్త అని, కళాశాల విద్యా విధానంలో గొప్ప మార్పులు తెచ్చిన సంస్కర్త అని దేశానికి, రాష్ట్రానికి సేవ చేసిన వాడని ప్రశంసించారు.

గురజాడ వర్ధంతి :

మహాకవి గురజాడ అప్పారావు 114వ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 21 న సమాచార పౌర సంబంధ శాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ రీడరు డాక్టర్ నాయని కృష్ణకుమారి ప్రసంగిస్తూ, ఆయన చేసిన సాహితీసేవను వివరించారు. అధ్యక్షత వహించిన డైరెక్టర్ శ్రీమతి రాణ్యం సిన్హా గురజాడ ప్రబోధగేయాలు నేటికీ మారుమ్రోగుతున్నాయన్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎస్. గోపాలకృష్ణ స్వాగతం చెప్పారు. ఆంధ్రప్రదేశ్ మాసపత్రిక సంపాదకులు శ్రీ కుందుర్తి ఆంజనేయులు కృతజ్ఞత తెలిపారు.

ఉపశ్రుతి :

"అబ్బా, గాంధిజయంతి నాడు ఎంత కష్టపడ్డాననుకున్నావ్, ఒక్క చుక్క దొరికితే ఒట్టు! సారా దుకాణాన్ని మూసేశారుగా!" అన్నాడు ఒక మధు సేవకుడు. "ఈ ప్రమాదం వస్తుందని ముందుగానే గ్రహించాను. ముందటి రోజే బాగా తెచ్చి పెట్టుకున్నాను. గాంధి జయంతి నాడు మూడు సీసాలు అరు గ్లాసులుగా గడిపాను" అన్నాడు సారా దాసుడు.

— తిరుమల రామచంద్ర



మజిలీ

రామా చంద్రమౌళి

(గత సంచిక తరువాయి)

"కనీసం ముఖం కడుక్కుని రండి కొద్దిగా రిలీఫ్ ఫీలౌతారు...హౌస్లెస్–" అన్నాడు మూర్తి. విశాలకు తప్పలేదు. సూట్‌కేస్ తెరచి టవల్ తీసుకుని నౌకరు వెంట లోపలికి వెళ్ళింది.

తనింట్లో ఎవరూ లేనందుకూ, తను ఒంటరిగా ఉన్నందుకు ఏమనుకుంటోందో విశాల.

అసలు తను తనకు ఆమె నచ్చుతుందా లేదా అన్న కోణంలో నుంచే చూస్తున్నాడు గాని...చివరికి ఆమే తనను నచ్చుకుంటే ... ఆమెను తనెంతగా పరిశీలించు కుంటున్నాడో ఆమె కూడా తనను అంతగా పరీక్షించు కోవచ్చుగదా.

"హౌస్లెస్, బయట ద్రాక్ష పందిరిక్రింద కుర్చీలెయ్యి-"

కాస్తా విశాల వెంట అంతపెద్ద సూట్‌కేసెందుకు. దాన్నిండా సామాన్లే ఉన్నాయా అంటే ఆమె ఇక్కడే ఉండిపోయేందు కొచ్చిందా ఉండిపోతే ఎక్కడుంటుంది. ఉండక పోతే ఆ సూట్‌కేసెందుకు.

విశాల వచ్చింది ముఖం కడుక్కుని మనిషి సబ్బునీళ్లతో కడిగిన గాజు సీసాలా ఉంది నీట్‌గా.

"అలా గార్డెన్‌లో కూర్చుందాం పదండి"

"ఓయస్ పదండి"

"మీ దగ్గర నేను మొహమాటం లేకుండా మాట్లాడగలుగుతున్నాను. ఎందుకో నాకే అర్థంగావడంలేదు"

"దాన్నే మనుషుల సహమ చనువంటా రేమో"

"నాకు తెలియదు స్పష్టంగా దాన్నే మంటారో"

బయట శీతాకాలం ఎండ పల్చగా వెన్నెలలా కురుస్తోంది.

ఇద్దరూ కేన్ కుర్చీల్లో కూర్చున్నాక మూర్తి అడిగాడు "మీది హైదరాబాదేనా" అని.

"ఔను ... నేనక్కడే పుట్టి, అక్కడే పెరిగి, చదువుకుని...అక్కడే జీవితం గురించి తెలుసుకున్నాను"

"మీ తండ్రిగారేంచేస్తుంటారు"

"ఆయన లేరు"

"ఓ...సారీ"

"అసలు ఇప్పుడు నాకెవ్వరూలేరు, నేను ఒంటరిని...ఏకాకిని"

"... ..."

"నేనెరిగింది ఒక్క నాన్నగారినే ఆయనే నాకు తల్లి, తండ్రి, స్నేహితుడు అన్నీనూ మొన్న బియస్సీ ఫైనల్‌లో ఉండగా అకస్మాత్తుగా ఆయనకూడా నన్ను విడిచిపెట్టి వెళ్ళాడు... ఇప్పుడు నేను ఒంటరిని దిక్కు లేనిదాన్ని–"

"మరి మీరు ప్రస్తుతం ఏంచేస్తున్నారు"

"కొన్ని రోజులు ఒక పత్రికలో డైలీ వేజెస్‌పై ప్రూఫ్‌రీడర్‌గా పనిచేశాను నేనాపని చేస్తున్నప్పుడే మీరు మీ ప్రకటనను ఆ పత్రికలో వేయించేందుకు ఆఫీసుకొచ్చారు అప్పుడే నేను చూశాను మిమ్మల్ని"

"మరి నా గురించేమనుకున్నారు"

"మీ గురించి నేనేమనుకోలేదు. నాక్కావలసింది నేను వెంటనే హైద్రాబాద్‌నుంచి నిష్క్రమించడం. ఎవరితోనో ఒకరితో నా జీవితాన్ని ముడివేసుకోవడం."

"ఎందుకు మీరీ విషయంగా తొందర పడుతున్నారు."

"నేను తొందరపడుతున్నది అక్కడినుంచి తప్పుకునేందుకు...ఆపని జరిగింది. ఇక పెళ్లి సంగతా...అది నా ఒక్కదానికి సంబంధించిన విషయంకాదు."

"అసలు మీరు హైద్రాబాద్ నుండి ఎందుకు పారిపోవాలనుకున్నారు."

"దానివెనుక ఓ కథ ఉంది మూర్తిగారూ అది కేవలం నా ఒక్కదానికీ, నా మనసుకీ, నా వ్యక్తిత్వానికీ సంబంధించిన సమస్య మన మిద్దరం పెళ్లి గురించి ఓ నిర్ణయానికి రావాలనుకుంటే ఆ కథను తప్పకుండా మీకు



చెప్పాలి నేను కాని యిప్పుడే అదంతా నేను చెప్పలేను అసలు చెప్పే స్థితిలో లేనుకూడా... మీతో చెప్పాల్సిన అవసరం ఏర్పడ్డప్పుడూ, చెబితే ప్రయోజన ముందీ అని నేననుకున్న పుడూ అన్ని విషయాలూ వివరంగా మీకు చెబుతాను తప్పకుండా."

"ఇప్పుడే ఎందుకు చెప్పకూడదు మీరు."

"మీగురించి కూడా కొద్దిగా తెలియాలి నాకు."

"మీరు ప్రస్తుతం యిక్కడే ఉండిపోదా మని అనుకుంటున్నారా."

"యిక్కడే అంటే మీ దగ్గరే అని కాకుంటే వరంగల్‌లోనే ఉండిపోదామని వచ్చాను."

"..." హూస్సేన్ మళ్ళీ టీ తెచ్చాడు.

నెసోకప్పు తీసుకుని సిప్ చేస్తూండగా 'ఈ యిల్లెలా ఉంది' అన్నాడు మూర్తి.

'నేను చూసినంత మేరకు ఎంతో బాగుంది—'

'ఈ యిల్లు నాదికాదు...మొన్న మొన్నని దీన్ని కిరాయికు తీసుకున్నాను. అద్దె మూడు వందలు"

'......'

'ఆక్కడున్న కారుంచికదా అదికూడా నాదికాదు కిరాయిదే.'

'......'

"అసలు నాదీఊరుకాదు. హైద్రా బాద్‌లోనే నా ఎమ్మే చేశాను...కావాలని ఈ వరంగల్‌కు రెండు వారాల్రకితం వచ్చాను.'

'నా ఎమ్మే తర్వాత ఉద్యోగంకోసం ఓ ఏడాది తిరిగాను ... ప్చ్ .. తిరిగితే చెప్పురె పాడైపోయినైగాని ఏదీ దొరకలేదు.'

'ఈ ఏడాదీ ప్రతి మనిషినీ, ప్రతి ఆఫీస్‌నీ ప్రతి ఆఫీసర్‌నీ క్షుణ్ణంగా చదివాను—'

'ఈ వ్యవస్థలో మనిషి సుఖంగా జీవిం చేందుకు ఎంతో కష్టపడాల్సిన అవసరం లేదనిపించింది. గొడ్డులా కష్టపడుతున్న ప్రతివాడూ తృప్తిగా బ్రతకడంలేదిక్కడ—ఎందుకని బాగా ఆలోచించి ఓ నిర్ణయాని కొచ్చాను అందుకే ఈ వలస.'

మౌనంగా వింటోంది విశాల.

'నేనుకూడా మీలాగే ఒంటరిని.'

'నేను డిగ్రీలో ఉండగా మా అమ్మ చచ్చిపోయింది.'

'అమ్మ పోయినందుకు నేను బాధపడలేదు

కనీసం అప్పుడైనా బాధ్యత తెలిసొచ్చినందుకు సంతోషపడ్డాను.'

'తర్వాత అమ్మపోయి అమ్మవెంట ఉన్న గాదాపు పదివేల ఆస్తి నా చేతికొచ్చింది దాంతోనే నేను నా భవిష్యత్తును నిర్మించు కోవాలి-'

'అంటే ఒక్క డబ్బులోనే మీరు జీవి తాన్ని సృష్టించుకుంటారా.'

"జీవితానికి మానసికమైన సంపూర్ణతే పాటిపదికైతే డబ్బు దానికి ఓ నిర్దిష్టమైన ఆకారాన్నిచ్చే మూస"

"........."

"ఇంధనం లేకున్నా, దానికి గాలి తోడు లేకున్నా మంటనేది అసలే మండదు...

రాలిన ముత్యాలు

......శ్రీ సోమసుందర్......

ఎదలోపలి కవాటాలను
తెరవడమో కరవడమో
కెరటాల పని కానేకాదు
అపరాహ్ణసూర్యుని కిరణాలకూ
శారద పూర్ణిమానిశల చంద్రాతపాలకూ
ధగధగ మెరవడంగా,
పరవశత్వంలో నర్తించడమూ
సాగర తరంగాల వైలక్షణ్యం.

మనసు ఇంధనమైతే డబ్బు గాలిలా - దహ నానికి దోహదం చేస్తుందని నే నను కుంటాను..."

"ఇప్పుడు ఈ నా దగ్గరున్న డబ్బుతో నేను పెద్దమనిషి కాదల్చుకున్నాను..."

"అంటే."

"నేను ప్రస్తుతం ఓ జులాయి ముసు గును వేసుకోవాలనుకుంటున్నాను నే నను కున్నదాన్ని సాధించేందుకు."

"అసలు మీరు సాధించాలనుకున్న దేమిటి."

"నాకోసం నేను బ్రతుకుతూ సాధ్యమై నంతమేరకు ఎదుటి మనిషికి తోడ్పడడం"

"దానికి ఈ ముసుగలూ, వేషాలా ఇవన్నీ ఎందుకు"

"అక్కడే ఓ కథ ఉంది. చెప్తాను మీకు తర్వాత"

"ఐతే దీనికోసం మీకు పెళ్ళియొక్క అవసరమెందుకొచ్చింది.'

"ఐ వాంట్ మై పార్ట్నర్ టు ఫాలో అండ్ హెల్ప్ మీ"

"మీరు మీ క్కాబోయ్యే పదువుకుండి ఏది ఆకాంక్షిస్తున్నారు."

"చుట్టూ వున్న మనుషుల గురించీ, వ్యవస్థ గురించి ఆమెకు అవగాహన ఉండాలి"

"ఇంకా"

"భార్యాభర్త లైనంత మాత్రాన ఆ యిద్దరిలోనూ ఏ ఒక్కరూ తన వ్యక్తిత్వాన్ని చంపుకోకూడదు. ఎవరికుండాల్సిన స్వేచ్ఛ వారి కుండాలి. అలాగని మనిషి స్వేచ్ఛను విశృంఖ లత్వంగా వాడుకుంటే నేను సహించలేను."

విశాల మూర్తివంక మురిపెంగా చూస్తూ ఉండిపోయింది.

"మనిషి ఒక్కసారి తప్పచేస్తే దాన్ని వేలుపెట్టి చూపిస్తూ నాల్గ అదేకూపంలో శాశ్వతంగా సమాధి చేయడం నా కిష్టంలేదు. మనిషికి తన పొరపాటును సరిదిద్దుకునే అవ కాశంతప్పకుండా యివ్వబడాలి. పొరపాటును తెలుసుకున్న మనిషికీ, తెలుసుకుని తననితాను సంస్కరించుకున్న మనిషికీ సంఘంలో మళ్ళీ ఆదరణ లభించాలి."

"మీరు విషయాన్ని స్పష్టంగా చెప్పడం లేదు"

"సూక్ష్మంగా స్త్రీ విషయమై నాకో ఖచ్చితమైన అభిప్రాయముంది. స్త్రీ ఏ కారణంవల్లనో ఓ సారి దారితప్పితే ఆమె శాశ్వతంగా సదుపాయహీనమైపోకూడదు."

"అంటే ఆడదంటే మీకు జాలా"

"కాదు సానుభూతి"

"సామాన్యంగా మనిషి అనుభవాలనుండి పాఠాలు నేర్చుకుంటేనే తప్ప ఎదుటివారి బాధలనూ, కష్టాలనూ అర్థంచేసుకోలేడు"

"కరెక్ట్. నాకు తెలుసు. మనిషన్నవా డెవడూ స్వతహాగా కావాలని వక్రమార్గంలోకి రాడు. పదభ్రష్టుడు కాడు. పరిస్థితులే మనిషిని ఊపాములోనైనా నందనవనంలో నైనా నడిపిస్తాయి"

"మీ సదవగాహనకు కృతజ్ఞురాలను. మని షిని స్వార్థంతో కాకుండా సానుభూతితో, సహృదయతతో చూసే మనుషులంటే నా కిష్టం" పిరాల వంగి గడ్డిపరకను తెంపి ముక్కలు ముక్కలుగా విరుస్తోంది.

"మీరు నాగురించేమని అభిప్రాయ పడు

3 నెలలప్పుడు పాపకు యిచ్చే ఘన ఆహారం మిగతా జీవితపు స్వరూపాన్ని నిర్ణయిస్తుంది;

కేవలం పాలుయిస్తే చాలదని డాక్టర్ల అభిప్రాయం



డాక్టర్లు సిఫార్సు చేస్తారు

ఫారెక్స్®

సంతులిత ఘన ఆహారం
త్వరగా సంపూర్ణమైన పెరుగుదలకోసం



పాపకు 3 నెలలు వచ్చాయంటే, పెరిగే సమయం మొదలైందన్న మాట.
పాప శరీరమూ దానితో బాటే మెదడూ పెరగటం ప్రారంభిస్తాయి. అప్పుడు పాలు మాత్రమే యిస్తే చాలదు. అసలు తల్లి పాల నుంచి మార్పే యీ సమయమే ఎదుగుదల సమయం. సున్నితమైన పాప జీర్ణకోశానికి యింట్లో అందరూ తినే ఆహారాన్ని తిని అరిగించుకునేలాగ చెయ్యాలి. దానికి ఫారెక్స్ యివ్వడం కన్న మించినదిలేదు.

డాక్టర్లు ఫారెక్స్ యివ్వమని సిఫార్సుచేసే కారణం—
పెరిగే పాప అవసరాలకు కావలసినది దీనిలో ప్రత్యేకంగా సంతులితం చేయబడటం.
ఫారెక్స్‌లో, ఆరోగ్యమైన రక్తమూ, శక్తినీ యిచ్చే యినుము సరియైన ప్రమాణంలో ఉంది—తల్లి పాల నుంచి మార్పేటప్పుడు యిచ్చే ఏ యితర ఆహారంలోనూ యిది యింత సరియైన పద్ధతిలో సంతులితం చేయబడలేదు.
ఫారెక్స్‌లో గల కాల్షియం, విటమిన్ డిలు పాపకు పటిష్టమైన ఎముకలూ, గట్టిపళ్ళూ సమకూరుస్తాయి. సరియైన ప్రమాణంలో గల ప్రొటీన్లు, మెదడునూ, శరీరాన్ని త్వరిత గతిలో పెరిగేలా చేస్తాయి. పాప అవసరాలకు కావలసిన శక్తి యిస్తుంది. అందుకే తల్లులు మిగతా వాటికన్న ఫారెక్స్‌నే ఎంచుకుని యిస్తున్నారంటే ఆశ్చర్యం ఏమీ లేదు.

ఫారెక్స్, తల్లి పాలనుంచి మార్పే సమయంలోని ఆదర్శ ఆహారం
వివిధ రకాల ఆహారాలతో కలిపినప్పుడు రుచిగా ఉండేది ఒక్క ఫారెక్స్ మాత్రమే. పళ్ళు, కూరగాయలు, పప్పు, మాంసం, గుడ్లు లాంటి అవసరమైన ఆహార పదార్థాలను ఫారెక్స్‌తో కలిపి పాపకు అలవాటు చేయవచ్చును. మీ పాప వీటిని రుచిగా, యింట్లో అందరితో బాటు యిష్టంగా తింటుంది.

ఫారెక్స్ పుస్తకం కోసం, రూ. 2 తగ్గింపు పథకం కోసం రాయండి...
మీపేరు, విలాసం (ఏ భాషలో పుస్తకం కావాలో రాయండి), దానితో బాటు 25 పై. స్టాంపులు, పోస్ట్ బ్యాగ్ 19119, బొంబాయి 400 025కి రాయండి.



LIL.GF.53-934 TL

మజిలీ

తున్నారు" సూటిగానే అడిగాడు మూర్తి.

"మన మధ్య సఖ్యత కుదిరే అవకాశం ఉందేమో"

"ఒకవేళ మిమ్మల్ని పెళ్లి చేసుకునేందుకు అంగీకరిస్తే మీరు ఒప్పుకుంటారా అందుకు"

"నా గురించి మీకింకా పూర్తిగా తెలియందే మీరెలా ఓ నిర్ణయానికొస్తారు"

'నా గురించి కూడా మీకు పూర్తిగా తెలియదు గదా.'

'కాని నా గురించి మీకింకా కొంత చెప్పాల్సి వుంది.'

'అవసరం లేదు.'

'నా కోసమే నే నదంతా మీకు చెప్పాలనుకుంటున్నాను.'

'చెప్పండి'

'చెప్తాను వీలున్నప్పుడు. అందాకా మనం ఒట్టి స్నేహితులుగా ఉందాం.'

'స్నేహితులుగా ఉంటే లోకం మనల్ని చూచి ఏమంటుందో తెలుసా'

'లోకమేమనుకుంటోందీ అని నే నెప్పుడూ గమనిస్తూ, భయపడ్తూ కూర్చోను. ఐ డోంట్ కేర్ ది సొసైటీ'

'మీ రిక్కడెంతకాలం యింట్లోనే ఉంటారా'

'మీకు అభ్యంతరమా'

'నో. నాకేటాల్'

'వైతికంగా నేను పతనం కావడం లేదనే విశ్వాసం నాపై నాకున్నంత కాలం నేనెవరేమనుకున్నా లక్ష్యపెట్టను.'

'ఐ అప్రిషియేట్ యువర్ ఫ్రాంక్‌నెస్'

'థ్యాంక్స్.'

'మోస్ట్ వెల్కమ్. ఆ సూట్‌కేసు గెస్ట్ రూంలో పెట్టు' మూర్తి లేచాడు కుర్చీలో నుంచి.

2

కోతికీ మనిషికీ మధ్య ఎంత భేదముందో మామూలు మనిషికీ ఆ క్లబ్బులో ఉన్న మనుషులకూ నడుమ అంత తేడా ఉంది.

జీవితమంటే ఓ రసగుల్లాను తినడం లాంటిదనో, ఓ పూల పాన్పుపై బడి పిచ్చిగా యిష్టమున్నట్లు దొర్లడం లాంటిదనో అనుకుంటాడు ఆ క్లబ్బులోని ప్రతివ్యక్తీ.

అక్కడ సీతాకోక చిలుకల్లాంటి ఆడవాళ్లతో బాటు పెదాలపై నవ్వును పూసుకుని వంజాలిప్పిన సింహాల్లాంటి మగవాళ్ళున్నారు ఎందరో.

ఆ క్లబ్బులోకి రావడానికి సాహసించిన మనిషికి కనీసం ఓ కారుండాలి.

'కారులేని వాడసలు మనిషేనా' – అని ఎవరైనా అక్కడివాళ్లనడిగితే మనిషి కాదు గదా వాడు కనీసం పశువైనా కాదు అని అందరూ ఏకగ్రీవంగా తీర్మానిస్తారు.

రోజుకు కనీసం ఓ వందరూపాయలైనా సంపాదించని వాళ్లందర్నీ వెంటనే దేశంనుండి బహిష్కరించాలని అందరూ ఎన్నో సందర్భాల్లో ఎన్నిసార్లో అనుకున్నారు.

దేశంలోని అలగా జనమంతా పైరుపై కలుపు మొక్కల్లాంటి వారని క్లబ్బులోని ప్రతివారి దృఢమైన అభిప్రాయం.

బయట చీకటైంది. క్లబ్బులో అప్పుడే ఉషోదయమై మెర్క్యురీ బల్బులు రెక్కలు విప్పాయి.

హాలంతా కాంతివర్షంలో తడుస్తోంది. క్రింద నేల, పైన కప్పు, చుట్టూ గోడలూ, ఫర్నిచర్ అంతా వెండతో మలాం చేయబడ్డట్టు తెల్లగా తెల్లగా తెల్లగా క్లబ్బు వెలుపల ఆకాశంలో "జెంటిల్ మెన్స్ క్లబ్" అక్షరాలు మర్క్యురీ పూలలో మెరిసిపోతూ నవ్వుతున్నాయి. కారిడార్‌లో ఎన్నోకార్లు రెక్కలు ముడుచుకొని కూర్చున్న శుభ్ర పక్షుల్లా ఉన్నాయి వరుసగా.

బయటి నుండి క్లబ్బు దిక్కు చూచే వారికి లోపలేం జరుగుతుందో అసలే తెలియదు. లోపలున్న ఖరీదు మనుషులకు బయటి ప్రపంచం గురించి అస్సలే అవసరం లేదు.

హాల్లో–రేడియో రిపేర్ షాపులో వినబడే రకరకాల వింత శబ్దాల్లా వాతావరణం నిండా సన్నగా గుసగుసలు వినబడుతున్నాయి. అక్కడక్కడ ఆడా మగా కలిసి గుంపులు గుంపులుగా నిలబడి ఏవేవో మాట్లాడుకుంటున్నారు. ఎవరిలోకం వాళ్లది. ఎవరి సంబరం వాళ్లది. ఎవరి అవసరం వాళ్లది.

బేరర్స్ టేబుల్లపై బీర్ సీసాలను సర్ది డిసెంట్ చెకప్ చేస్తూ హడావిడిగా తిరుగుతున్నారు అటు ఇటూ. క్లబ్ ఆర్గనైజింగ్ మెంబర్స్ ఏదో ప్రళయాన్ని సృష్టించబోతున్నట్టుగా ఊపిరి సలుపనంత బిజీగా

(36వ పేజీ చూడండి)



చేసిన పరీక్షల వలన తెలింది...






రుచికీ, విటమిన్లకూ, పుష్టికీ బిస్కట్ అంటేనే ఇది

బ్రిటానియా

గ్లూకోజ్-డి



బ్రిటానియా గ్లూకోజ్-డి బిస్కట్లతో పాటు మరో ప్రముఖ బ్రాండ్ గ్లూకోజ్ బిస్కట్లను పోల్చి చూసేందుకు చేసిన పరీక్షల వలన తెలిందేమిటంటే: విటమిన్లు మరియు మొత్తం మీద పుష్టినిచ్చే పదార్థాలు గ్లూకోజ్-డిలో ఎక్కువగా ఉన్నాయని. అంతేగాక రుచికోసం, తియ్యదనం కోసం, కరకరలాడే తనానికి దీనిని కావాలంటారని. శక్తినిచ్చే విషయంలో, గ్లూకోజ్ కన్న గ్లూకోజ్ డి 20% ఎక్కువ శక్తినిస్తుంది! బ్రిటానియా గ్లూకోజ్-డి-తియ్యటి రుచితో కూడిన శక్తి!



అందుకే మరి ఏ ఇతర గ్లూకోజ్ బిస్కట్ కన్న బ్రిటానియా గ్లూకోజ్-డి అంటేనే ఎక్కువ మంది ఆకర్షితులవుతున్నారు.

బ్రిటానియా బ్రిటానియా బిస్కట్లు అత్యుత్తమమైనవి

లింటాస్-B3C.GL-16-140 TL

ఆకలి జబ్బులు

'దండాలమ్మగోరో' అనే మాటలు విని చక చకా వార్డువైపు నడిచివెళ్తున్న సౌదామిని తిరిగి చూసింది. చూస్తూనే గతుక్కుమంది. అంతలోనే కొంచెం తేరుకొని 'ఏమి చెప్పాలా' అనుకుంటున్నంతలోనే 'తవఁరు నన్నివాల కనిపించమన్నా రమ్మగోరూ' అంది ఆ కంఠస్వరం మళ్లీ చేతులు జోడించి.

ఇరకాటంలో పడింది సౌదామిని. ఏమి చెప్పటానికి తోచక ఎదుటి వ్యక్తి ముఖంలోకి చూసింది. ఆ ముఖంలో ఎంతో బాధ కొట్టొచ్చినట్లు కనిపిస్తూంది. ఆరిపోబోతూ మినుకు మినుకు మంటున్న గుడ్డిదీపాల్లా కనిపిస్తున్న ఆ కళ్ళు ఎంతో ఆశగా చూస్తున్నాయి. ఆ ముఖం, దానిలో ఆ చూపులు తనను నిలిపి అడుగుతాడు. అదే స్థలం. అదే ముఖం. అవే కళ్ళు. అదే మాట. అదే దీనత్వం. ఏమి చెప్పాలి ? ఎన్నిసార్లు అబద్ధమాడాలి ? అతన్నా తను మోసగించేది ? పాపం. అతన్ని చూస్తూంటే...

ఈ ఆలోచనలతో మనసు బాగుండక వార్డు వైపు వెళ్లటం మానివేసి లైబ్రరీవైపు నడక సాగించింది సౌదామిని.

సరిగ్గా వారంరోజుల క్రితం. అదే సమయం. అదేచోటు. అదే మనిషి. అదే గొంతుక. సౌదామిని తొందర తొందరగా వార్డుకు వెళ్తూంది.

'దండాలమ్మగోరో' అంటూ చేతులు జోడించాడు.



కస్తూరి విశ్వనాధం

'ఏంటి? ఏం కావాలి? దారి తొలుగు' అంది సౌదామిని. కాని అతడు తొలగలేదు.

'మీరే నన్ను రచ్చించాల !' అన్నాడతడు.

ముందే ఆలస్యమయ్యింది. ఛీఫ్ కర్కోటకుడు. మండిపడతాడు. 'సరే ఇలాంటివాళ్లు రోజుకు ఎంతోమంది' అనుకొని 'దారి వదులు. నాకవతల పనుంది' అంది.

కాని అతడుమాత్రం తొలగలేదు. ఎత్తిన చేతులు దించలేదు. సౌదామినికి విసుగు కలుగుతూంది. 'సరే రేపు కలువు' అని అలవాటు ప్రకారం అనేసి తనే ప్రక్కకు తొలిగి వెళ్లిపోయింది.

తను వెళ్తున్న తొందరలో అతడికేమి కావాలో, తనేమందో, ఎందుకందోకూడ సౌదామినికి గుర్తులేదు. తర్వాత ఆ విషయాన్నే పూర్తిగా మరిచిపోయింది.

మరుసటిరోజు వార్డుకెళ్తున్నప్పుడు మళ్లీ కనిపించాడతడు. సమస్కారంచేసి 'నన్నియాల కనిపించమన్నారు' అన్నాడు వినయంగా. సౌదామిని తొందరలో లేదేమో కొంచెం తేరిపార జూసింది. ఎముకల గూడుకు తోలు కప్పినట్లుండి, తిపటానికి తిండిలేక వంచుకుపోయిన కట్టెలాంటి శరీరం. చినిగిపోయి వ్రేలాడుతున్న చొక్కా. పీలికలు పీలికలై మాసి సరిగా కట్టుకోలేక మోకాళ్లపైకి ఎగదోపిన పంచ. మాసిన గడ్డం, తైలసంస్కారంలేని జుట్టు. బుగ్గలు లోపలికి పీక్కుపోయి బుడుసులు మాత్రం కనిపిస్తున్న ముఖం. అందులో అణువణువునా కొట్టొచ్చినట్లు కనిపిస్తున్న బాధ. ఎక్కడో లోతుగా గుంటల్లో కొట్టుమిట్టాడుతున్న కళ్ళు, ఎంతో దయనీయంగా కర్కోటకుడి హృదయాన్నయినా కరిగించేలా ఉన్నాయి. సౌదామిని వంటి సున్నిత హృదయులకైతే ఇక చెప్పనక్కరలేదు.

ఎటూ తేల్చుకోలేక 'రేపు రా. నూరు అరైనా అరు నూరైనా తప్పకుండా చేర్పిస్తాను' అంది సౌదామిని.

ఆ ఎదుటి వ్యక్తి ముఖంలో తళుక్కున ఓ మెరుపు మెరిసింది. ఆ కళ్ళలో కృతజ్ఞతాభావం నిండిపోయింది. వినయంగా నమస్కరించాడు. సౌదామిని మళ్లీ వార్డువైపు నడక సాగించింది.

అడుగులు ముందుకు వేస్తూందేకాని సౌదామినికి మనసు మనసులో లేదు. తను అతన్ని మళ్లీ రేపు రమ్మనంది. అతను వస్తాడు. తప్పకుండా వస్తాడు.

వాటిలో ఆరిపోయేముందు మిణుకు మిణుకు మనే దీపాల్లాంటి ఆశాకిరణాలు. ఎంతో దీనంగా దయనీయంగా కనబడుతున్నా డతడు.

సౌదామినికి అతనిపై ఎంతో జాలి కలిగింది. అతని కేమికావాలో తెలుసుకొని తన చేతనైతే సహాయం చేద్దామనుకొంది. ఆ ఉద్దేశంతోనే అడిగింది 'ఏం కావాలి ?' అని.

ఇక అతడు మొదలుపెట్టాడు తన కథనంతా తను సౌదామిని వుండే హాస్టల్లో ఊడ్చే అప్పలమ్మకు దూరపు బంధువట. తనకు రెండునెలల నుంచి కడుపులో బాధట. అది భరింపరాని బాధట ఎంతమందికి చెప్పినా ఎవ్వరికి తన బాధ అర్థం కాలేదట. చివరకు కొంతమంది పెద్దాసుపత్రికి వెళ్తే ఆసుపత్రిలో చేర్చుకుంటారు పొమ్మన్నారట. ఇక్కడికి వస్తే చిన్న డాక్టరుగారు పరీక్షచేసి ముఖం అదోలా పెట్టి పెద్ద డాక్టరుగారి వద్దకు పొమ్మన్నారట. ఆయనకూడ పరీక్షచేసి నీకేమీలేదు యింటికి పొమ్మన్నారట. 'డాట్టరు బాబూ ! నాబాద మీ కరతంగాదు నన్ను మీ ఆసపత్రిర్లో సేర్చుకోండి' అని ప్రాధేయపడ్డాడట కాని ఆయన వీలుకాదు పొమ్మని పంపించేశారట అంతా చెప్పి 'ఆ డాట్టరుబాబుగోరు కూడ నన్నరతం చేసుకోలే దండమ్మగోరూ వయసొచ్చినోణ్ణి దిక్కులేనోణ్ణి ఇంక మీరే నాకు దిక్కు' అని చేతులు పైకెత్తి జోడించాడు

అతని కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి అతడు ఏడుస్తున్నాడు. అంత పెద్దవాడు పిల్లవాడిలా ఏడుస్తూంటే సౌదామినికి జాలివేసింది అతని మాటలు ఆకారము ఆమె మనసును కరిగించి వేశాయి కాని తను అతనికేమి సహాయం చేయ గలదు ? అందుకే అడిగింది 'మరి నన్నేమి చేయ మంటావు ?' అని.

అతడు దీనంగా తనవైపు చూశాడు. ఓ అరనిమిషం తర్వాత మాట పెగల్చుకొని అన్నాడు 'తమరు నన్ను ఆసపత్రిర్లో సేర్పించండమ్మగోరూ' అని

పాపం అతని ముఖం చూస్తూంటే జాలేస్తూంది అంత బాధ కలిగించేది అదేమి జబ్బో మరి. ఛీఫ్‌కే అర్థంకాని ఆ జబ్బు తనకేమి అర్థమవుతుంది ? అయినా తను మాత్రం ఏమి చేయగలదు ? ఇంత పెద్ద ఆసుపత్రిలో తను ఒక అతి సాధారణమైన మనిషి మొన్న మొన్ననే ఎం బి బి. యస్. పూర్తిచేసి హౌస్‌సర్జన్‌గా చేరింది. ఇతన్ని ఆసుపత్రిలో చేర్పించటానికి తన శక్తి ఎంత ? అందులోను ఛీఫ్ కాదన్నాక తనేమి చేయగలదు ?

'చూడు నువ్వు వెళ్ళి మళ్ళీ ఒకసారి ఛీఫ్‌ను చూడు' అంది ఏమి చెయ్యటానికి తోచక అతడు ఆశ్చర్యపోయి 'మల్లా ఆ బాబుగోరి దగ్గిరికా ?' అన్నాడు ముఖం అదోలాపెట్టి మళ్ళీ అంతలోనే తేరుకొని —

'నాకు మీరే గతండమ్మగోరూ సచ్చి మళ్ళీ జలమలో మీ కడుపున పుడతా. నన్ను రచ్చించండి' అని రెండు చేతులూ జోడించి పైకెత్తాడు

ఇక ఏమి చెయ్యటానికి తోచక, అతనితో నిర్మొహమాటంగా కాదని చెప్పలేక, అలా అని అవునని చెప్పే ధైర్యంలేక అంది 'ఈవాళ మాట్లాడతాను రేపొచ్చి కనపడు' అని.

అతన్నైతే పంపించగలిగిందేకాని, సౌదామినికి ఏమి చేయటానికి తోచలేదు. మరి ఏమీ చేయకపోతే రేపు మళ్ళీ అతడు వస్తాడు. అందుకని ఏదో ఒకటి చేయటానికే నిశ్చయించుకొంది.

సౌదామిని యిలా నిశ్చయించుకొని యిప్పటి కప్పడే నాలుగు రోజులయ్యింది. తను శక్తివంచన లేకుండా ప్రయత్నించినా పని జరగలేదు ఈలోగా రెండు రోజులు అతనికేమి జవాబు చెప్పాలో తెలియక దారి మార్చింది అయినా అతడు సాయంత్రం లోపల ఎప్పుడో ఎక్కడో ఒకసారన్నా కనబడుతూనేవున్నాడు. సౌదామిని పెదనాన్నగారు కూడ ఛీఫే. అందుచేత ఆయన ద్వారా కార్యాన్ని సాధించవచ్చుననుకొంది చివరకు. కాని పెదనాన్నగారు ఎప్పుడూ బిజీగా వుండటంవలన మాట్లాడటానికి వీలుపడలేదు.

ఈరోజు ఏది ఏమైనాసరే పెదనాన్నగారిని పట్టి కార్యం సాధించవలసిందే అని గట్టిగా నిర్ణయించుకొంది ఆ నిర్ణయంతోనే సాయంత్రం హాస్టలు నుంచి పెదనాన్నగారింటికి వెళ్ళింది

పెదనాన్నగారు పడకకుర్చీలో కూర్చొని ఏదో పత్రిక తిరగవేస్తున్నారు. తనను చూస్తూనే 'రామ్మాంయీ ! కూర్చో.' అన్నారు. తర్వాత పత్రిక సోఫామీద పడవేసి 'ఆఁ చెప్పు ఏమిటి విశేషాలు ?' అన్నారు అలా కొంచెంసేపు పిచ్చాపాటి జరిగిన తర్వాత సమయం చూసి తను వచ్చిన పని చెప్పేసింది.

పెదనాన్నగారు వెంటనే నవ్వేశారు 'చూడు, నువ్వింకా చిన్నపిల్లవు నీకు తెలియదు ఇలా రోజుకు ఎందరో వస్తూంటారు.' అన్నారు.

'అదికాదు పెదనాన్నా ! అతన్ని చూస్తే అలా అనిపించదు. నిజంగానే ఏదో రోగంతో బాధపడుతున్నట్లున్నాడు కావాలంటేమీరుచూడండి '

'నీకు తెలీదని చెప్పానుకదమ్మా ! అంతా దొంగవేషాలు అయినా ఆసుపత్రి యిలా ఎంతమందికని తిండిపెట్టగలదు ?'

'కాదు పెదనాన్నా ! మరి '

'సరే. నువ్వు చెప్పుతున్నావుగ ! ఏమిచెయ్యను మరి ? ఒప్పుకుంటాను. అతన్ని రేపు నాదగ్గరకు పంపించు.'

సౌదామినికి ఒక మహాయుద్ధాన్ని గెలిచినంత, లాటరీలో లక్షరూపాయలు వచ్చినంత సంతోషం కలిగింది ఒక దిక్కులేనివాడికి సహాయం చేయగలుగు తున్నందుకు తన హృదయం తేలికపడింది మనసుకు సంతృప్తికరంగా వుంది

తను విజయాన్ని పొందినందుకు, కార్యాన్ని సాధించినందుకు ఆ రాత్రి తృప్తిగా నిద్రపోయింది సౌదామిని

మరుసటిరోజు అతడు కనబడినప్పుడు 'ఈవాళ ఆసుపత్రిలో చేర్చుకుంటారు.' అని చెప్పి పెదనాన్నగారు వుండే చోటు చెప్పి వెళ్ళి కలుసుకోమంది సౌదామిని గర్వంగాను, సంతృప్తిగాను

ఆ మాటలకు అతడు సంతోషంతో ఉబ్బితబ్బిబ్బై, కృతజ్ఞత నిండిన కళ్ళతో, ఏదేదో గొణిగి నాలుగైదుసార్లు దండాలుపెట్టి 'మీ మేలు ఎప్పటికి మరిచిపోలేనమ్మగోరూ !' అని వెళ్ళిపోయాడు

సౌదామిని కూడ 'పాపం ! ఏమి జబ్బో ? ఎంత బాధపడుతున్నాడో' అనుకొని తను చేయ గలిగింది చేసినందుకు సంతృప్తిగా నిట్టూర్చింది

ఆరోజు సాయంత్రం పెదనాన్నగారే పిలిచి చెప్పారు 'నీ పేషంటును హాస్పిటల్లో జాయిన్ చేయించాను' అని తను కృతజ్ఞతలు తెలిపింది

ఓ వారం గడిచిపోయింది పని తొందరలో అతన్ని ఆసుపత్రిలో చేర్పించినరోజు తర్వాత మళ్ళీ ఆవైపు వెళ్ళలేదు ఈరోజు సాయంత్రం ఎలాగూ పెదనాన్నగారింటికి వెళ్ళాలి. తను అంత కష్టపడి చేర్పించింది కనుక వెళ్ళేటప్పుడు అతన్ని చూసి వెళ్దామనుకొంది


సాయంత్రం ముస్తాబై అతడున్న వార్డువైపు నడక సాగించింది సౌదామిని

తను దూరంగా వుండగానే కిటికీలోనుంచి కనిపించింది అతని మంచం గేటు దగ్గరే గోడ ప్రక్కన వుంది అతడు మంచంమీద కూర్చొని వున్నాడు ప్రక్కనే హాస్టల్లో ఊడ్చే అప్పలమ్మ కూర్చొని మాట్లాడుతూందతనితో వాళ్ళు తన రాకను గమనించినట్లు లేరు

తను గేటు దగ్గరకు చేరిందో లేదో !

'ఎట్నో ఆ సౌదమ్మ దరమాన సేరినావు కడుపుకు కాసింత బువ్వ దొరుకుతూండది ఎట్టాగో ఇంకా ఓ నెల్నాలిక్కడే ఉండేటట్టు సూడు ఈలోపల సిప్పాయూర్లు పని మళ్ళీ మొదలెడతారంట. ఏదో ఒక పని దొరక్కపోదు' అప్పలమ్మ గొంతు వినబడుతూంది.

ఆ మాటలు వింటూనే సౌదామినికి తల తిరిగినట్లు, కళ్ళు బైర్లుకమ్మినట్లు అయ్యింది పెదనాన్నగారింటికి వెళ్ళటం మానుకొని వెంటనే హాస్టలు వైపుకు నడక సాగించింది దారిలో వస్తూంటే తన వెనక ఎవరో పకపకా నవ్వుతున్నట్లు, తనను వెక్కిరిస్తున్నట్లు అనిపించింది




'ఏమేవ్ - ఎంతసేపు నీ స్నానం ?! నాకు ఆఫీసుకు టైమవుతోంది! త్వరగా తెముల్చు!'

★ ఛాయా చిత్ర కళ! ★



/**/ రెండు జంటలు /**/

'మేమిద్దరం' *** 'తొణకిన స్వర్గం'





నెల్లూరు కెమెరా క్లబ్ వారు నిర్వహించిన 5వ అఖిలభారత ఫొటోగ్రఫీ ప్రదర్శనలో రు. 101 లు బహుమతి పొందిన శ్రీ బెనుసెన్ (కలకత్తా) తీసిన 'తొణకిన స్వర్గం', శ్రీ వసంత్‌సంఘ్వి (మాండ్వి – కచ్) తీసిన 'రెండు జంటలు', ప్రశంసా పత్రాన్ని పొందిన శ్రీ జట్‌కర్ (బొంబాయి) తీసిన 'మేమిద్దరం' ఛాయాచిత్రాలని యిక్కడ చూడవచ్చు మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి ప్రదర్శనను ప్రారంభించారు. జిల్లా జడ్జి శ్రీ టి. ఎల్. ఎన్. రెడ్డి బహుమతులు పంచిపెట్టారు. గుణ నిర్ణేతలుగా అఖిలభారత ఫొటోగ్రఫీ సమాఖ్య ప్రధాన కార్యదర్శి డా జి ధామస్, ప్రముఖ ఛాయాగ్రాహకుడు శ్రీ సి. రాజగోపాల్ వ్యవహరించారు
[ఫొటోలు పంపినవారు డా కె పురుషోత్తం]

మన సినిమాలలో తెనుఁగు భాష

– మహమ్మద్ నఫీజుద్దీన్

నాంది

శ్రీశ్రీ భాష్యప్రకారం, "భావం, భాష, సంఘం" అనేవాటికి అవినాభావ సంబంధం ఉంది ఈ మూటితో అనుబంధం వున్న కళారూపం 'బయస్కోపు'

లాంగ్ షాట్

1931 లో 'మూకీలు' పోయి, 'టాకీలు', వచ్చిన టైములో 'కృష్ణలీలల్లో' – వసుదేవుడు కంసుడితో "బావా యిది పాడిగాదని నా తలంపు!" అంటే – దానికి కంసుడు అచ్చమైన గ్రాంధిక వచనంలో, "నీ తలంపు నాకడ తలవంపులు గొనిన నిలంపుల కడ వచింపుము" అంటాడు ఇలాగే 'త్యాగయ్య'లో–"సామజ వరగమన–సాధు హృత్సార, సాబ్జ పాల కాలాతీత విఖ్యాత" అంటూ భక్తిగీతం గ్రాంధికంలో త్యాగయ్య పాడతాడు

ప్రథమ తెలుగు – 'పౌరాణిక', 'జానపదాల్లో' కావ్యభాష కాలు పెట్టినా, క్రమేపీ సాంఘికాల ప్రభావంతో సరళ గ్రాంధికం, తరువాత శిష్ట వ్యవహారికానికి చేరువగా తెలుగు కదలివచ్చింది 1937 లో సామాజిక ప్రయోజనం దృష్ట్యా 'గృహలక్ష్మి'తో ప్రారంభమయి 'మాలపిల్ల', 'రైతు బిడ్డ', 'సుమంగళి', 'మళ్లీ పెళ్లి', 'వర విక్రయం' లాంటి సాంఘికాలు వచ్చేనాటికి గురజాడ 'వ్యావహారిక' భాషా విప్లవ తరంగాలు సినీ రచయితలనూ తాకినయి. ఫలితంగా వ్యావహారిక భాషే భేష్ అనిపించుకుని స్థిరపడింది

సినిమా రచయితలు మెజారిటీ మధ్య కోస్తా మండలాలవాళ్ళు కావటంవల్ల వాళ్ళ తెలుగు పలుకుబడి హెచ్చింది పదిమంది పదికాలాలపాటు పాడుకునే పాటల్లో వీళ్ళు వాడిన యితర మాండలికపదాలు అనన్య ప్రచారంవల్ల, తేలిగ్గా భాషలో వొదిగిపోవటం ప్రారంభించాయి. ఫలితంగా భాషలో కనిపించే మాండలిక సరిహద్దులు తరిగి, మాండలికాతీత ప్రామాణ్యం వున్న ఓ క్రొత్త భాష ఉద్భవించింది ఇది తెలుగు భాషకు జరిగిన మేలు

నవరూప వ్యుత్పత్తి, అన్యభాషాపదాలను తనలో యిముడ్చుకోగల సామర్థ్యం, నవీన అవసరాలకు అనుగుణంగా, కొత్త పోకడలను సమన్వయపరచుకునే స్తోమత ఉన్నదే – జీవ భాష మన సినిమా కవి పండితుల సాయంతో తెలుగు యీ 'సజీవ భాష' లక్షణాలను సంతరించుకుంది,

అక్షరాస్యత లేని ఆబాలగోపాలానికి సూటిగా అర్థం అయ్యేట్టు ఉండవలసింది సినిమా భాష కాబట్టే పాతకాలపు పద డాంబికత, దీర్ఘ సమాసాలు, ఛందో బందోబస్తు తగ్గి – కవిత్వం కూడా వచన కవనంతో తయారయింది. సమకాలిక జీవితమే సత్కవితా వస్తువైంది

జాతి విజ్ఞానం, సంస్కృతి ఆ భాషలోని సామెతల్లో జాతీయాల్లో నిక్షిప్తంగా వుంటుంది

ఇప్పుడు! చురుకైన జీవనంకోసం·
శక్తినిచ్చే 'యింధనాన్ని' సేవించండి.



బూస్ట్

మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు

మీ కార్యక్రమాన్ని ప్రతి రోజూ ఉత్సాహంగా ప్రారంభించడంకోసం మీకు కూడా రైలు మాదిరిగా, యింధనం కావాలి శక్తినిచ్చే యింధనం మిమ్మల్ని రోజల్లా చురుకుగా వుంచి చకచకా పనులు చేసుకునేటట్లు చేస్తుంది అందుచేతనే ప్రతి ఉదయం మీకు బూస్ట్ కావాలి ముఖ్యంగా పనిలోనూ, ఆటల్లోనూ అవసరపు శక్తిని వినియోగించే మీ పిల్లలకి కావాలి, వారికి బూస్ట్ యివ్వండి ఇది కొత్త మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు పౌష్టికాహారం గురించి సంపూర్ణంగా తెలిసిన 'హార్లిక్స్' ఉత్పత్తిదారులు తయారు చేసినది బూస్ట్‌ని పూర్తి మీగడ పాలు గోధుమ బార్లీ మాల్ట్, కోకోలతో తయారు చేసారు ఇందులో సహజమైన విటమిన్లు, ఖనిజాలు వున్నాయి.

బూస్ట్‌లో, యిటువంటి మరే యితర చాకొలెట్ డ్రింకులోను లేనంత ఎక్కువగా పాలు వున్నాయి. బూస్ట్‌లో మరింత ఎక్కువగా పాలు వున్నాయంటే, మీ పిల్లలు పెరగడానికి మరింతగా పోషక పదార్థాలు, మరింతగా మాంసకృత్తులూ లభిస్తాయన్నమాట బూస్ట్‌లో ఎక్కువగా పాలు వుండటంవల్ల ఎక్కువగా మీగడగా వుంటుంది మీకు ఆ రుచి తెలుస్తుంది

అంతేకాదు, బూస్ట్‌కి, మీ కుటుంబమంతా కూడా ఎంతో యిష్టపడే మాల్ట్ చాకొలెట్ రుచి సువాసన వున్నాయి మీ రోజుని ప్రారంభించేందుకు యిది ఖచ్చితమైన మార్గం — ప్రతి రోజూ

రెండు సైజులలో లభిస్తుంది

'హార్లిక్స్' ఉత్పత్తిదారులనుంచి.

4133-Tel.

అంధ్రప్రదేశ్, కేరళ మరియు తమిళనాడులలో మాత్రం లభిస్తున్నది.



()...()...()...()...()...()...()...()...()...()...() 'అమెరికా అమ్మాయి'లో ఒక దృశ్యం ()...()...()...()...()...()...()...()...()...()...()

నీటికి జాతిని పటిష్ఠము చేయగల శక్తి అపారము. ఇవి సినిమాలవల్ల బహుళ ప్రచారం పొంది భాషా సేవ చేశాయి.

సినిమా పేర్లలో సామెతలు

'కలసి వుంటే కలదు సుఖం', 'డబ్బుకు లోకం దాసోహం', 'సంసారం — సాగరం', 'నిత్యకళ్యాణం పచ్చతోరణం', 'ఈడూ జోడూ', 'తోడూ నీడా', 'తోడు దొంగలు'.

పాటల్లో

'కుక్కతోకపట్టి గోదావరీదితే', 'అమ్మక చెల్ల', 'ఎవరికివారే యమునాతీరే'.

పాటల్లో మాటల్లో ఊతపదాలు

'ఐసరబొజ్జ', 'కనుసన్నలు', 'చిన్నారి పొన్నారి', 'చెట్టాపట్టాలు', 'బిలి బిలి', 'తిరు క్షవరం', 'పైన పటారం లోన లొటారం', 'గుడు గుడు గుంజం'.

ధ్వని అనుకరణ పదాలు

'అబ్బా', 'అమ్మమ్మా', 'అయ్యయ్యో', 'కిలా కిలా', 'మిల మిల', సినిమా కవులు వాడిన నూతన పదాలు, నూతన ధ్వనులు తెలుగు మూసలో ఒదిగిపోయాయి.

ఉదా : గిడి గిడి, డింగరి, గురూ, వీరతాడు, టెకవో

మన సినిమాల్లో తెలుగు భాష

డుంరె, డడడా డడడా, అమ్మామ్మా, తస్సల రవల మొ.

సినిమా భాషలో అన్య భాషాపదాలు

అరవ పదాలు : సాపాటు, సాంబారు, కైంకర్యం.
కన్నడ పదాలు : నంగనాచి, సాకు, దేవర.

ఉర్దూ — హిందీ పదాలు

ఖుషీ ఖుషీగా, జోరుగా హుషారుగా, ఏక్ దో తీన్, ఖబడ్దార్, చలో చలో, లడాయి, నవాబు, గులాము, సలాము, ఖజానా, మజాకా, మజా మజా. మొ.

ఇంగ్లీషు పదాలు

తెలుగు సాంఘికాల్లో వచ్చే :— టైము, రోడ్డు, ఆఫీసు, పోలీసు, కోటు, షాపు, బస్సు, కారు, నంబరు, లాంటి పదాలు యింగ్లీషువని మనం మరచిపోయే స్థితికి వచ్చాం.

జానపదాలు : (పల్లెపాటలు)

పల్లెసీమల్లో అల్లుకుపోయిన జానపద గేయాల్ని — లేక వాటిలోని కొన్ని వూతపదాల్ని మాత్రం వాడుకున్న మన సినీ రచయితలు జానపద సాహిత్య వికాసానికి దోహదం చేశారు.

ఉదా : 'మొక్కజొన్న తోటలో', 'పచ్చగడ్డి కోసేటి పడుచుపిల్లా', 'చింతచెట్టు చిగురు చూడు' లాంటివి.

ఇవికాక అట్లతద్ది — ఉయ్యాల పాటలు, సంక్రాంతి, దీపావళి పాటలు ప్రజాదరణ పొందాయి. తెలంగాణా జానపదాలకు చెందిన 'జిల్లాయిలే జిల్లాయిలే' 'బతకమ్మ బతకమ్మ ఉయ్యాల' పాటలకు మాండలికాతీత ప్రాచుర్యం లభించింది.

జానపద ఊతపదాలు కొన్ని అర్థం లేకపోయినా జనబాహుళ్యంలో ఇవి ప్రచారం పొంది ఉపయోగింపబడుతున్నయ్.

ఉదా : 'చల్ మోహనరంగా', 'శరభ శరభ', 'గణ నాధా', 'టింగురంగా', 'తస్సాదియ్యా', 'గుమాలంగడి'.

తుమ్మెద పాటలు, ఏల పాటలు, కన్నెర పాటలు :

ఉదా : 'పొండవులె పొండవులె తుమ్మెదా', 'రాయంటి నా మొగుడు', 'ఏరువాకా సాగారో రన్నో', 'ఏరువాకమ్మా మా కెదురు రానమ్మా'.

తెనుగు సినిమా భాషను సజీవ భాషగా రూపొందించిన ఉద్దండ కవి పండితుల్లో మనం — సముద్రాల, సదాశివబ్రహ్మం, పింగళి, మల్లాది,



నురుగు అమితం
సువాసన అమోఘం
ధర మాత్రం సరసం
Godrej
Turkish Bath
Luxury Soap
రు.1.00
మాత్రమే
(పన్నులు
అదనం)
టర్కిష్ బాత్
తక్కువ ఖరీదు చేసే,
-ఎక్కువ కాలం మన్నే సబ్బు
గోద్రెజ్
ఉత్పాదన
Interpub/GST/3/76 Tel



[★] [★] [★] [★] [★] [★] [★] [★] 'కురుక్షేత్రం'లోని దృశ్యాలు [★] [★] [★] [★] [★] [★] [★] [★]

మన సినిమాల్లో తెనుఁగు భాష

వేవులపల్లి, తాపీ, శ్రీశ్రీ, ఆత్రేయ, ఆరుద్ర, నారాయణరెడ్డి పేర్లు ముందు చెప్పాలి. వీళ్ళంతా మాటలు, పాటలు — పౌరాణిక, జానపద, సాంఘికాలకు వ్రాసినవారే.

వీరిలో సముద్రాలది — పౌరాణికాల్లో కావ్యశైలి, సాంఘికాల్లో సరళశైలి, పింగళిది నక్కని తెలుగు జాతీయం, నుడికారం ఉన్న తెలుగు. మార్దవానికి మారు పేరు మహాకవి వేవులపల్లి. అచ్చ తెనుగు నుడికారానికి కాణాచి మల్లాది. సామ్యవాద విప్లవ కవి శ్రీశ్రీ. వలపు పాటలకు, తలపు పాటలకు, అల్లరి పాటలకు ఆత్రేయ, ఆరుద్ర, నారాయణరెడ్డి. ఇలా సినిమా భాష ద్వారా తెలుగు భాషా వికాసానికి, విస్తరణకు తోడ్పడ్డవారెందరో మహానుభావులు. అయితే ఈమధ్య వచ్చిన 'చోరత్వం', 'జారత్వం', 'క్రూరత్వం' ఉన్న సినిమాల ప్రభావంవల్ల — అశ్లీల పదాలు, ద్వంద్వార్థ పదాలు భాషలో కొంత చోటు చేసుకున్నయ్.

♣ సినిమా విశేషాలు ♣

ముత్యాల పల్లకి !

కౌముదీ పిక్చర్స్ ఈస్ట్మన్ కలర్‌లో నిర్మిస్తున్న "ముత్యాల పల్లకి" చిత్రాన్ని (అయినంత వరకు) కొందరు చూసి వెలిబుచ్చిన అభిప్రాయాన్ని పాఠకులకు తెలుపుతున్నాను.

"మల్లెమాల వ్రాసిన పాటలు, సత్యం కూర్చిన బాణీలు మధుర మధురంగా వున్నాయి. దేవరాజ్ ఛాయాగ్రహణం కన్నులపండుగగా వుంది. ఆర్టిస్టులందరూ జయసుధ, రాజబాబు, రోజా రమణి, పండరీబాయి, నారాయణరావు పాత్రలను అర్థంచేసుకుని నటించారు. "కళావాచస్పతి" జగ్గయ్యగారు గంభీరంగా నటించారు.

"సహజ కవి" వ్రాసిన మాటలు అందరికీ అర్థమయ్యేవిధంగా వున్నాయి. నిర్మాత ఎమ్. ఎస్. రెడ్డిగారి కృషి, విద్య చిత్రం ఆద్యంతం అగుపించింది.

కథలో కొత్తదనం వుంది. పాత్రలన్నీ సజీవంగా, సహజంగా సృష్టించబడ్డాయి. దర్శకుడు బి. వి. ప్రసాద్ చిత్రాన్ని రమణీయంగా రూపొందించారు."

ఈ అభిప్రాయాలను వ్యక్తపరిచినవారు పరిశ్రమలో పదేండ్లు అనుభవం గడించినవాళ్లు. నిజాన్ని నిర్భయంగా చెప్పగలవాళ్లు.

"ముత్యాల పల్లకి" చిత్రం విజయా పిక్చర్స్ ద్వారా విడుదలవుతుంది. నిర్మాత సుందరరామిరెడ్డి గారికి శుభాన్ని చేకూరుస్తుంది.

అమానుష్ ఆరంభ వార్త

హిందీలో అఖండ విజయాన్ని చవిచూచిన "అమానుష్" చిత్రాన్ని తెలుగులో ముగ్గురు టెక్నీషియన్లు కలిసి నిర్మిస్తున్నారని పాఠకులకు తెలిపి రెండు వారాలయ్యింది.

ఉత్తమ్‌కుమార్ పాత్రను ఎన్టీరామారావు; శర్మిలా పాత్రను వాణిశ్రీ, ప్రేమ్‌నారాయణ్ పాత్రను జయసుధ పోషించగలరని తెలిసింది.

రెండున్నర దశాబ్దాల నుంచి స్టడీ మార్కెట్టును అనుభవిస్తున్న విక్టరీ మధుసూదన రావు దర్శకుడుగా, ఛాయాగ్రహణంలో అగ్రగణ్యుడని వినుతికెక్కిన వి. ఎస్. ఆర్. స్వామి ఛాయాగ్రహణ దర్శకుడుగా, "అమానుష్" వర్ణ చిత్రాన్ని అపురూపంగా రూపొందించగలరని యీ విలేఖరి అభిప్రాయపడుతున్నాడు.

"సూపర్ స్టార్ ఎన్టీఆర్...స్టార్ డైరెక్టర్ వియమ్ఆర్ కలిసి పని చేస్తున్న "అమానుష్"కు అఖండ విజయం తథ్యము.



'పేదని బంధాలు'లో
జయంత్‌కుమార్, జయ గీత, లక్ష్మణరావు

ఎన్నాళ్లకు మళ్లీ ప్రభ కథ

హరికథలు చెప్పి ప్రభ ఆంధ్రదేశంలో ప్రముఖ స్థానాన్ని సంపాదించింది. అదృష్టం ఆమెను సినిమారంగానికి తీసుకొచ్చింది. ప్రతిభతో ఇక్కడ స్థిరత్వం ఏర్పరచుకుంది.

కథల ద్వారా పాపులర్ అయిన ప్రభచేత పాపులర్ డైరెక్టర్ దాసరి "ఇదెక్కడి న్యాయం" చిత్రంలో హరికథ చెప్పిస్తున్నారు.

ఏడుకొండలవాడి మహిమను చాటిచెప్పే కథను ఆయన ఎంపికచేశారు. కథాసారాన్ని "జానపద గేయరాజు" (కొసరాజు) రచించారు.

"వినుడీ జనులారా శ్రీ
వెంకటేశ్వరుని దివ్య చరితము
నిరుపమానము ... పరమాద్భుతము
తిరుమలపతి కలియుగ మహాత్మ్యము"

అనెడి కొసరాజు వ్రాసిన గీతాన్ని, మోహనరాగంలో "సంగీత సరస్వతి" మధుర మనోజ్ఞంగా ఆలాపన చేసింది. "ఎవర్ ఫ్రెష్" రాజేశ్వరరావు సుమధుర సంగీతాన్ని సమకూర్చారు.

సారథీలో షూటింగు

శ్రీ లలితా మూవీస్ నిర్మిస్తున్న "ఇదెక్కడి న్యాయం" చిత్రం అక్టోబరు రెండున (విజయ దశమి పర్వదినాన) సారథీ స్టుడియోస్‌లో ప్రారంభమైంది. ఈ చిత్రం తాలుకు అవుట్‌డోర్ షూటింగు తిరుపతి ... నెల్లూరు పట్టణాలలో జరుగుతూంది.

ప్రభ ... సుధ !

"ఇదెక్కడి న్యాయం" చిత్రంలో తల్లీ కూతుళ్లుగా ప్రభ ... జయసుధ నటించడం గమనార్హం. ఈ వయస్సులోనే తల్లి వేషం వెయ్యడానికి వెనుకాడని ప్రభను కొనియాడాలి.

కథానాయకుడుగా మురళీమోహన్, వుపనాయకుడుగా నరసింహరాజు నటిస్తున్న "ఇదెక్కడి న్యాయం" చిత్రంలో రావికొండలరావు, జయమాలిని, నిర్మల, మోహన్‌బాబు సహ పాత్రలను పోషిస్తున్నారు.

దాసరి మాటలు రాసి, చిత్రానువాదం చేసి, దర్శకత్వం నిర్వహిస్తున్న "ఇదెక్కడి న్యాయం" చిత్రాన్ని జగదీష్‌చంద్రప్రసాద్ నిర్మిస్తున్నారు. అన్నపూర్ణ ఫిలింస్ విడుదలచేసే దాసరి మొదటి చిత్రం కూడా యిదే అవుతుంది.

అత్తగారి పెత్తనం !

అనంతలక్ష్మి కంబైన్స్ నిర్మిస్తున్న మూడవ చిత్రానికి "అత్తగారి పెత్తనం" అని పేరిడినట్లు, నిర్మాత భాస్కరరావు చెప్పారు.

తమిళంలో ప్రజాదరణ పొందిన "కన్‌మణి రాజా" చిత్రాన్ని కొద్ది మార్పులతో తెలుగులో నిర్మిస్తున్నట్లు, దర్శకుడు లక్ష్మీదీపక్ చెప్పారు.

"అత్తగారి పెత్తనం" చిత్రం షూటింగు నవంబర్ 15న ప్రారంభమై, జనవరి 15 కల్లా పూర్తికాగలదని, నిర్మాణ నిర్వాహకుడు శ్రీనివాస్ చెప్పారు. ఈ చిత్రానికి అప్పలాచారి రచన్ను, సత్యం సంగీతాన్ని, రామకృష్ణారావు ఛాయాగ్రహణాన్ని, జి. వి. సుబ్బారావు కళను, నాగేశ్వరరావు కూర్పును నిర్వహిస్తున్నారు.





పైన : 'సుప్రభాతం'లో వాణిశ్రీ *** దిగువ : 'సంసారంలో సరిగమలు'లో గిరిబాబు, రోజా

నాయికగా జయచిత్ర, నాయకుడుగా రామకృష్ణ నటించగలరని, అత్తగా "షావుకారు" జానకిగారిని అడగడం జరిగిందని, హాస్య పాత్రను అల్లు రామలింగయ్య పోషించగలరని, నిర్మాత భాస్కరరావు చెప్పారు.

"అత్తగారి పెత్తనం" చిత్రాన్ని అన్నపూర్ణ ఫిలింస్ విడుదల చేస్తారు.

డి. వి. ఎస్ ప్రారంభమైంది

ప్రముఖ చిత్ర నిర్మాత డి. వి. ఎస్. రాజుగారు తమ ఎనిమిదవ చిత్రాన్ని (ఈస్ట్‌మన్ కలర్) సెప్టెంబరు 15 నుంచి, యిరవై ఒకటి వరకు (షూటింగు) జరిపారు.


వేల్యుబుల్ విశ్వనాథ్ కథ రాసి, చిత్రానువాదం సమకూర్చి, దర్శకత్వం నిర్వహిస్తున్న డి. వి. ఎస్. రాజుగారి వర్ణ చిత్రంలో శోభన్‌బాబు జయసుధ, జయప్రద ప్రధాన పాత్రలను పోషిస్తున్నారు. సహాయ భూమికలను రాజబాబు, ముక్కామల, అల్లురామలింగయ్య ధరిస్తున్నారు.

మూడు పాటలు రెడీ !

డాక్టర్ నారాయణరెడ్డి వ్రాసి, బాలు...సుశీల గానంచేసి, మహదేవన్ సంగీతం సమకూర్చిన మూడు పాటలు చిత్రీకరణకు "రెడీ"గా వున్నాయని, నిర్మాత రాజుగారు చెప్పారు.

ఈ కొత్త చిత్రం షూటింగు జనవరి షెడ్యూలుతో పూర్తవుతుందని, ఫిబ్రవరిలో విజయా పిక్చర్స్ వారు విడుదల చేస్తారని డి. వి. ఎస్. అధినేత చెప్పారు.

సినిమా



అక్కినేనిని సెప్టెంబర్ 20న పాటియింట అభినందిస్తున్న 'చక్రధారి' నిర్మాత శ్రీమతి అనూరాధా శ్రీనివాసరావు. చిత్రంలో శ్రీమతి అక్కినేనికూడా వున్నారు.

అక్కినేనికి అగ్నిపరీక్ష

నవలా నాయకుడుగా అక్కినేనిని పరిగణిస్తారు, మన ప్రేక్షకులు. నవలా రచయిత్రులు కూడా అక్కినేని నాయకుడయితే హర్షిస్తారు.

ఎన్నో హిట్ నవలా చిత్రాలకు అక్కినేని నాయకుడుగా పూర్తి న్యాయం చేకూర్చారు. రచయిత్రి వూహించి రాసే పాత్రను అలాగే వెయ్యగల సామర్థ్యం అక్కినేనికి వుంది.

ప్రముఖ రచయిత్రి మాదిరెడ్డి సులోచన రాసిన ఎన్నో నవలల్లో "అగ్నిపరీక్ష" 'కు ప్రత్యేక స్థానం లభించడానికి పాఠకులు దోహదంచేశారు.

"అగ్నిపరీక్ష" చిత్రాన్ని, సృజన (కె. ఎస్. రామిరెడ్డి) నిర్మించడానికి నిర్ణయించారు. విష్ణువర్ధన్‌గా, అక్కినేని గారిని ఎంపిక చేశారు. (శ్రీ అక్కినేనిగారి పుట్టినరోజున)

ఎందరో ప్రయత్నించినా, అక్కినేనిగారికే "అగ్నిపరీక్ష" లభించింది. ఆయనే వెయ్యగలరు, అట్టిపాత్రను.

దేవదాసు, మళ్లీ పుట్టాడు !

ప్రేమించిన పార్వతిని పెండ్లి చేసుకోలేక, ఆరాధించిన చంద్రముఖిని సొంతం చేసుకోలేక, భగ్నప్రేమికుడై, పిరికివాడై, తాగుబోతుగా జీవితాన్ని చాలించాడు, శరత్ దేవదాసు.

మరణించిన దేవదాసు మళ్లీ పుడితే, ఎలా వుంటాడు, ఎవర్ని ప్రేమించాడు, ఎలాంటి జీవితాన్ని అనుభవించాడు అనేది అంశాలపై దాసరి ఓ కథ అల్లాడు. ఆ కథను నాయకుడు విని, చాలా బావుంది అన్నాడు.





'బ్రహ్మ ముడి'లో వాణిశ్రీ

దేవదాసు ఎవరు ?

దేవదాసు అంటే అక్కినేని; అక్కినేని అంటే దేవదాసు అన్నది సినీ జగము ఎరిగిన నిజము.

"దేవదాసు మళ్ళీ పుట్టాడు" చిత్ర నాయకుడు కూడా అక్కినేనే.

రాయదుర్గం వాస్తవ్యులు వెంకటేషప్ప, పాండురంగప్ప, శ్రీనివాస్ కలిసి స్థాపించిన దేవీ ఆర్ట్ ప్రొడక్షన్స్ తలపెట్టిన వర్ణ చిత్రమే "దేవదాసు మళ్ళీ పుట్టాడు."

దేవీ ఆర్ట్ ప్రొడక్షన్స్‌లో ముఖ్యత్వం వహిస్తున్న శ్రీనివాస్ చెప్పిన మాటలు. "అక్కినేని గారితో చిత్రం నిర్మించాలన్న నా జీవితాశయం నెరవేరింది. నాగేశ్వరరావుగారు అంగీకరించినందుకు మనసు ఆనందంతో పుప్పొంగింది. దాసరి...అక్కినేని గార్లు కలిసి పని చేసే మొదటి చిత్రం నాదయి నందుకు మరింత ఆనందంగా వుంది."

"దేవదాసు మళ్ళీ పుట్టాడు" చిత్రానికి కథ, మాటలు, చిత్రానువాదం, దర్శకత్వంను దాసరి నిర్వహిస్తారు. వచ్చే జూలై నుంచి అన్నపూర్ణా స్టుడియోస్‌లో షూటింగు ఆరంభం అవుతుంది.

బలేగావున్న దొంగల కథ

త్రిమూర్తి ప్రొడక్షన్స్ ఈస్ట్‌మన్‌కలర్‌లో నిర్మించిన "భలే దొంగలు" చిత్రాన్ని (ఫస్టుకాపీని) చూశాను. బాక్సాఫీస్ వద్ద విజయాన్ని సాధించగల అంశాలు "భలే దొంగలు" చిత్రంలో వున్నాయి. చిత్రంలో ఖర్చు బాగా కనిపించింది. పాటల చిత్రీకరణకు ఎంపికచేసిన స్థలాలు ప్రేక్షకులను ఆకర్షిస్తాయి. "శాంతి నగర్"ను స్వర్గతుల్యము చేసుకున్న గ్రామ ప్రజలు ఆనందోత్సాహంతో ఆడుతూ, పాడిన పాటకు లక్షదాకా ఖర్చయి వుంటుందనిపించింది.

'చేతిలో చెయ్యేసి చెప్పు'లో
పద్మిని, పద్మశ్రీ సరోజాదేవి

ఇంజనీర్ శేఖర్‌గా, రేఖను ప్రేమించిన యువకుడుగా, గ్రామాన్ని స్వయంప్రకాశం చేసిన సమాజ సేవకుడుగా, దుర్మార్గుల అట్టహాసాన్ని నేలమట్టం చేసిన ధైర్యస్తుడుగా కృష్ణ "వెరీగుడ్"గా నటించారు. ఆయన ప్రతి సన్నివేశాన్ని రక్తికట్టించారు. గ్లామర్ హీరోయిన్‌గా మంజుల ముగ్ధమోహనంగా వుంది. హాస్యాన్ని నాగభూషణం, పద్మనాభం చక్కగా అందించారు.

మోహన్‌బాబు మెరిగాడు

"భలే దొంగలు" చిత్రంలో మోహన్‌బాబు అద్భుతంగా నటించాడు. అంత వైవిధ్యం ప్రదర్శించడం అందర్నీ ఆశ్చర్యపరుస్తుంది.


కనిపించని దుర్మార్గాన్ని, ప్రభాకరరెడ్డి చూపెట్టినట్టు మరొకరు చూపించగలరా అనిపిస్తుంది. ఒక ధనవంతుడికి వలసిన తీవిని మిక్కిలినేని చక్కగా ప్రదర్శించారు. లేత గుండెల్ని ఆకర్షించేందుకు జయమాలిని వుంది.

"భలేదొంగలు" చిత్రానికి భమిడిపాటి వ్రాసిన మాటలు బలేబలేగా వున్నాయి. బందరుమిఠాయివలె వున్నాయి, భమిడిపాటి మాటలు. హాస్యంలో (డైలాగు కామెడీ) భమిడిపాటి కలం ప్రత్యేకంగా పని చేసింది. పుష్పాల తీసిన ప్రతి పాటు "గుడ్ షాటు" అని అంటారు.

ఇలాంటి చిత్రాలకు కె. ఎస్. ఆర్. దాసు అద్వితీయుడు అని మరోసారి ప్రేక్షకులు అంటారు. ఈ చిత్రాన్ని బాబ్జీ ... సాంబశివరావు గార్లు నిర్మించారు.

'అదృష్టవంతురాలు'లో వలం, ప్రభ





సినిమా



'పెద్దన్నయ్య'లో ప్రభ

ఎన్టీఆర్‌కు కొత్త పాత్ర

అన్ని పాత్రలను సమాన ప్రతిభతో పోషించగల మర్దుడు మన "నటరత్న"ను ఎన్నో పాత్రలలో ప్రేక్షకులు ప్రశంసించారు.

సత్యచిత్ర సినిమా స్కోప్‌లో (ఈస్ట్‌మన్ కలర్) నిర్మిస్తున్న కొత్త చిత్రంలో "నటరత్న" కొత్త తరహా పాత్రను పోషిస్తున్నారు.

క్రూర మృగాలతో పోట్లాడి, పులులు... సింహాలు... ఏనుగులతో ధైర్య సాహసాలను ప్రదర్శించి జయించిన యువకుడుగా ఎన్టీఆర్ నటిస్తున్నారు. (ఇంతవరకు యిలాంటి పాత్రను ఆయన పోషించలేదుకూడా.)

జపాన్ లెన్సు!

సత్యచిత్ర అధినేతలు సత్యనారాయణ... సూర్యనారాయణగార్లు జపాన్ లెన్సును యూజ్ చేస్తున్నారు. (ఎన్టీఆర్ నటిస్తున్న మొదటి స్కోపు చిత్రం యిది.)

యిద్దరు జయలు!

"జ్యోతి" ఫేమ్ కె. రాఘవేంద్రరావు దర్శకత్వం నిర్వహిస్తున్న సత్యచిత్రవారి సినిమాస్కోపు చిత్రంలో యిద్దరు "జయ"లు వున్నారు. జయప్రద, జయసుధ సమాన ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సహాయ పాత్రలను గుమ్మడి, నాగభూషణం, సత్యనారాయణ, రాజబాబు, శ్రీధర్, పండరీబాయి, రమాప్రభ, కవిత పోషిస్తున్నారు. ఒక ముఖ్య భూమికను జగ్గయ్య గెస్టుగా ధరిస్తున్నారు.

మూడే షెడ్యూలు!

సత్యచిత్రవారి "స్కోపు" చిత్రం జనవరి 10న ప్రారంభమై, వరుసగా ఒకటిన్నర నెల "ముదుమలై" ఫారెస్టులో జరుగుతుంది. ఈ కొత్త తరహా చిత్రానికి మహదేవన్, విన్సెంట్, తోట, సత్తిబాబు వరుసగా సంగీతాన్ని, ఛాయాగ్రహణాన్ని, కళాన్ని, ప్రొడక్షన్ను నిర్వహిస్తున్నారు. మాటలను కొత్త రచయిత జంధ్యాల వ్రాశారు.

యువ రచయిత జంధ్యాలగారిని గూర్చి, పరిశ్రమలో పలువురు ప్రశంసనీయంగా చెప్పుతున్నారు. వర్త్ వున్న మంచి రచయిత గాబట్టే, అలా అంటున్నారన్నది యీ విలేఖరి అభిప్రాయం.

ఆచరణ యోగ్యము

జంధ్యాల ప్రతిభ వున్న రచయిత అని ప్రముఖ దర్శకుడు విశ్వనాథ్‌గారు ఏనాడో వూహించారు. "సిరి సిరి మువ్వ" చిత్రానికి జంధ్యాల కొంత సంపదను (రచన్ను) యిచ్చారు. దర్శకుడు హనుమాన్‌ప్రసాద్ జంధ్యాల మీద పెట్టుకున్న నమ్మకాన్ని ఆయన వమ్ముచెయ్యలేదని "దేవుడు చేసిన బొమ్మలు" చిత్రం ఋజువు చేసింది.

ప్రస్తుతం జంధ్యాలకు మంచి మంచి ఆఫర్లు వస్తున్నాయి. అందరిలాగా అన్నీ అంగీకరించి, దేనికీ న్యాయం చెయ్యని పద్ధతిని అవలంబించకుండా, కొన్నిటిని ఒప్పుకుని, ఎక్కువ కాలం వుండాలని కోరే యీ విలేఖరి అభిప్రాయాన్ని జంధ్యాల ఆచరించడం మంచిది.

ఆచార్య ఆత్రేయవలె, జంధ్యాల చిత్ర చిత్ర ప్రవర్ధమానం కావాలని, అయ్యే అర్హత ఆయన కలానికి కలదని, యీ కలానికి తెలుసు.

"బంగారక్క"లో నాగేష్

రవిశంకర్ పిక్చర్స్ హైద్రాబాద్ సారథీ స్టుడియోలో నిర్మించిన "బంగారక్క" చిత్రంలో హాస్యనటుడు నాగేష్ ఒక వినూత్నమైన పాత్రను పోషించారు. అతడు ఒక గమ్మత్తయిన నృత్యాన్ని చేశాడు. కనిపించేది కాస్సేపే అయినా, నాగేష్ కడుపుబ్బ నవ్విస్తాడు.

'రాజా'లో శోభన్‌బాబు, జయసుధ



బైస్కోపు

○ పి. ఏ. పి. సంస్థ నిర్మాత అనుమోలు సుబ్బారావు పాతికేళ్ల అనుభవంతో హిందీ తెలుగు బైస్కోపుల అనుభవం గల డైరెక్టర్ 'ప్రత్యగాత్మ' సారధ్యంలో "అత్తవారిల్లు" తయారు చేస్తూంటే — ఆ సినిమా ఆఖరి షెడ్యూలు షూటింగ్ చూడటం తటస్థపడ్డది. చాలా సంవత్సరాలైంది ప్రత్యగాత్మని డైరెక్టు చేస్తూండగా చూసి... అమరావతి గుంటూరుకి యిరవై మైళ్ల దూరాన గల చరిత్ర ప్రసిద్ధమైన వూరు. అక్కడ కృష్ణా తీరాన చిన్న "కంది కంకి" కాంపౌడువాల్ గల "పాక" వేసి 'షూటింగ్' చేస్తూంటే 'చుర్' మనే ఎండలో చురుకుగా,

ప్రజాదర్శకుడు దాసరి కథ వ్రాసి, సంభాషణలు సమకూర్చి, చిత్రానువాదం చేసి, దర్శకత్వం నిర్వహించిన "బంగారక్క" చిత్రంలో కమర్షియల్ అంశాలన్నీ యిమిడివుండడంవల్ల, బాక్సాఫీసువద్ద విజయాన్ని సాధించగలదు.

"బంగారక్క" చిత్రంలో మురళీమోహన్ శ్రీదేవి, రమాప్రభ, అల్లు రామలింగయ్య, నిర్మల మరియు సత్యనారాయణ ముఖ్య పాత్రలను పోషించారు. "ఉషాభారతి" అనే కొత్త నటి యీ చిత్రంలో ఒక ప్రధాన భూమికను ప్రతిభావంతంగాపోషించింది.

నిర్మాత వై. సునీల్ చవుదరి "బంగారక్క" చిత్రాన్ని డిశంబరులో విడుదల చేసే ప్రయత్నాల్లో వున్నారు. ఈ చిత్రానికి మహదేవన్ సంగీతాన్ని, సత్యం కూర్పును, కె. ఎస్. మణి ఛాయాగ్రహణాన్ని, భాస్కరరాజు శిల్పాన్ని నిర్వహించారు. ఈ చిత్రం నవయుగ ద్వారా విడుదలవుతుంది.

వరుసగా రెండు చిత్రాలు

"బంగారక్క" పూర్తయ్యిందికదా! తరువాతి కార్యక్రమం ఏమిటి అని సునీల్‌ను యీ విలేఖరి ప్రశ్నించాడు.

సారథీ స్టుడియోతో కలిసి ఫిబ్రవరి నుంచి ఒక నవలా చిత్రాన్ని ప్రారంభించనున్నట్లు, ఆగస్టు నుంచి నాగేశ్వరరావుగారి చిత్రాన్ని స్టార్ట్ చెయ్యనున్నట్లు సునీల్ చెప్పారు.

నవలా చిత్రానికి దర్శకుడు నిర్ణయం కాలేదని, అక్కినేనిగారి చిత్రానికి దాసరిగారు దర్శకత్వం నిర్వహించగలరని, చవుదరి అన్నారు.

హైద్రాబాదులో చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందడం తథ్యమని, రాజధానీ నగరంలో స్థిరపడడానికి తను సుముఖంగా వున్నానని రవిశంకర్ అధినేత వెల్లడించారు.

"బంగారక్క" చిత్ర నిర్మాణానికి సారథీ స్టుడియోస్ యాజమాన్యంవారు ఎంతగానో సహకరించినందుకు, పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెల్పుకుంటున్నారు.

అక్కినేనిగారితో చిత్రం నిర్మించాలన్న తలంపు ఏర్పడి నాలుగేండ్లు అయిందని, ఆ కోరిక యిప్పటికి నెరవేరిందని సునీల్ చెప్పారు.

మనకున్న మంచి నిర్మాతల్లో సునీల్ ఒకరన్నది యీ విలేఖరి అభిప్రాయం. — **శ్రీనివాస్**

బాతాఖానీ

పి. ఏ. పి. అవుట్‌డోర్ యూనిట్ పని చేస్తూంటే కాస్సేపు చూశా, "చిన్న బడ్జెట్ చిత్రాలకి బెజవాడ లాంటి వూళ్ళో ఓ పెద్ద నిర్మాతో, ఫిలిం ఛాంబర్ వాళ్ళో ఒక అవుట్‌డోరు యూనిట్ పెట్టుకుంటే బాగుంటుంది అనిపించింది. పి ఏ. పి. వాళ్లకైతే సొంత యూనిట్ వుందికనుక చాలా కలసిరావచ్చును. ప్రత్యగాత్మ హడావుడి లేకుండా తనకేం గవాలో దాన్ని "కామ్‌గా" ఆర్టిస్టులచేత చేయించుకుంటూ వుంటే – పత్రికలవాళ్ళల్లో వున్న యిద్దరు యువ పత్రికా రచయితలూ, వర్ధమాన తార 'ప్రభ' సుదీర్ఘమైన యిష్టాగోష్ఠుల కార్యక్రమంలో పడిపోడం చూశాను. 'ప్రభ' కలుపుగోరుగా, చురుకుగా, మధ్య మధ్య కూనిరాగాలు తీసేస్తూ కొన్నిసార్లు జవాబులు, మరికొన్నిసార్లు ప్రశ్నలుకూడా విసురుతూ వుంటే – ఈమధ్య తెలుగు తెరకి కొత్తగా వచ్చి రాణిస్తున్న నలుగురు వర్ధమాన నటీమణులు నాకు తట్టారు... దూరంగా క్రిష్ణ తీరాన ఆ వుదయం షూటింగ్‌లో పాల్గొన్న లాంచి రెస్టు తీసుకుంటూవుంటే, నాకు కాంచన, జమున, ఫేడవుట్ అవటం, వాణిశ్రీ చాలా చిత్రాలయిపోయి అలసిపోడం – జయప్రద, జయచిత్ర, ప్రభ, జయసుధలు రావటం వాళ్లకి చిత్రాలు చాలా వుండటం యివన్నీ అనిపించాయి –

వాళ్ళు అడిగారు కాబోలు – 'ప్రభ' అంటోంది "నాకు అన్ని పాత్రలు నచ్చుతాయి ఫలానిది మాత్రం నచ్చిందీ? అని ఎలా చెప్పనండీ" అంటోంది "టైప్‌డ్ రోల్సు"లో రాణించాలన్న తాపత్రయం లేదన్నమాట ప్రభకి అనుకున్నాను గ్లామర్‌కి జయప్రద, అప్పీలుకి జయసుధ అయితే హిస్ట్రియోనిక్స్‌కి ప్రభ; కథలో "టిపికల్ రోల్" వుంటే, జయచిత్రా రాణిస్తున్నారేమో ననుకున్నాను – జయసుధని కూడా ఆమధ్య చూడటం తటస్థించింది యిలాగే మరో సందర్భంలో, ప్రభకి గ్లామర్ సైడ్ కాన్‌సెన్‌ట్రేట్ చేసే అవసరముంది – సుధకి 'హిస్ట్రియోనిక్స్' సైడు యింప్రూవ్ చేయాల్సిన అవసరం వుంది – ప్రభ యీ చిత్రంలో 'కోడలిగా' తన పాత్రను "ఫ్రీగా" చాలా జాగ్రత్తగా నిభాయిస్తుందనిపించింది. ఈమధ్య "హెవీ అండ్ లైట్ రోల్సు రెండూ చేస్తున్నదికదా . ఈమె నటనలో "యిమేజ్" పెంపొందే అవకాశాలున్నాయి

ఆనాడు కాకరాల మీద తీసిన ఓ షాట్ చూసి తిరిగి వస్తున్నప్పుడు – కాట్రగడ్డ నరసయ్య ఒకటే చర్చ – మన సినిమాలు "వస్తువు" మీద, నూతన సామాజిక ధోరణులమీద ఎక్కువ పట్టుదల చూపించాలి అవి. పత్రికలు కూడా "సినీ ట్రెండ్సు" మీద కాన్‌సెంట్రేట్ చేయాలంటారాయన–నిజమే "వైయక్తికమైన" కోణాన్ని [హీరో ఏంగిల్‌ని] కాస్త వదిలి "వస్తువు – దాన్ని చూపెట్టడం"లో రాగల చైతన్యంమీద సినీ పండిట్స్, సినీ జర్నలిస్టులు తమ దృష్టిని కేంద్రీకరించడమూ మంచిదే. సో! నవయుగ ద్వారా "అత్తవారిల్లు" నవంబర్‌లో విడుదలవుతుందిట – అదీ అసలు ఆనాటి "న్యూస్".

—[వి రాజీ]

సీరియల్

డాక్టర్ వనిత

గంటి వెంకటరమణ

(గత సంచిక తరువాయి)

'యామినీ నీకు పెళ్లివారు చూపులకు వస్తున్నారు. అమ్మగారితో చెప్పి యీ వంకీ వడ్డాణం యివన్నీ తీసేసి రెండు జడలు వోణీ వేసుకురామ్మా' అన్నాడు వేణుగోపాల్.

యామిని కొద్దిగా సిగ్గుతో కొద్ది చిరాకుతో అంది· 'ఫో! నాన్నా... నేను రోజూ వేసుకునే యీ బట్టలకన్నా పరికిణీ వోణీ బాగుంటాయేమిటి? నాకు జడగంటలూ, నాగరం యివన్నీ యిష్టమనే కదా నువ్వు చేయించింది.'

వేణుగోపాల్ నవ్వి 'యివన్నీ మన యింట్లో ఈ అమ్మకి యిష్టమైనవి ఈ నాన్న చేయించి అమ్మ ముద్దు చెల్లించి తను మురిసిపోయేందుకు. కానీ నిన్ను చూసేందుకు వచ్చే పెళ్లికొడుకు పెద్ద డాక్టరమ్మా అతనికి నచ్చుతాయో లేదో అతను యిన్నాళ్ళూ బొంబాయిలో వుండి చదువుకున్నాడు' అన్నాడు

యామిని నిర్లక్ష్యంగా అంది 'నా జడగంటలే నచ్చని అతనికి నేనేం నచ్చుతాను నాన్నా నాకీ పెళ్లి వొద్దు నేను చేసుకోను. నీదగ్గరే వుంటాను'

'ఛ! అలా అనకూడదు తల్లీ. అతను రేపో, మాపో లండన్ వెడతాడుట నువ్వూ అతనితోబాటు లండన్ వెళ్లి ఝామ్మని తిరిగిరావచ్చు వచ్చేప్పుడు ఈ నాన్నకోసం లండన్ నుంచి పైపు తీసుకు రావడం మరిచిపోవద్దు' వేణుగోపాల్ కూతురు తల నిమురుతూ వుండిపోయాడు

'వుహూఁ నేను లండన్ వెళ్లను నాన్నా నాకు వొద్దు ఈ పెళ్లి.. మన వూర్లో బావ... చంద్రం బావా అత్తయ్యా ఎప్పుడూ వస్తూంటారు వాళ్ళనెందుకు రావద్దన్నావు? బావ బియ్యే చదివాడు కదా అన్ని పొలాలూ అన్ని తోటలూ, ఎన్ని ఎడ్లూ గేదెలూ బావకి అక్కడుంటే ఎంత బాగుంటుందీ . అత్తయ్యకు కూడా నేనిలా జడ వేసుకోవడం యిష్టమే నాన్నా' యామినికి తండ్రి దగ్గర ఎంత చనువో, మాటలు మనసులో దాచుకోకుండా చెప్పేయడంలోనే తెలుస్తుంది.

వేణుగోపాల్ కళ్ళు క్షణంలో ఎర్రబడ్డాయ్. అతను లేచి నిలుచుని 'నువ్వెళ్ళి యీ బట్టలు మార్చుకుని నేను చెప్పినట్లు చేసి రా' అని వెళ్లిపోయాడు కటువుగా

ఆ సాయంత్రం పెళ్లికొడుకులో అతనికి సంబంధించిన నలుగురైదుగురు వ్యక్తులూ దిగారు ఆడవాళ్ళు క్రిందినించి పైదాకా యామినిని పరీక్ష చేసి 'పిల్ల బాగుందిరా అన్నయ్యా' అన్నారు చెవిలో గుస గుస లాడుతున్నట్లు అతను ఆమెవైపు చూసి పెళ్లిచూపుల తంతు పూర్తయాక బయటపడ్డాడు వేణుగోపాల్ అడిగిన ప్రశ్నకి మామూలు ధోరణిలో 'యింటికి వెళ్లాక రాస్తాం ఏ సంగతీ' అన్నారు.

పెళ్లికొడుకుని చూసినప్పటినుంచీ వేణుగోపాల్ మనసు పురివిప్పి నాట్యం చేస్తోంది. అతనికేం .. ఎర్రగా అందంగా వున్నాడు ఆరడుగులున్న అతను యిప్పుడే దొరలా వున్నాడు. తను యిచ్చే కట్నంతో లండన్ వెళ్లివస్తే సీమ 'దొరబాబు'లా వుంటాడు అనుకుని తెగమురిసిపోతున్నాడు అతనికీ విషయం అందరికీ చెప్పాలని వుంది. కానీ అతనికి సంబంధించిన 'ఆమె' లేదు అందుకే ఆ క్షణంలో తీరనిలోటు కనిపించి అతన్ని బాధించసాగింది

యామిని మూతి ముడుచుకుని డ్రాయింగ్ రూమ్‌లో కూర్చుంది ఆమె ఒళ్లో డబ్బా వుంది దాన్నిండా చింతగింజలు వున్నాయి. అవి ఆమె చిరాకుగా కదిలినప్పుడల్లా గలగలమంటున్నాయి యామినికి యిప్పుడు పదహారేళ్లు ఆమెకు ఖచ్చితంగా చెప్పేయాలన్న దృఢమైన నిశ్చయమైతే వుందిగానీ సపోర్ట్ లేనందువల్ల దిక్కులు చూస్తోంది.

ఇంత ప్రేమగా చూసే తండ్రీ యీ ఒక్క విషయంలో కనీసం 'అమ్మా నీ కిష్టమేనా' అని కూడా అడగకుండా నిమిషాలమీద యీ తతంగం పూర్తిచేస్తున్నాడు తనూ నిర్భయంగా కళ్ళెత్తి చూసింది ఏనుగులా అంతెత్తున్నాడు . పండు కోతిలా వున్నాడు ఏం బాగున్నాడు ఎర్రగా, ఎత్తుగా పళ్ళు యికిలిస్తూ.. ఎండాకాలం కనుక ఓ మామిడిపండు చేతిలో పెడితే . సరిగ్గా

జరిగిన కథ 2: తల్లిని చూడ్డానికి ఢిల్లీ నుంచి హైదరాబాద్ వచ్చిన డాక్టర్ వనితకి రైల్లో తారసపడ్డ ఎమ్. కె. గాంధీ తన అందంతో ఆమె హృదయంలో తిష్ట వేస్తాడు. తనను ఎంతో ప్రేమగా చూచే మేనమామ భార్య శ్రీదేవి భర్తృ పరిత్యక్త ఆయిన తన తల్లిపట్ల నిర్దాక్షిణ్యంగా వుండటం బాధిస్తుంది వనితని శ్రీదేవి నరహరిల రెండో కొడుకు గోకుల్ ఇంజనీర్. తనను పెళ్లాడమని గోకుల్ అనటంతో గాంధీ గుర్తుకొచ్చి ఎటూ నిర్ణయించుకోలేకపోతోంది వనిత.



...పోయేది...కోపంగా అనుకుంటున్నదల్లా ఆ ఊహ రాగానే కిసుక్కున నవ్వేసింది

'ఎందుకమ్మా నవ్వుతున్నావు ?' అంటూ వచ్చాడు వేణుగోపాల్ తండ్రి తిట్టిపోస్తాడన్న భయం ఏ కోశానాలేదు యామినికి చేతిలో ఎంతగింజల డబ్బా కిందపెట్టి ఛెంగున లేచి నిలుచుని 'కోపం తెచ్చుకోవుకదా' అంది

'ఉహుఁ' వేణుగోపాల్ కూతురివైపు నవ్వుతూ చూశాడు యామిని అంది 'మరేంలేదు నాన్నా! నువ్వు దొరలా వున్నాడని మురిసిపోతున్నావే అతను పందుకోతిలా వున్నాడు ' అంది

వేణుగోపాల్ నివ్వెరపోయాడు తల్లి లేదని అతి గారాబంచేసి ఆడపిల్లకి ఎంత అనర్థం

డాక్టర్ వనిత

తెచ్చిపెట్టాడు ఆ పిల్ల యిప్పుడు ఏకు మేకై కూర్చుంది ఇప్పుడెలా దారి ? అంతలోనే గంభీరంగా మారిపోయి 'వూఁ ఫరవాలేదు నువ్వు పేర్లు పెట్టేంత పెద్దదానవయ్యావన్నమాట ' అన్నాడు. ఆ తరువాత అతను యామినికి మాట్లాడే అవకాశం యివ్వలేదు

మూడు వారాలు జరిగాయి పెళ్లికొడుక్కి పెళ్లికూతురు మనస్ఫూర్తిగా నచ్చింది మూడు రోజుల పెళ్లి పెళ్లివారందరికీ ఆడ పెళ్లివారు బట్టలు పెట్టాలి. లాంఛనాలు యథావిధిగా జరిపించాలి పెళ్లికూతురి తండ్రి యిచ్చే కట్నం మాత్రం ముందుగానే యిచ్చేయాలి

ఈ షరతులన్నీ ఎంతో సులభంగా అంగీకరించాడు వేణుగోపాల్ చాలా పెద్దయెత్తున ఏర్పాట్లు చేయించాడు. యామిని వీధి వాకిట్లో ఎదురుచూస్తూ పోస్టుమాన్ ఏదైనా ఉత్తరం తెస్తాడేమో అనుకునేది అసలా వీధికి పోస్ట్‌మాన్ లేనట్లు ఎన్నడూ కనిపించిన పాపాన పోలేదు

ఎప్పుడూ చూడని పోస్ట్‌మాన్‌కోసం యామిని పడిగాపులు గాచింది కానీ ఆమె నిరీక్షణకి ఫలితం లేకపోయింది యామిని తెచ్చిపెట్టుకున్న సిగ్గుతో పందిట్లో తల వాల్చి కూర్చుంది ఎక్కడో అంతరాంతరాళాల్లో అత్తయ్యా బావా రాకూడదా ? అని ఆక్రోశిస్తోంది పెళ్లి కార్యక్రమం నిర్విఘ్నంగా సాగిపోయింది

తండ్రి స్నేహితుడూ అతని భార్యా కన్యాదానం

చేశారు. కొడుకు నరసింహస్వామికి యింకా పెళ్లి కాలేదు. అతను పై పనులతో క్షణం తీరికలేకుండా వున్నాడు. సాయంత్రం బంతులాటకి 'రాన'ని పెళ్లికొడుకు విసుక్కున్నాడు. అమ్మలక్కలందరూ తెగ బతిమాలి అతన్ని లాలించి తీసుకువచ్చేసరికి తాతలు దిగివచ్చారు.

పసుపు నలుగులు 'నాన్సెన్స్' అంటూ గొడవ చేశాడు. అతను చీటికీమాటికీ చిర్రుబుర్రు మంటూంటే యామినికి గుండెలనిండా గుబులుగా వుంది 'ఇదెక్కడి మనిషి బాబోయ్' అనుకుంటోంది మధ్య మధ్య

మగ పెళ్లివారితో మూడునిద్రలకి వెళ్లేందుకు స్నేహితుడి కూతురే వీలు చేసుకుంది.

ఎక్కడో తెనాలి దగ్గర పల్లెటూర్లో జరిగాయి మిగిలిన వేడుకలు.

మంచంమీద తెల్లటి పక్కపరిచి గుభాళించే సెంటు రాశారు. అగరొత్తులు కట్టలు కట్టలు వెలిగించినట్లే పొగతో నిండిపోయింది గది. పెరట్లో పూసిన మల్లెమొగ్గలన్నీ దండలమాదిరి వ్రేలాడ దీస్తూంటే అవి యిప్పుడు పువ్వులయాయి. గంధం వాసన ఘుప్పుమంటోంది.

అతను మంచానికి మెత్తటి తలగడా ఆన్చి దానిమీద దర్జాగా చేతులుంచి కూర్చున్నాడు. యామిని ముత్తైదువలు తోస్తే గది గుమ్మం దగ్గర ఆగిపోయింది. బయట గడియవేసి నవ్వుతున్న శబ్దం వినిపిస్తోంది. యామిని తల వొంచుకుని నిలుచుంది. అతను మంచందిగి వచ్చాడు. ఆమె మనసులో దిగులు. అతను యింతవరకూ చేస్తున్న ఆర్భాటానికి గుండెలు లయ తప్పుతున్నాయి. ఆమె దగ్గరికివచ్చి రెండు చేతుల్తో లేవనెత్తి మంచంమీద జాగ్రత్తగా వదిలేసి 'నేను రాక్షసుణ్ణికాను యామినీ! కానీ నాకీ పబ్లిసిటీ నచ్చదు. ఇద్దర్ని దంపతులుగా చేసి వాళ్ళని హనీమూన్ పేరుతో వేరే వూరు పంపడం నాగరికత. యివన్నీ పల్లెటూరు గబ్బిలాలు చేసే తంతు.'

యామిని ఆశ్చర్యంతో కళ్ళప్పగించి చూడ సాగింది. నిన్న మొన్నటి హైస్కూల్ చదువులన్నీ యీ పల్లెటూర్లో వుండే చదువుకున్న మిష్టర్ రావ్ యిప్పుడే విదేశాలనుంచి దిగివచ్చినట్లు మాట్లాడుతూంటే తెల్లబోయింది. అతను యింకా చెప్పసాగాడు. 'నాకు చాలా పెద్ద చదువులు చదువుకున్న పిల్లను చేసుకోవాలని వుండేది మీ నాన్న నన్ను లండన్ పంపిస్తానన్నాడు తప్పనిసరిగా నిన్ను చేసుకోవాలనుకున్నాను. పెళ్లి చూపులకి వచ్చినప్పుడు నిన్ను చూసి ఫరవాలేదు నేను నష్టపోలేదని తృప్తి పడ్డాను.'

యామిని అతనివైపు చూసింది

'నీ పేరు బాగుంది. నువ్వింకా బాగున్నావు. కొలిమిలో పెట్టనిదే బంగారానికి కూడా తేజస్సు రాదు. నిన్ను చదివిస్తాను. నాతో లండన్ తీసుకు వెడతాను.'

అప్రయత్నంగా తల పట్టుకుంది యామిని. ఆమెకి చదువు పేరు ఎత్తగానే అంతవరకూ వున్న శ్రద్ధా పక్కులు ఒక్కసారిగా మటుమాయం అయి పోయాయి. కళ్ళమీదకి నిద్ర ముంచుకు వస్తున్నట్టు ఒకటే ఆవులింతలు. ఆమె నిద్రకి జోగుతూంటే అతను చెప్పడం ఆపేసి క్షణం వింతగా చూశాడు.

'నాకు నిద్ర వస్తోంది.'

'పడుకో' అతమా ఆమె పక్కనే చోటు చేసుకున్నాడు.

తెల్లవారింది. యామిని బిడియపడుతూ స్నేహితుల కూతురితో వంటయింట్లోకి వెళ్లింది. సత్యనారాయణ వ్రతం అన్నారు. అతను చిందులు తొక్కడం ప్రారంభించాడు. 'ఇప్పటికి మూడు నాలుగు రోజుల్నుంచి మీరు ఆడిన ఆటల్లా ఆడాను. ఇక నేను మీరు చెప్పింది చేయను ఆ బ్రాహ్మడెవడో వస్తాడు గంటలతరబడి చెప్పిందే చెబుతాడు నాకు ఒళ్ళుమంట.'

'తప్పురా దేవుడి గురించి అలా మాట్లాడ కూడదు' తల్లి అంది.

'మీరు చేసేవి బాగుంటాయి నేనేదో అనరానిది అంటున్నట్లు ఉపన్యాసాలు పైగా, నేను పీటలమీద కూర్చోనుగాక కూర్చోను.'

'నా మాట విను యీ ఒక్కసారి. నిన్నింక బాధ పెట్టం.'

ఎంతో బతిమాలగా చివరకి అతికష్టంమీద వొప్పుకున్నాడు. ఇదంతా చిత్రంగా వుంది యామినికి. భర్త చేసిన యే పనీ ఆమెకి నచ్చడం లేదు. ఇంత పాపభీతీ దైవచింతనా లేని మనిషి హిందువుల్లో వుంటారా అనుకుంటోంది. ఆ వయసును మించిన ఆలోచనలు చేరుకుంటున్నాయి ఆమెలో.

ప్రగతికి మూలం
క్రమశిక్షణ

సత్యనారాయణ వ్రతం అయింది. ఆ వెంట విందు భోజనాలు అయాయి. ఆ సాయంత్రం ఆవిడ పూలజడ కుడుతోంది. రావు దూరంగా మెడికల్ జర్నల్ తిరగేస్తూ భార్యవైపు అతి ప్రేమగా చూపుల్ని పంపుతున్నాడు.

ఆ తిక్క లేకపోతే మంచివాడే పాపం అనుకుంటోంది యామిని. సిగ్గుగా, భయంగా చిన్నగా నవ్వి అతనివైపు వుండీ వుండీ చూపులు కలుపుతోంది. జడ కుట్టడం పూర్తిచేసి జడకి నాగరం సరిచూసి తృప్తిపడింది అత్తగారు. తన కోడలికి దిష్టిగానీ తగులుతుందేమో అనుకుందేమో మెటికలు విరిచి 'మా తల్లి బంగారుబొమ్మలా వుంది' అంది మెచ్చుకోలుగా యామిని అక్కడే కూర్చుని చేతులకి పండిన గోరింటాకునీ కాళ్ళకున్న పారాణినీ మార్చి మార్చి చూసుకుంటోంది. ఆవిడ దువ్వెనకివున్న చిక్కుతీసి వేలికి చుట్టుకుని 'యివాళ మీ అత్తగారింటికి వెళ్లి మూడురోజులుండి రావాలిరా భగవాన్!' అంది

అతనామెవైపు చురుగ్గా చూశాడు

'సాయంత్రానికి వచ్చేస్తానని కబురుపెట్టింది అక్క. అక్క నీకు తోడుగావుంటే బిడియం దేనికిరా.'

'నేను వెళ్లను.'

'ఈ మూడురోజులూ మనం వెళ్లాలి. మూడు రోజులు కాకపోయినా ఒక్కరోజు చాలు. వెళ్లడం మాత్రం తప్పదు '

'నువ్వెళ్ళు.'

'అవ్వ!' ఆవిడ బుగ్గలు నొక్కుకుంది అతనితో యింక వాదనకి దిగకుండా భర్త వున్న గదివైపు వెళ్లింది. ఆయన చెవులప్పగించినట్లు కళ్లు తెరిచే వున్నాడు. భార్య గదిలోకి వచ్చి నోరు విప్పకుండానే 'విన్నాను విన్నాను అన్నీ విన్నాను. ఇంక నువ్వు చెప్పనవసరంలేదు. వాడు యిప్పుడే యీ శాకాహారం తిళ్లు తింటూ యిలా వున్నాడు రేపు ఆ లండనో గిండనో వెడితే యిక ఘన చేతికి అందినట్లే నయమే పెళ్లి చేసుకున్నాడు' అన్నారు

ఆమె ఫిర్యాదుకి జవాబు రానందుకు యింకా అక్కడే నిలుచుంది

'భగవాన్!' ఆయన కేకకి యామిని అదిరి పడింది.

మెడికల్ జర్నల్ విసురుగా నేలమీద కొట్టి 'వస్తున్నా' అని జవాబిచ్చాడు భగవన్నారాయణరావు.

తండ్రి గది తండ్రి గుమ్మం దగ్గర నిలుచున్నాడు. ఆయన శాసిస్తున్నట్లు అన్నారు. 'ఇవాళ రాత్రి యామినితో వెడుతున్నావు ఈ రాత్రి రైల్లో గడుస్తుంది రెపు వాళ్లింట్లో వుంటావు ఎల్లుండి సాయంత్రానికి నువ్వనుకున్నట్లు బొంబాయి వెళ్లిపోతున్నావు యిన్నాళ్లూ నువ్వు అన్నపూర్ణమ్మగారికి పేయింగ్ గెస్ట్‌వి ఆవిడ కొత్తకోడలితో వస్తే గెంటేయదనే నాకు నమ్మకం అందుకే అమ్మాయికికూడా టికెట్ రిజర్వేషన్ చేయించాను ఆయన అంటే మావగారు టికెట్లు యిస్తారు నీక్కావలసిన సామానేదో మీ అమ్మ చూసియిస్తుంది. కనుక నువ్వేమీ వర్రీ అవనవసరంలేదు.'

ఆ తరువాత ఆయన మాట్లాడలేదు ఆరాధ్యుల భగవన్నారాయణరావు తనలో తనే శాపనార్థాలు పెట్టుకున్నాడు. వెధవ మనుషులు అనుకున్నాడు ఇంకా కొన్నాళ్ళు, అన్నపూర్ణమ్మగారు పెట్టే తిండి తింటూ హాయిగా స్వేచ్ఛగా వుండనీయకుండా యీ మెడకు తగిలిన గుదిబండని తెంచుకోలేక పళ్లు పటపటలాడిస్తూ బయటికి వచ్చేశాడు

యామిని తలయెత్తి అతనివైపు చూసింది ఇప్పుడు అతని కళ్ళల్లో యింతక్రితం కురిపించిన ప్రేమఝల్లు లేదు అగ్నివర్షం కురుస్తోంది.

'నువ్విలా నాతో గంగిరెద్దులా వస్తే తీసుకెళ్లేదిలేదు స్టేషన్‌లోనే దింపేస్తాను. ఇంకా పెట్టుకోకపోయావ్ బుట్టెడు పువ్వులూ.'

యామిని నిర్ఘాంతపోయింది మొదట అతను ఏమంటున్నాడో ఎవరినో అర్థంకాలేదు. రెండవ నిమిషంలో అర్థం అయి కాళ్ళల్లోంచి వొణుకు పుట్టడం ప్రారంభించింది అత్తవారింటి కాపురం కత్తులమీద నడకగా వుంటుందేమో అనుకోడం విన్నది యిప్పుడు తెలుస్తోంది.

ఆమె నెమ్మదిగా లేచి అత్తగారున్న స్టోర్ రూం వైపు వెళ్లింది. ఆవిడ సామాను సర్దుతూ సణుగుతోంది ఆ సణిగేది ఎవర్నో తెలుస్తూనే వుంది వెధవ వుద్ధరించి తలకి కొరివి పెడతాడు

ముద్దు ముద్దు ముద్దంటే చేదా?

మన వెండితెర మీద పడగ్గదుల దగ్గర్నించి ప్రసూతి మందిరాల రహస్యాలదాకా రంగుల్లో చూపెట్టేస్తున్నారుకదా? వీటన్నింటినీ మించిన వాస్తవికత అదే నాలుగు పెదాలు కలుసుకోడం — అదే "ముద్దు" దీన్ని ఎందుకు వెండితెర మీద చూపెట్టకూడదూ? అన్న ఆదుర్దాని సినీ పండిట్స్ చాలా రోజులుగా కనబర్చుతున్నారు. పొలిటికల్ పండిట్స్ "పార్లమెంట్ ఫ్లోర్" మీద కూడా దీన్ని తెరపై చూపెట్టాలా? వద్దా అన్న అంశంమీద బుర్రలు బ్రద్దలుకొట్టుకున్నారు.

ఆడదాని శీలం మంటగల్సిపోతుందేమో దాన్ని కాపాడుకోడంకోసం యీ '**ముచ్చట**' కాస్త తెరమీదకి రాకుండా కాపాడుతున్నారేమోననుకుందికీ వీలులేదు — ఎందుకంటే యీ సృష్టిలో కేవలం "మనిషి" మాత్రమే స్త్రీజాతి పట్ల చేయగల ఘోరాతి ఘోరమైన హింసాత్మక అకృత్యం అదే 'మానభంగం' అనగా "రేప్"ను ఎంతో 'గ్లోరిఫై' చేసి మాగ్నిఫై చేసి చూపెడుతున్నారుకదా? మరి యీ ముద్దు చూపెడితేనేనా? మన సంస్కృతికి అపఖ్యాతి, కళంకం ఏర్పడిపోతాయి? అన్న ప్రశ్న ఎదురౌతుంది అని అంటున్నారు కొందరు మేధావులు. కాని దీనిమీద నాకు గల అభిప్రాయాలున్నాయి ఇవన్నీ ప్రక్కకిపెట్టి కూడా నేను 'ముద్దు' తెరమీద పెట్టవద్దనే సామాన్యుల జాబితాలోనే చేరిపోతాను. దానికి కారణాలున్నాయి. అవి చెప్పడానికి ముందు మన తెరమీద నున్న కథానాయకులకు యువతరంలో గల పలుకుబడిని చూద్దాం! ఈ కథానాయకులు వీరపూజ లందుకుంటున్న ఉద్దండ పిండాలు.

సినిమాలు చూస్తూంటాం మనం, మన కుర్రాళ్ళు — అమ్మాయిలూ అందరం — అందులో పాత్రలకు గల పేర్లెన్నో వుంటాయి. కమల, శేఖర్ లాంటివి ఏవో వుంటాయికాని యింటికొచ్చి అయిదేళ్ల పసికూన మొదలు అరవైయేండ్ల అవ్వ దాకా కథ ఎట్లా చెపుతున్నారు? ... వాణిశ్రీ, ఎన్. టి. ఆర్. ప్రేమించుకున్నారు .. విలన్ సత్యన్నారాయణ మధ్యకొచ్చాడూ అనో,ఎన్. టి. ఆర్. మంజుల తోటలో పాడుకుంటున్నారూ అప్పుడేమో అల్లురామలింగయ్య చూసి .. అనో చెప్తారు అంటే మన సినిమాతారలు తెరమీద కూడా వాళ్ల అసలు పేర్లతోనే జనానికి అలవాటైపోయారు. మన సమాజంలో యీ నటీనటుల వ్యక్తిగత జీవిత విశేషాలమీద అపారమైన ఆసక్తి వుంది. వందలాది అభిమాన సంఘాలున్నాయి. వీళ్ళ "లవ్" చేయడానికి "రేప్" చేయటానికి "స్టంటు" చేయడానికి 'డ్రెస్' చేసుకోడానికి చివరికి కాలక్షేపానికి కూడా "ట్రెండ్సు" అంటే "ధోరణులు" "సెట్" చేసి పెడుతున్నారు.

అంటే సినీతార, సినీతారడు తెరమీద గాఢాలింగనం చేసుకుంటున్న దృశ్యంలో ప్రేక్షకుడు— వాళ్లిద్దరిలో, "సదరు పాత్రలను" వాటి ప్రేమ పారవశ్యం కాదన్నమాట — చూస్తూంట ఆ సమయంలోకూడా ఆ పాత్రధారులనే ... చూస్తున్నా డన్నమాట! చివరికి మన మిమిక్రీ కళాకారులు, యీ నటీనటుల ప్రేమధోరణుల "అనాలిసిస్" కూడా చేసేశారు.

ఇందుచేత ఒక పరాయి అమ్మాడు, పరాయి అబ్బాయి కలసి పార్కులో పాడుకోడం— మాట్లాడుకోడం, స్కూటర్ల మీద "వాకేసు"కుని తిరగటం — ఛాన్స్ దొరికినచో "ఆలింగనము" చేసుకొనడం — లాంటివి సినిమాల ప్రభావంచేతనే ప్రాచుర్యాన్ని పొందుతున్నాయి అన్నది నిర్వివాదాంశం కాగా అంతంత హీరోలు పరాయి స్త్రీలను వివిధ శృంగార భంగిమల్లో తాకుతుండగా — తాకి ఘనత పొందుచుండగా మనమేల చేయరాదు? అందులో తప్పేన్నదా? అన్న ధోరణే "యువతరం"లో ప్రబలుతున్న దశలో యీ డైరక్టు "ముద్దు" [యిన్‌డైరక్టు ముద్దులు వాటి రీతులు మన దేశవాళీ బయస్కోపులు అనే అంశంమీద ఓపిక వుంటే "ట్రిటయిజు" లాంటిది రాయొచ్చును.] పెట్టేస్తే — పరాయివాళ్లైన హీరో 'ఎక్సు' హీరోయిన్ "వై" లిద్దరూ తెరమీద ఘాటైన ముద్దు పెట్టేసుకుని, అద్భుతంగా పాత్రలో జీవించారు అన్న "క్రెడిట్" "సోషల్ స్టేటస్" కొట్టేస్తూంటే పరాయివాళ్ళుగా వుంటూ కో ఎడ్యుకేషన్ రంగంలో తిరుగాడే పడుచుపిల్లలు కూడా, ఏఎన్నార్ ముద్దు ఎన్‌టీయార్ ముద్దూ ప్రాక్టీసు చేసేస్తారేమోనని భయం!

అందుకే "కళ్లు"తో — "ఒళ్లు"తో కాదు - కేవలం కనులు కనులు కలిసే ప్రేమను తెరమీద ప్రదర్శించడం మన వేడి దేశంలో సమాజ శ్రేయస్సు దృష్ట్యా మంచిదని ఓ వెర్రిఆశ! అందుకే తెరమీద ముద్దు అంటే చేదు అది యిప్పట్లో కావాలనే వుద్దేశం లేదు [వీరాజీ]

యిప్పుడే యిలా వున్నాడు. రేపు ఏమైపోతాడో.. యిలా సాగుతోంది ఆవిడ ధోరణి,

'అత్తయ్యా' **యామిని** గుమ్మంలో నిలుచుని పిలిచింది ఆవిడకి వినిపించలేదు మరోసారి పిలవ గానే 'నువ్వామ్మా రా...' అంది ప్రేమగా.

'అత్తయ్యా!' యామిని ఆపై మాట్లాడ లేనిదానిలా గోళ్ళు చూసుకుంటూండిపోయింది

'చెప్పమ్మా!' అంది అత్తగారు దగ్గరకు వచ్చి ప్రేమగా చేయి వేసి. ఆమె భుజం పట్టుకుని తనవైపు తిప్పుకుంది.

యామిని కళ్ళల్లో నీళ్ళు చేరుకున్నాయి.

'ఏడవకు. ఏం ఏమైనా అన్నాడా నిన్ను. నేను చూస్తాను వాడి సంగతి నువ్వేమీ పట్టించు కోకు. కొత్త కోడలివి. కంట తడిపెట్టకూడదు మరి' అంది బుజ్జగింపుగా.

యామిని అతినెమ్మదిగా అంది . 'ఈ జడా... యీ పూలతో... నన్ను తనతో రావద్దన్నారు'

డాక్టర్ వనిత

ఆవిడ చేతులు తీసేసింది అప్రయత్నంగా ఆ జడ కుట్టి యింకా గంట కాలేదు ఆమె చేతులు యమిని జడ బిగించి చెమ్మకాయలా వేసినందుకే వ్రేళ్ల కొంకళ్ళుపోయి నొప్పిపుట్టేట్లు చేశాయి ఇప్పుడు జడ పీకేయమంటాడా. అంతలోనే ఆమెకి యామిని పరిస్థితి అర్థం అయింది. 'నువ్వే పీకేసుకో తల్లీ! నావల్లకాదు.' అంది.

'మీరు ఏమీ అనుకోరుకదా!' యామిని యీ మాట ఎలా అనాలా అనుకుంటోంది.

'ఏమీ అనుకోను నువ్వెళ్లు' అంది ఆవిడ అంతా తెలిసిపోయినట్టు.

యామిని ఒదులుగా అద్దంముందు నిలుచుని అతను చెప్పినట్లే జడ అల్లుకుంది. కళ్ళకున్న కాటుకనంతా కడిగేసుకుని మొహానికి పౌడర్ అద్దుకుని నుదుట చిన్నగా తిలకం పెట్టుకుంది.

చీర నేలని తాకేట్టు కట్టుకుంది. భుజంమీంచి కొంగు తీసేసి అత్తమామల గదిలోకి వచ్చింది అత్తమామలు ఆశ్చర్యపోలేదు. మరబొమ్మని చూసినట్లు చూసి వూరుకున్నారు

వాళ్లకి నమస్కారంచేసి గుర్రపుబండీ ఎక్కింది యామిని ఆమె స్నేహితురాలు ఒంటెద్దు బండిలో సామానుతో వెనుక వస్తోంది. తెనాలి దాటుతూంటే ఆమె భర్తను గురించి రకరకాలుగా ఆలోచిస్తోంది. అతని అభిరుచులకోసం, సభ్యతకోసం, నాగరికత పేరుతో అతను చెప్పినట్లు చేస్తే మంచివాడే తను యింతవరకూ భరించ గలదు రేపు ఆమె ఆలోచించడం మానేసింది. అతనామెను పొదివిపట్టుకుని వదిలేశాడు. అతను సూట్‌లో వున్నాడు అతని అణువణువూ అహం అనే రక్తాన్ని ప్రసరింపచేస్తోంది ఆమె అతని శరీరాన్నీ ఆతని ఆలోచనల్నీ సింహావలోకనం చేసుకుంటోంది

[ఇంకా వుంది]


వేయని నాటక రంగముపైన వ్రాయని నాటకమాడుతున్నాము
సూత్రధారికి పాత్రధారికి భేదం తెలియక తిరుగుతున్నాము.
K.బాలచందర్
ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
తూర్పు పడమర
నిర్మాత:
కె.రాఘవ
స్క్రీన్‌ప్లే-మాటలు-దర్శకత్వం:
దాసరి నారాయణరావు
సంగీతం:
రమేష్‌నాయుడు
పాటలు:
డా॥సి.నారాయణరెడ్డి
కెమెరా
కె.యస్.మణి
ఎడిటింగ్
బాబు
THARAKARAMA

ఇటు నుండి అటూ, అటు నుండి ఇటూ పరిగెత్తుతున్నారు.


ఇంకో ఐదునిమిషాలు తర్వాత డాక్టర్ మెహతా స్టేజినెక్కి మైక్ నందుకున్నాడు. స్పీకర్ చప్పుడు అవగానే గుస గుసల శబ్దం ఆరిపోయిన పొంగులా అదృశ్యమై పోయింది.

'వెల్...మై డియర్ ఫ్రెండ్స్ మనందరం యిక్కడెందుకు హాజరయ్యామో మీ కందరికీ తెలుసు. ఇవ్వాల్టితో 1975 సంవత్సరం ముగుస్తోంది. రేపు కొత్త సంవత్సరం ఎంతో అందంగా ఎన్నో కొత్త ఆశలతో రాబోతుంది. ఈ సంవత్సరానికి వీడ్కోలూ, రాబోయే సంవత్సరానికి స్వాగతం పలికి మన జీవితగ్రంథంలో

మజిలీ

(18వ పేజీ తరువాయి)

ఓ కొత్త పేజీపై కొత్త సిరాతో, కొత్త ఉత్సాహంతో అనుభవాలను రాసుకోబోతున్నాం... ఇది ... గతంలోకి వెనక్కి తిరిగి చూచుకొని జీవితాన్ని సమీక్షించుకుంటూ రేపటి భవిష్యత్తులోకి కొత్త ఆలోచనలతో అడుగిడబోతున్న సంధి సమయం. ఈ సంతోష సమయాన్ని మన మందరం ఈ విధంగా, కలసికట్టుగా, సమిష్టిగా స్నేహంతో సదవగాహనతో పంచుకోవడం నాకెంతో సంతోషంగా ఉంది.''



చప్పట్లు...గబ్బిలాలు చీకటో రెక్కలను టప టపా కొట్టినట్టు టప టపమని చప్పట్లు.

'మనం ఈ కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తున్న శుభ సందర్భాన 76వ సంవత్సరంతో పాటు ఓ కొత్త సభ్యుడు మన క్లబ్‌లో మెంబరుగా మనలోకి ప్రవేశిస్తున్నాడు. వెరీ యంగ్, ఎనర్జిటిక్, ఎండ్ కల్చర్డ్ జంటిల్‌మన్, నేనిప్పుడతన్ని మన మిత్రులందరికీ పరిచయం చేస్తాను. మిస్టర్ మూర్తి.. మూర్తి వాంటెడ్...'

'యస్...దిసీజ్ మిస్టర్ మూర్తి ఎమ్మే. గోయింగ్ టు బి యాన్ యిండస్ట్రియలిస్ట్. ఎండ్. దిసీస్ విశాల వుడ్ బి మిసెస్ మూర్తి ఐ, యాజ్ ది సెక్రటరీ హార్టీలీ వెల్‌కం దీజ్ టు జెంటిల్‌మన్ టు జాయినజ్''

'థాంక్యూ' మూర్తి, విశాలా మెహతాతో కరచాలనం చేసి స్టేజిపై నుండే అందరికీ నమస్కరించారు.

'వెల్‌కం వెల్‌కం...' కేకలు ... కేకలు 'థాంక్యూ' 'థాంక్యూ' మూర్తి, విశాలా నవ్వులు సంబరం. 'వెల్ టుడే నౌ వుయ్ విల్ స్టార్ట్ ది సెలబ్రేషన్ విత్ చీర్స్ ఫర్ ది బెస్ట్ హెల్త్ ఫర్'

బేరర్ స్టేజిమీదున్న మెహతాకూ, మూర్తికీ, విశాలకూ తలా బీర్ నింపిన గ్లాసుల నందించాడు.

'చీర్స్...'

'చీర్స్...'

'చీర్స్...'

గాజు గ్లాసుల గలగలలు.

ముసిముసి నవ్వులు గుసగుస మాటలు కేరింతలు కికిలింతలు.

మెహతా స్టేజిదిగి వెంట మూర్తినీ, విశాలనూ, బీర్ గ్లాసులూ తీసుకుని ఒక్కొక్కరి దగ్గరికే నడచివెళ్తూ పరిచయం చేస్తున్నాడు.

'దిసీజ్ మిస్టర్ నాయర్. మేనేజరాఫ్ బ్యాంక్.'

'గ్లాడ్ టు మీట్ యు.సర్'

దిసీజ్ మిసెస్ పార్వతీ కైలాస్. ప్రొఫెసర్ ఇన్ ఫిదాలజీ.

'దిసీజ్ మిస్టర్ రామ్మోహన్ గుప్త.'

'గ్లాడ్...'

'దిసీజ్ మిస్టర్ విశ్వనాథ్ పిళ్లై. ఓనర్ శ్రీరామ్ ఐరన్ మిల్స్.'

'గ్లాడ్...'

పరిచయాలు కొనసాగుతూనే ఉన్నాయి.

విశాలకు మరో ప్రపంచంలో కళ్ళు తెరిచి ఊపిరి పీలుస్తున్నట్టుగా ఉంది పరిసరాలను చూస్తుంటే

పందెం ఏంపడుతుందో ముందే తెలిసి జూదమాడుతున్న శకుని పొందిన అనుభూతిని పొందుతున్నాడు మూర్తి. దాదాపు ఓ పదినిమిషాలు గడిచాయి. సుమారు అందరితోనూ కలవడం జరిగింది.

'దిసీజ్ మిస్సెస్ సరోజినీ మెహతా...మై బెటర్ హాఫ్' అన్నాడు మెహతా

'వెరీ గ్లాడ్ టు మీట్ యు మేడమ్.'

'దాంక్యూ...' సరోజిని మత్తుగా చూచి మెత్తగా నవ్వింది.

మూర్తి సరోజిని వంక అదోలా చూశాడు అప్రయత్నంగానే. అతనికామెలో ఏదో ప్రత్యేకతా, కొత్తదనమూ, అదో విధమైన వింత అందమూ కనబడ్డాయి.

విశాలకు కూడా కొద్దిగా గమ్మత్తుగానే కనిపించింది సరోజిని.

అప్పుడే అల్లిన పూలదండలో ఉన్న సున్నితత్వముంది ఆమెలో... దాంతోపాటు కొత్త ప్లాస్టిక్ బొమ్మలో ఉండే బిగువు కూడా కనబడుతోంది.

'ప్లీజ్ బి సీటెడ్...' సరోజిని తన టేబుల్ దగ్గరె ఉన్న ఖాళీ కుర్చీలను చూపించింది.

మూర్తి, విశాలా ఇద్దరూ కూర్చున్నారు.

విశాల చేతిలోని గ్లాసు అలాగే ఉండిపోయింది. అసలు బీర్ సిప్ చేయడమే లేదామె. కొత్తగా, పట్నానికొచ్చిన పల్లెటూరి పసిపిల్లలా ఐపోయిందామె. మనుషులు ఇలా కూడా బ్రతుకుతుంటారా అనుకుంది ... అందరిలోనూ ఆడా మగా భేదభావం అసలే ఉన్నట్టు లేదు. ఎవరికివారు వాళ్ళవాళ్ళకిష్టమున్నవాళ్ళతో ఫ్రీగా మాట్లాడుతున్నారు. మాట్లాడుతూ తిరుగుతున్నారు ఒక టేబుల్ నుండి మరో టేబుల్ దగ్గరకు.

అసలు తనే ఎంతో అడ్వాన్స్డ్ అనుకుంది. వీళ్ళతో పోల్చుకుంటే తనెక్కడో బి. సి కాలంలోనే మిగిలిపోయినట్టనిపిస్తోందిప్పుడు.

'విశాలగారూ మీరెందుకో పరధ్యానంగ ఉన్నారు...' సరోజినే కదిపింది.

'అ...అబ్బే... అదేంలేదండీ...' ఉలిక్కిపడింది విశాల.

కమాన్ హావిట్—'

'యస్...' ఇబ్బందిగా మూర్తి వంక చూచింది.

మూర్తి విశాలదిక్కు చూచి చిన్నగా నవ్వి 'ఊఁ సో మిసెస్ మెహతా. ఇంతకు ముందు మనమేదో మాట్లాడుతున్నాం గదా అఁ. హైద్రాబాద్‌లో మీకున్న హోటల్ గురించి గదా. కమాన్ క్యారీ ఆన్' సరోజినిని మళ్ళీ మాటల్లోకి మళ్ళించుకుపోయాడు.

'యస్. ఐతే ఏమైందంటే...' ఏదేదో చెప్పుకు పోతోంది.

ఇంతలో డాక్టరు మెహతాని ఎవరోపిలిస్తే లేచి ఎటో వెళ్ళిపోయాడు.

'నాగ్కూడా హైద్రాబాద్‌లో బోలెడంత ఆస్తుంది. బట్ ఐనా వరంగల్‌లో కూడా ఓ ఇండస్ట్రీని పెట్టి పారేద్దామన్న ఐడియా వుంది. ఇప్పటివరకూ నా ఎమ్మే డిగ్రీ ఊర్కెనే వుండిపోయింది. దాన్ని బ్యాంకులో కుదువబెట్టేద్దామనుకుంటున్నాను. వాళ్ళీ మధ్య సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంటు బాకా ఊదుతున్నారుగదా. లెటజ్ యుటిలైజ్ దటాపర్చునిటీ ఆల్సో. ఏమంటారు.'

'డెఫెనెట్‌లీ వుయ్ విల్ టాక్ విత్ మిస్టర్ నాయర్'

'తర్వాత...' సరోజిని ఖాళీ గ్లాస్‌లో బీర్ వంచుతూ అన్నాడు మూర్తి.

'ఐ లైక్ జిన్ మిస్టర్ మూర్తీ.'

'ఓ బేరర్ ఓ జిన్ ప్లటా ఊఁ సో'

దూరంనుండి చిన్నగా చప్పట్లు చప్పుడు వినబడితే అటు చూచింది విశాల. మెహతా తన దగ్గరకు రమ్మన్నట్టు సైగచేస్తున్నాడు.

ఎవరిని తననా అతని పెళ్ళాన్నా.

తననే.

మర్యాదా మొహమాటం మనస్సును పెనవేస్తున్నాయి.

ఇటు మూర్తి సరోజినితో మాట్లాడుతూనే వున్నాడు. అందరిలోనూ మత్తు చిచ్చుబుడ్డిలా విచ్చుకుంటున్నట్టున్నది.

లేచి విదిలేక మెహతా దగ్గరకు నడిచింది విశాల.


'మిసెస్ సరోజినిగారూ మీరెంతో అందంగా మాట్లాడుతారు. మీ లీడులో, మీ మాటలో మీ చూపులో అసలు మీలోనే ఎంతో అందముంది. మీలో ఎంతో పరిచయం లేకున్నా ఎందుకో మీదగ్గర చాలా చనువు ఫీలౌతున్నాను. మన మధ్య ఇదివరకే ఎన్నో ఏండ్ల స్నేహమున్నట్టనిపిస్తోంది' మూర్తి మాటల్లోకూడా కొద్దిగా తడబాటు చోటు చేసుకుంటోంది. మనుషులను ఎలా బోల్తా పడేయాలో అతనికి బాగా తెలుసు.

'రియల్లీ మిస్టర్ మూర్తీ నిన్ను చూస్తుంటే సరిగ్గా నాక్కూడా అలాగే అనిపిస్తోంది. మనం ఎన్నో సంవత్సరాలనుండే ఒకర్నొకరం ఎరిగున్నట్టనిపిస్తోంది.'

'లెట్ దిస్ ఫ్రెండ్‌షిప్ గ్రో రిచ్'

'డెఫెనెట్‌లీ' ఆమెకు ఎదురుగా అప్పటి నుండీ ఒకటిగానే కనిపించిన ట్యూబ్‌లైట్ రెండుగా కనిపించడం మొదలైంది.

'డాక్టర్ మెహతా ఉదయం హాస్పిటల్‌కు వెళ్ళింతర్వాత మీరేంజేస్తారు యింటిదగ్గర'



'కుక్కలతో ఆడుకుంటాను'

'ఇష్ యు డోన్స్ మైండ్'

'నా టోటాల్ యు హావ్ లిబర్టీ'

'మీకు పిల్లలు లేరా'

'ఓ ఆ రోగ్‌తో పిల్లలుకూడానా ఇంకా'

'రోగ్. ఎవరూ!'

'ఈ కెవరు దట్ డాక్టర్ మెహతా'

'ఇదేమిటి మీ భర్తను'

'నో వాడా నా భర్త ఐ యూస్ నాట్ హాపి విత్ దట్ హీరో'

మూర్తికి సీసాల్లోనుండి రహస్యాలను తోడడం బాగా తెలుసు. సరోజిని మాట్లాడు తున్న మాటలన్నింటినీ మనస్సులో ముద్రించుకుని అండర్‌లైన్ చేసుకుంటున్నాడు.

'మిసెస్ మెహతా'

'డోన్ట్ సే లైక్ దట్ నా... సే ఓన్లీ సరోజిని'

'యస్ మిసెస్ సరోజినీ పొద్దున ఖాళీగా వున్నప్పుడు మాయింటి కెందుకు రాకూడదు మీరు. నాకూ యింట్లో ఏదీ తోచడంలేదు, వుయ్ విల్ హావ్ బెటర్ అండర్ స్టాండింగ్'

'డెఫెనెట్లీ తప్పకుండా వస్తాను. ఎక్కడున్నారు మీ యిల్లు'

'ద్వారకా కృష్ణా కాలనీలో యువార్ వెల్‌కం'

ఇంకో గ్లాసునిండా జిన్ వంచి, నిమ్మ ముక్కలూ, మంచుగడ్డలూ వేసి అందించాడు మూర్తి.

అందరిలోనూ మైకం, నిషా, మత్తు, ముచ్చట్లు, కేరింతలు, ప్రేలాపనలు. ఓ పంద కోతులు ఒక్కచోట గుమిగూడి నట్టున్నది వాతావరణం.

ఒంటిగంట దాటింతర్వాత కార్యక్రమ మైపోయింది.

కార్లు రెక్కలు విప్పుకున్నాయి.

వస్తూండగా దార్లో తూగుతూ కారు నడుపుతున్న మూర్తి 'విశాలా మనిషి పాత రాతియుగపునాటి నాగరికతనుండి ఎదిగి దేన్నో సాధించినట్టు ఈ పుస్తకాలూ, ఈ చరిత్రా, ఈసంఘం చెబుతున్నాయి కదా. ఇప్పుడు ఈ క్లబ్బులోని నాగరికపు మనుషులను చూచింతర్వాత నువ్వేమంటావ్.'

'నేను మాత్రం ఏమంటానో తెలుసా... మనిషి తత్వం అసలే మారలేదంటాను. కాకుంటే వేషభాషలూ, విధానాలూ మారిన్నై అంతే-దట్సాల్.'

కారు చీకట్లో నిశ్శబ్దపు పక్షిలా పరు గెత్తుతూనే ఉంది.

3

గార్డెన్‌లో కూర్చున్న మూర్తి విశాల నుద్దేశించి 'మిసెస్ మెహతా గురించి నీ అభిప్రాయమేమిటి' అన్నాడు టీలో పంచదార కలుపుతూ.

ఎదురుగా విరబూరుతున్న పడమటి ఆకాశం నిప్పులా కాలుతున్న ఇనుప మూకుడులా ఉంది.

అటు వెలుగూ, ఇటు చీకటీ కాని మసక వెలుతురుతోనిండిన సంధ్య ఆహ్లాదంగా ఉంది.

‘ఆమె గురించి నా అభిప్రాయ మెందుకు’ అంది విశాల చేతిలోని ఏదో ఇంగ్లీషు నవల లోకి చూస్తూ.

‘ఊరికేనే...ఆమె ఇన్నిరోజులు గంటలకొద్దీ మీతో మాట్లాడింది. ఇంత సన్నిహితంగా ఉంటోందిగదా మీ రామెను ఎలా అర్థం చేసుకున్నారు’

‘ఆమె సన్నిహితంగా ఉంటుందనీ, ఉండాలనుకుంటున్నదీ మనలోగాదు. మీలో. మీకు ఆమె చేరువ కావాలనుకుంటున్నది. మీరు కూడా ఆమె ఇంకా దగ్గరగా రావడానికి అవకాశమిస్తున్నారు.’

‘మనం అవకాశ మివ్వగానే అందరూ మనకు సన్నిహితులు కాలేరు స్నేహితులు కూడా కాలేరు.’

‘మీ యిద్దరి మధ్య ఉన్నది స్నేహమనే అనుకుంటున్నారా మీరు.’

‘అఫ్‌కోర్స్’

‘నో. ఆమెతో మీ యిండస్ట్రీ విషయంగా మీకు పనుంది. మీతో సన్నిహితంగా ఉంటూ మీ నుండి దేన్నో ఆకాంక్షిస్తూ ఆదరకమైన రిలీఫ్‌ను పొందుతోందామె. ఇంట్లో ఎవరి అపేక్ష వారికుంది.’

‘మిసెస్ మెహతాను చూస్తే జాలెయ్యడం లేదా మీకు.’

‘మ రామె అతన్ని లవ్‌చేసి పెళ్ళి చేసుకుందో, అసలామె లవ్ చేసింది మెహతానా, అతని ఆస్తినా...’

‘అలా ప్రేమించే దుకు ఆమె కున్న తక్కువేమిటి...స్వతహాగా ఆమెకూడా బోలెడంత ఆస్తి ఉందిగదా’

‘ఎంత ఉన్నా ఇంకా కావాలనుకోవడం మనిషి లక్షణం’

‘అంటే ఇప్పుడు వాళ్ళిద్దరి మధ్య ప్రేమ లేదంటారా ?’

‘ఆ ప్రశ్నకు జవాబు నాకంటే బాగా మీకే తెలుసు. ఐనా నాతో సమాధానం చెప్పిద్దామనుకుంటున్నారు. వాళ్ళిద్దరిమధ్య ఒకప్పుడు ప్రేమ ఆకాశంలో మేఘాలేసుకున్న రంగుల్లాంటిది అది ఎప్పుడో విరిసిపోయింది. ఇప్పుడు వాళ్ళదగ్గర మిగిలింది వట్టి శూన్యం.’

‘... ...’

‘శూన్యం ఉన్న ప్రతిచోటుకి చుట్టూ వున్న ఉనికి ప్రవహించాలని చూస్తూ ఉంటుంది. ఇప్పుడు మీ మనసు ఖాళీగావున్న సరోజిని దిక్కు పరుగెత్తేందుకు ప్రయత్నం చేస్తోంది. ఆమెలో ఉన్న బలహీనతని మీ ప్రయోజనం కోసం వాడుకొనేందుకు ఎదురు చూస్తున్నారు మీరు.

డాక్టర్ మెహతా ఆమెను పట్టించుకోక పోవడం, ఆమె అవసరాలను గమనించక పోవడం తన లోకమేదో తాను చూసుకుంటూ తన సంతోషం కోసమే తను తపించిపోతూ ఆమెను నిర్లక్ష్యంచేయటం అతని తప్పుగాదా.’

సుఖంలో వెరైటీనికోరే ప్రతి మనిషి తత్వం అలాగే ఉంటుంది. అయినా తప్పు అంతా పూర్తిగా డాక్టర్ మెహతాదేనని నేను అనుకోను. అతను సరోజిని అవసరాలను గమనించక పోవచ్చు కాని అందుకు ఈమెది కూడా ఎంతో కొంత బాధ్యత వుంది. అయినా మనుషుల మధ్య వాంఛ తీరిపోయి కోరిక నశించిన తరువాత ఆపేక్ష మాయమై పోతుంది.’

‘మిసెస్ సరోజిని అంటే నాకు జాలి.’

‘దానికి కారణం మీ స్వార్థం.’

‘విశాలా నీకామెపై ద్వేషం కలగడంలేదా.’

‘ద్వేషం ఎందుకు మీరు ఆమెకు చేరువవుతున్నందుకా. ఆమె మిమ్మల్ని చేరదీస్తున్నందుకా ? నేను కేవలం మిమ్మల్ని స్టడీ చేస్తున్నాను, అంతే.’

‘నేను మీకెలా అర్థ మౌతున్నాను.’

‘మామూలు మనిషిగానే.

నేను మిమ్మల్ని అందరికీ కాబోయే భార్యగా పరిచయం చేస్తున్నాను గదా. ఆ కోణంలో మిసెస్ మెహతాపై మీకు అసూయ, అసహ్యం కలగడంలేదా ’

‘మన పెళ్ళి ఖాయంకాదు గదా.’

‘కాని యిప్పటికే మిమ్మల్ని నా జంటగా ఊహించుకుంటున్నారు అందరూ.’

‘నా నుండి మీ క్కావలసిందికూడా అదే ననుకుంటాను.’

ధ ర్మ ప థ ం

— బులుసు వేంకట రమణయ్య

ఇష్టానిష్టాలు

ప్రతి మనిషి తన జీవికకోసం. ఏదో ఒక పనిని చేయవలసి వుంటుంది. ఏ పని చెయ్యకుండా సోమరిగా కాలం గడపడం కష్టం. మొదట్లో సోమరితనం ఉన్నా అందరూ పనిచేస్తూ ఉంటే తనకూ బుద్ధి పుడుతుంది పని చెయ్యాలని.

పనులలో ఇష్టమైనవి; ఇష్టం కానివీ కూడా ఉంటాయి. ఇష్టమైనవాటిని ఎంతో ఉత్సాహంతో చేస్తారు. ఇష్టం కాని వాటిని విధిలేక ఎంతో నిరుత్సాహంతో చేస్తారు. కొందరు పిల్లలకు బడికి పోవడం అంత ఇష్టంగా ఉండదు. తలిదండ్రుల నిర్బంధం మీద బడికి వెళ్ళక తప్పదని వెళతారు. మరొక పని ఏదైనా చెప్పండి—గంతులు వేసుకుంటూ ఆ పని చేస్తారు.

కోరిక యుండడం మానవునికి సహజం. ఆ కోరికల ప్రకారం పనులు జరగాలంటే అసాధ్యమే! ఎంతో తెలివితేటలు కలవాడయి ఉండవచ్చు. తాను ఐ. ఏ. ఎస్. కావాలని తీవ్ర ప్రయత్నం చెయవచ్చు. చివరికి అయ్యవారి ఉద్యోగమే లభిస్తుంది. స్కూలులో నూటికి నూరు మార్కులు తెచ్చుకొని మొదటి క్లాసులో ఉత్తీర్ణుడయి, ఇంజనీయరు పరీక్షకు చదవాలని ఉవ్విళ్ళూరవచ్చు. చివరికి దానికి సంబంధంలేని గ్రూపులో సీటు దొరుకుతుంది. ఉద్యోగాల సంగతి అటుంచి, చదువుల సంగతి ఆలోచించినా తనకు ఇష్టమైన చదువు చదువుకోవడానికి కూడా అవకాశం లేకుండా ఉంటున్నది.

అలాంటప్పుడు ఏమిటి చెయ్యాలి ?

ఇష్టం కానివాటిని ఇష్టమైనవాటినిగా చేసుకుని ఎంతమాత్రమూ నిరుత్సాహపడక అందులోనే అభ్యున్నతిని సాధించడానికి ప్రయత్నించాలి. బుద్ధిమంతుడు చెయ్యవలసిన పని అదే !

‘ఉన్నదానితోనే తృప్తిపడడం ఉత్తముడి లక్షణం’ అంటూ పెద్దలు హితబోధ చేస్తారు. అలా తృప్తి పడకపోతే జీవితంలో సుఖం వుండదు.

‘నీకు ఇష్టమైన పని నీకు లభించనప్పుడు నిరుత్సాహంతో కుంగిపోక నీకు దొరికిన పనినే ఇష్టమైన దానినిగా మలుచుకొనే ధైర్యం సంపాదించాలి. అలాటి ధైర్యం వున్నప్పుడు లభ్యమైనది కూడా ఇష్టమైనదిగా మారిపోతుంది.

అలాటివానికి కొన్ని యిష్టమైనవీ, మరి కొన్ని అయిష్టమైనవి అనే భేదం వుండనే వుండదు అన్నీ ఇష్టమైనవిగానే మారి పోతాయి.

'... ... ...'

'ఈ హైక్లాస్ సొసైటీలో మగవాడు మహా కావడానికి వెంట ఓ అందమైన ఆడదీ, అందమైన ఇల్లూ కావాలి. ఆ రెండి ట్నోసూ ఇల్లును కిరాయకు తెచ్చుకోగలి గరు ఇల్లాలులాంటి దాన్ని కూడా కిరాయకు తెచ్చుకోగల వీలుంటే కిరాయకే...'

'నో విశాలా నా కా ఉద్దేశ్యం లేదు.'

'లేకుంటే, మీరు ప్రకటన చేసినతర్వాత నేను మీ దగ్గరకు రాగానే పెళ్ళి గురించి పట్టుబడితే మీరు నన్ను చేసుకునేవారా. నో. అందుకనే కొన్ని రోజులు ఊర్కే ఫ్రెండ్స్లా ఉండాలనుకున్నాను. మీరేసుకున్న ప్లాన్ ప్రకారం మీక్కావలసింది డాక్టర్ మెహతా స్నేహం, సహకారం. వాడు స్త్రీలోలుడని మీకుతెలుసు. తెలిసే వాడితో కలిసినప్పుడల్లా వెంట ఓ అమ్మాయుంటే బాగుంటుందనుకున్నారు. అప్పుడే నా అవసరం ఏర్పడింది మీకు ఆలాగే నన్ను మీ ముందు పెట్టుకుని మీ జెంటిల్ మెన్స్ క్లబ్ వాళ్లందరిలో స్నేహం పెంచుకున్నారు ఈ పదిహేను రోజుల్లో. మిసెస్ సరోజినీ మెహతా మీరనుకుంటున్నట్టుగానే మీ గుప్పిట్లోకొస్తోంది. మిస్టర్ మూర్తి, మనుషుల బలహీనతలతో బేరం చేసి, ఈ డబ్బున్న వ్యక్తుల పిచ్చి వ్యామోహాలతో, నాగరికతతో, అర్థంలేని ఫ్యాషన్స్తో మీ అవసరాలను తీర్చుకోగల, బతుకనేర్చిన వారుమీరు.'

'కాని నేను చేస్తున్నది తప్పంటావా విశాలా. ఇప్పుడు నేను మామూలు పద్ధతుల్లో నడుస్తే ఎక్కడో గుమాస్తానై పోతాను. గాడిదలా బతకాల్సొంటుంది. ఈ డాబూ, దర్పం, ఈ కృత్రిమమైన స్టేటస్ను నా చుట్టూ కల్పించుకుని వీటితోనే ఈ ధనిక వర్గంనుండి నా వాటను నేను పంచుకోదలుచుకున్నాను' మూర్తి ఇంకా ఏదో చెబుతూనే ఉన్నాడు. బయటగేట్ దగ్గర కారుచప్పుడైంది.

'హాస్పెన్ ఎవరో చూడు.'

'నో మీకు ఫోన్' ఇంట్లోనుంచి రిసీవర్ తెచ్చి మూర్తి కందించి బయటికి నడిచాడు నౌకర్.

'యస్. మూర్తి స్పీకింగ్. ఎవరు.

'.........'

'నాయరా. గుడీవినింగ్ సర్.'

'కంగ్రాచ్యులేషన్స్.'

'థాంక్యూ. ఇంతకూ దేనికి.'

ఏమరుగా గేట్ దగ్గర నుండి మిసెస్

మ జి లీ

సరోజిని నడచివస్తోంది దూది బొమ్మలా.

'రండి ... రండి ... ప్లీజ్ బి సీటెడ్ నాయర్ మాట్లాడుతున్నాడు.'

'యస్. మిస్టర్ నాయర్ ఆఁ చెప్పండి.'

'మీ లోన్సు గ్రాంట్ చేశాం యింతకు ముందే.'

'ఏమిటేమిటి'

'మీ పేర బీడీ యిండస్ట్రీకి ఏభై వేలు. విశాల పేర జనరల్ స్టోర్కి ఇరవై ఐదువేలు.'

'థాంక్యూ, వెరీమచ్. నేను మీకు ఎంతో కృతజ్ఞుడినై ఉంటాను. ఔనూ అసలు లోన్కు అప్లై చేసి పదిరోజులై ఐంది గదా యింత త్వరగానే సాంక్షన్ చేసారేమిటి.'

'మిసెస్ సరోజిని మెహతా మీకు సెక్యూరిటీ యిచ్చింతర్వాత లోన్ గ్రాంట్ చేయకుంటే ఆమె మమ్మల్ని బతుకనిస్తుందా. ఈ పది దినాలూ ప్రతిరోజూ ఫోన్ చేస్తోంది మీ గురించి. రియల్లీ యువార్ ఎ లక్కీ మాన్. షి ఈజ్ క్రేజీ ఎబౌట్ యు.'

హీ రో ము ఖే ష్

మధురగాయకుడు ముఖేష్ మొదట 1941లో సినిమాల్లో హీరో వేషం కోసమే వచ్చాడు. అతను 'నిర్దోష్' అనే చిత్రంలో నళినీ జయవంత్తో కలిసి నటించాడు. పాడాడు. అది విఫలమైంది. అయినా అటుతర్వాత మరో నాలుగు చిత్రాలలో నటించాడు దుఃఖ్ సుఖ్; ఆదాబ్ అర్జ్, లాంటి పేర్లున్న ఆ చిత్రాలన్నీ 'ఫేల్' అయ్యాయి. దాంతో నేపథ్య గాయకునిగా నిలిచి పోయాడు. 'ఆగ్' చిత్రంలో రాజ్ కపూర్కి పాడటంతో అతని 'ప్రభ' ఉచ్ఛదశ అందుకుంది.

'ఈజిట్...థాంక్యూ...సో...'

'మీరీ సందర్భంగా పార్టీ యివ్వాల్సి ఉంది.'

'ఓ దట్సాల్ రైట్. రేపు 'స్టార్లో' సెలబ్రేట్ చేద్దాం. ఓకే. మిసెస్ మెహతా ఈజ్ హియర్' అంటూ 'సరోజినీ! నాయర్ మాట్లాడ్తాడట' రిసీవర్ నందించాడామెకు.

ఈ పదిహేను రోజుల స్నేహంలోనే సరోజినిని 'నువ్వూ' అని సంబోధించ గలుగుతున్నాడు తను.

అదే విశాలనో 'మీరు'గానే పిలవాలి.

విశాల నిప్పు సరోజిని ఒట్టి జలతారుబంతి.

'విశాలా మన లోన్స్ సాంక్షన్ చేశారట 'బ్యాంక్వాళ్లు' అన్నాడు మూర్తి ఉత్సాహంగా.

'ఓ వెరీగ్లాడ్' ముభావంగానే అంది. మనిషిలో ఉత్సాహం లేదు. ఏదో ఆలోచిస్తున్నట్టుగా వుంది గంభీరంగా.

'... ...' సరోజిని ఫోన్లో నవ్వుతోంది. ఏదేదో మాట్లాడుతోంది. అంతా తెచ్చి పెట్టుకున్న ఉత్సాహం కంఠంలో.

నిశ్శబ్దం అలుముకుంది ముగ్గురి నడుమ.

విశాల యొక్క అవసరం తీరిపోయిందిక తనకు జెంటిల్మెన్స్ క్లబ్లో ఓ స్థానాన్ని సంపాదించుకునేందుకు పాపం ఎంతో తోడ్పడింది తనకు.

కాని ఆమె గురించి మాత్రం తనకింకా ఏదీ తెలియదు ఆమె ఇన్నిరోజుల నుండీ ఎన్నడూ తనగురించి చెప్పలేదు. ప్చ్ ఏమిటో అగ్నిపర్వతంలాంటి మనిషి.

'సో...కంగ్రాచ్యులేషన్స్ మిస్టర్ మూర్తి విశాలా టు యూ ఆల్సో' మిసెస్ సరోజిని రిసీవర్ను నౌకర్కందిస్తూ దాదాపు అరిచినంత బిగ్గరగా అంది.

'థాంక్యూ...ఏమంటున్నాడు నాయర్.'

'నువ్వే రేపు పార్టీ యిస్తున్నావటగా.'

'ఔను లేకుంటే ఏడుస్తాడు...సరోజినీ. ఈ విషయంగా నీకు కృతజ్ఞత చెప్పాలి.'

'ఓ... చెబ్దువుగాని తర్వాత, ముందు మీరిద్దరూ తయారై రండి సినిమాకు వెళ్లాలి. టిక్కెట్లు కూడా తెప్పించాను....'

'సినిమాకా యిప్పుడా ఇలా అనుకోకుండా'

'ముందే అనుకుని సిద్ధమై పోయేందుకదేమైనా యుద్ధమా కమాన్ కమాన్.'

'విశాలా ఏమంటావ్.'

'నేనిప్పుడు రాలేనండీ...'

'మీ యిష్టం బలవంతంలేదు. వాలంటరీగానే' సరోజిని కొద్దిగా ముఖం మాడ్చుకుంది.

సరోజిని అలిగితే యింకేమైనా ఉందా... ఐనా విశాల ఎందుకు రానంటోంది...లోన్ ఇప్పించిందిగదా ఆమె కోసం ఈ సందర్భంలోనైనా కంపెనీ యివ్వకుంటే ఏం బాగుంటుంది.

'విశాలా నువ్వు రావా—'

'రాను ప్లీజ్ మరోలా అనుకోవద్దు... మీరు వెళ్లిరండి.'

'... సరోజినీ మనం వెళ్దాంపద...' తొందరపెడుతోంది.

'రైట్...'

విశాల మనసుబట్టి మూగగా స్తబ్ధంగా మౌనంగా మారింది. (ఇంకా వుంది)

టెలిరాడ్ నుంచి ఉత్సవ కాలమున శుభాకాంక్షలు:

భారత దేశపు అతి విశిష్టమైన రేడియోల శ్రేణిని తయారుచేయువారు.


ఆర్‌పి 102

మీడియమ్ వేవ్, పోకెట్ ట్రాన్సిస్టర్, అతి సూక్ష్మ దృష్టి గ్రాహి. కేవలము 2 పెన్‌లైట్ సెల్స్ మీద పని చేస్తుంది—రూ. 85



ఆర్‌పి 213

విస్తృతి, గాని శక్తివంతమైనది, అందమైన మెటల్ గ్రిల్‌గల 2 బ్యాండ్ల పోర్టబుల్. మీడియమ్ వేవు 16 మీ.—60 మీ. వరకు పూర్తిగా షార్ట్ వేవ్‌ను అందుకొనును. 3 పెద్ద సెల్స్ మీద పని చేస్తుంది—రూ. 185.




ఆర్‌పి 222

2 బ్యాండ్ల పోర్టబుల్. షార్ట్ వేవను 19 మీ. నుండి 60 మీ. వరకు అందుకొనును. అందమైన మెటల్ గ్రిల్. 3 మీడియమ్ సైజ్ సెల్స్ మీద పని చేస్తుంది—రూ. 150.



ఆర్‌టి 216

పొడి సెల్ 2 బ్యాండ్ల పోర్టబుల్. 4 మీడియమ్ సెల్స్ మీద పని చేస్తుంది—రూ. 165.




ఆర్‌పి 220 బిఎమ్

2 బ్యాండ్ల పోర్టబుల్, పూర్తి మీడియమ్ వేవ్ మరియు 16 మీ. నుంచి 60 మీ. వరకు షార్ట్ వేవ్‌ను అందుకొనును. 4 పెద్ద సెల్స్ లేక టిన్నగా ఏసి మెయిన్స్ మీద పని చేస్తుంది—రూ. 220.




ఆర్‌పి 223

అందమైన 2 బ్యాండ్ల పోర్టబుల్, 'పర్టికల్'-డయల్ కలది. పుష్-ఇన్ హ్యాండిల్ గల క్యాబినెట్. 16 మీ. నుండి 60 మీ. వరకు షార్ట్ వేవ్‌ను అందుకొనును. 3 పెద్ద సెల్స్ మీద పనిచేస్తుంది—రూ. 165.



ఆర్‌పి 322

3 బ్యాండ్ల పోర్టబుల్ ట్రాన్స్‌మెయిన్స్. హై-లో టోన్ మరియు పైన్ ట్యూనింగ్ కంట్రోల్స్. 4 పెద్ద సెల్స్ మీద గాని ఏసి మెయిన్స్ మీద గాని పని చేస్తుంది—రూ. 330.



ఆర్‌టి 302 డీలక్స్

3 బ్యాండ్ల ఏసి మెయిన్స్ రేడియో, నిరంతరము టోన్ కంట్రోల్, అందమైన పాలిష్డ్ ఫినిష్ క్యాబినెట్, ఎక్స్‌టెన్షన్ స్పీకర్ మరియు పోన్ పిక్-అప్ కోసం సాకెట్లు—రూ. 410.




ఆర్‌టి 423 ఎస్

4 బ్యాండ్ల మెయిన్స్ రేడియో, పిక్-అప్ మరియు టేప్ రికార్డర్ కోసం సాకెట్లు, పియానో 8 స్విచ్‌లతో స్పేస్-ఏజ్ డిజైన్ గలది—రూ. 675.



SHILPI TR-174-76 Tel.

అన్ని టెలిరాడ్ నమూనాలు ఎక్సైజుతో మరియు స్థానిక పన్నులు మినహాయించబడినవి.




టిసి 5087



టిసి 3171



ఎపి 02



ఎఆర్ 60

టెలిరాడ్ ... • రేడియో • స్టీరియో సిస్టమ్స్ • కేసెట్ రికార్డర్లు • టెలివిజన్లు

TELERAD

సారాభాయ్ ఎలెక్ట్రానిక్ రీసెర్చి సెంటర్ వారి సాంకేతిక విజ్ఞానంతో తయారైనది

ఎమ్. డి. జె. ఎన్. రామాపురం.

ఆడవారికి సమాన హక్కులు లేవని ఎవరన్నారు ? మీ ప్రశ్నావళి చూస్తేనే తెలుస్తుంది. లేవని రుజువు చేస్తున్నట్లు.

పిల్లి కళ్ళు మూసుకుని 'నన్నెవరూ చూట్టం లేదు' అనుకుంటుందిట. ఉష్ట్రపక్షి ఇసకలో తల దూర్చేసి 'తనెవరికీ కనబడ్డంలేదు'ను కుంటుందిట! అలాగే వుంది. మీకోసం సమానహక్కులు లేవని అనడం లేదు—గాని లేవని నేరాస్తుంటే ...అవుతోన్నట్టుందికదూ! అలాగే వుంటుంది. రోగ లక్షణం 'చచ్చినట్టు పడివుండు' అంటూ ఎవరు పడి వుండమన్నారూ అని దీర్ఘాలు తీస్తున్నట్టుంది.

కె. వి. ఎస్. ఉండవెల్లి.

ఏమండీ కె. రా. గారూ, ప్రతి మనిషితోటి వారిని గౌరవించాలని అప్పుడే దేశం బాగుపడుతుందని నేనంటాను.

నేనూ అదే అంటున్నానుస్వామీ ఆడదీ మనిషే అంచేత మనిషిలాగా గౌరవించడం ముఖ్యం అని

జి. ఎల్. కళ్యాణదుర్గం.

గాడిదకు, గయ్యాళికి తేడా లేదంటాను.

అయ్యో ఎందుకు లేదు. గాడిద తంతుంది గయ్యాళి ఉట్టినే నోరు పారేసుకుంటుంది ?

బి. యు. ఆర్. తాడికొండ.

స్త్రీలకు మీరిచ్చే ప్రాధాన్యత చూస్తుంటే మిమ్మల్ని ముక్కలుగా, నరికి కాకులకి గ్రద్దలకి వెయ్యాలనిపిస్తోంది. లేక పిచ్చాసుపత్రిలో చేర్పించ చెయ్యామంటారా ? లేక యీ ఉద్యోగం రాజీనామా యిస్తారా ?

బాబూ, ఉమామహేశ్వరా, నీ వాలకం చూస్తుంటే నేను పిచ్చాసుపత్రిలో ఉన్నట్టే ఉంది ? మళ్ళీ పంపించడం దేనికి ?!

పి. పి. గెద్దనాపల్లి.

నేడు రాసే నవల్సలో సెక్సు సీనులులేకుండా నవల్సు రాయడంలేదు. ఎందుచేత ?

సెక్సు— జీవితంలో ఓ ముఖ్య భాగంకనుక రేప్‌సీనులు యిరికించి రాస్తున్నారు. ధనార్జన కోసమేనా ?

కాదు. సినిమాల కోసం !

వి. జె. ఎస్. భువనేశ్వర్.

అలంకరణపై వున్న మోజు మరి దేనిపైనా చూపలేరు వీ ఆడవాళ్ళు.

అంటె మీ చూపు సరిగ్గాలేదని అర్థం! ఒక్క అలంకరణలోనే మోజు చూపిస్తే లక్షాధికారి కొంపల్లో అన్నపానాదులెలా సాగుతున్నాయి ! సంతానం ఎలా పెరిగి అభివృద్ధి గాంచుతోంది ?

ఎల్. కె. విజయవాడ.

మీ జవాబులు గొడ్డు కారంకంటే ఘోరం. సభ్యతగల సమాధానాలిస్తే బాగుంటుంది.

బాగుంది మీ వరస ! గొడ్డుకారం తిండే. సభ్యత కొరవడ్డం ఏమిటి ! ఇలాగైతే ఆంధ్రుల స్పెషాలిటీ ఏమైపోను !

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

ఆర్. జి.ఎస్.ఎస్. జగిత్యాల.

వేశ్యా గృహాలంటూ ఆడవారికున్నాయి. మరి మగవారికి ?

అలా ప్రత్యేకంగా 'వ్యభిచారు'లంటూ వేరేర్పాటు చేయడానికి మగవారేం - ఆడవాళ్ళటయ్యా?! ఆడది అవమానాన్నిన్నాళ్ళు సహనంతో భరించింది కనుక పురుషులే వేశ్యాగృహాలంటూ ప్రత్యేకత చూపకల్గారు. కాలం మారుతూంది, వ్యభిచార నేరానికిన్నాళ్ళు ఆడవాళ్ళే శిక్షింపబడేది— వ్యభిచరించిన పురుషుణ్ణి కూడ శిక్షార్హుణ్ణి చేస్తూ చట్టం సవరించారు !

డి.ఎస్.ఎస్; పి.ఎల్ పి; పి.పి ఆర్. పర్లాకిమిడి

ఏమండీ మీ రామలక్ష్మీదేవికి మతివుందా లేదా ?

లక్ష్మీదేవి ఎప్పుడూ చంచలమే కద !

జి.వి ఆర్. విశాఖపట్నం.


మా స్నేహితుడొకడు ప్రశ్నావళిని చదివి తెగ సంతోషిస్తాడు.


బుద్ధిహీనుని విజృంభణకు మించినవినోదం లేదని మీరంతా అనందిస్తారు. అంతేనా ?


ఎం.ఏ.ఎస్.ఏ. మంచిర్యాల.

ఆడవారు చదువు సంస్కారం సంసారం పట్ల బాధ్యతలు ఉద్యోగాలున్నా, పట్టణాలలో ఆడవారు సినిమాలకు అధిక సంఖ్యలో వస్తారు. ఎందుచేత?

ఈ బాధ్యతలు, బరువులు, పేచీలు, ఎడమొగం పెడమొగాలు, సాధింపులు, సతాయింపులు అన్నీ కాస్సేపు పక్కకు తోసి, తనకు తానై కాస్త విశ్రాంతిగా కూర్చుందామని 'వస్తా'రని నా అభిప్రాయం. కాని అక్కడికొచ్చినా పిల్లం విడుపులు, భర్త విసుగులు, నాటి పోట్లు తప్పవనే ఉండడమే నిజం నా ! ఉంటుంది నా !







భ్రమ

కకుభ

అప్పటికి రాత్రి పదకొండున్నరయింది.

యింట్లో ఎవరూ లేరు. తొమ్మిదికే పడుకున్న నాకు హఠాత్తుగా ఏదో గొడవ విన్పించడంతో మెలకువ వచ్చింది. చెవులు రిక్కించి విన్నాను. ఎదురింటి మేడమీద నుండే ఆ గొడవ. చిన్నగా మొదలయిన గొడవ పెద్దదయింది. కాని ఏ మాటా స్పష్టంగా విన్పించడం లేదు. ఎదురు మేడ మీదికి ఎవరో క్రొత్తగా అంటే ఓ నెల రోజుల క్రితం వచ్చారని అమ్మ చెప్పడమే కాని వాళ్ళని నే నెప్పుడూ చూడలేదు. ఏదో సందర్భంగా ఆ క్రొత్తగా వచ్చిన వాళ్ళ గురించి, ప్రక్కింటి పిన్నిగారు, వాళ్ళు మహా చెడ్డ వాళ్ళమ్మా! అయినా అన్ని నెలలు ఖాళీగా వుంచి, చూసి చూసి అలాటి వాళ్ళ కెలా యిచ్చారోనమ్మా, అని అమ్మతో అనడం ఓసారి విన్నాను. అంతకు తప్ప వాళ్ళని గురించిన వివరాలేవీ నాకు తెలియవు. లేచి కూర్చున్నాను. నా బెడ్ మీద కూర్చుని కిటికీలో నుండి చూస్తుంటే బాగా కన్పిస్తోంది. చాలామంది అబ్బాయిలు కలిసి, ఓ అబ్బాయిని దేనికో గాని బలవంతం చేస్తున్నారు. అతనెందుకో, ఏంటో చేతులు పైకెత్తి జోడించి మరీ దీనంగా బతిమాలుకుంటున్నాడు. అతను బతిమాలిన కొద్దీ వీళ్ళు రెచ్చిపోతున్నారు. వాళ్ళు దాదాపు ఆరేడుగురు. యితనొక్కడు ఏం గెలుస్తాడు? వాళ్ళందరితో ఆ క్షణం వరకూ పెనుగులాడుతూనే వున్నాడు. వాళ్ళల్లో నలుగురు కలిసి అతని కాళ్ళు, చేతులు పట్టుకుని పైకెత్తి లోపలికి తీసుకెళ్ళారు. అమ్మో! యింకేముంది? అతన్నేం చేస్తారో? లోపలి కెందుకు తీసుకెళ్ళారో? ఓ వేళ చంపడానికి కాదుకదా? వాళ్ళందరూ పచ్చినెత్తురు త్రాగే హంతకుల్లా! అతనొక్కడూ అమాయకుడయిన మానవుడిలా అన్పించాడు. పాపం! ఏం చేస్తారో? ఏంటో? ముందు ముందు పెద్దగా కేకలు విన్పించాయి. కాని తర్వాత అంతా నిశ్శబ్దం! అసలే అమావాస్యరాత్రి! పైగా దోమల [illegible]! యింట్లో ఎవరూ లేకపోవడం బెజారెత్తిపోయాను. యింక ఆ రాత్రంతా కలత నిద్రే! ఆ నిద్రనిండా అతన్ని చంపినట్లు, శవాన్ని తీసికెళ్ళి సముద్రంలో పారేసినట్లు, వాళ్ళవాళ్ళకి విషయం తెల్సి ఏడ్చినట్లు! అన్నీ కలలే! కల్లోనే నాకు తెలియకుండా ఏడ్చాను. తెల్లారింతర్వాత ఎప్పుడో తొమ్మిదికి లేచాను.

రోజూలాగే వున్నాయి పరిసరాలు. యింటి దగ్గరెవరూ ఆ విషయాన్ని గురించి చెప్పుకోవడం లేదు. నేను చూసింది కల్లో కాదు కదా? వుహూ. బాగా మెలకువగానే వున్నానే! వాళ్ళందరి ముఖాలు గుర్తులేకపోయినా ఆ దృశ్యం మాత్రం స్పష్టంగా చూశాను. మౌనంగా ఆలోచిస్తూ ముఖం కడుక్కొని పేపర్ చూస్తుండగా ఓ అబ్బాయి వచ్చాడు.

"అమ్మగారూ! నాకు కరివేపాకు కోసు కుంటాను!"

"ఎవరు నువ్వు?!" అంతకు ముందె ప్పుడూ ఆ అబ్బాయిని చూడలేదు నేను.

"ఆ మేడమీద అబ్బాయిలకి వంట చేసి పెడ్తానండి!"

"అయితే రోజంతా ఇక్కడే వుంటావా?" అనుమానంగా చూసాను.

"ఆc!"

"రాత్రి కూడా యిక్కడే వుంటావా?!" ఆత్రంగా, అడిగాను.

"ఆc!" విచిత్రంగా చూస్తూ అన్నాడు.

"మరి రాత్రి పడుకొంటున్నప్పుడు ఆ ప్రాంతంలో ఏదయినా గొడవ జరిగిందా?!"


"ఏం గొడవ?!"

అవ్వన్నే! వాళ్ళల్లో వాడేనా?! ఎందుకు చెప్తాడు. నా పిచ్చి కాకపోతే! అయినా నే నూరుకోకుండా పట్టుదలగా అతనిచేత నిజం చెప్పించాలని, నేను చూసింది వివరించాను.

"ఓస్! అదా?!" అంటూ నవ్వడం మొద లెట్టాడు.

"ఏంటది?!" ఆదుర్దాగా ముందుకు వంగి అడిగాను.

"ఏమీలేదండి. ఆ అబ్బాయిలంతా డాక్టరు చదువు చదువుతున్నారండి. అందరూ కలసి ఒకొక్కసారి మందు పార్టీ చేసుకుంటా రండి ఆ పార్టీకి రాత్రి ఒకబ్బాయి పాపం త్రాగనని గొడవ చేసాడండి. పిల్లంతా బల వంతంచేసి, ఎలాగయితేనేం తాగించారండి. పాపం! బీరేనండి యిస్తా! హి-హి-హి-అది కూడా వద్దంటాడండి! అదే నేనయితేనా...!" నవ్వుతూ, వదిలేసాడు ఆ అబ్బాయి హిందీ పోజులో నిల్చుండిపోయాను. అయితే రాత్రి నే నూహించిన హత్యాకాండా - శవం - సముద్రంలో పారెయ్యడం - అంతా - భ్రమేనా?!!!



వారఫలం

22-10-1976 శుక్రవారం మొదలు
28-10-1976 గురువారం వరకు

మేషం:— మీ ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. పోటీ వారిలో గౌరవం లభిస్తుంది వారం మధ్యలో చికాకులు ఏర్పడతాయి. సాహ సిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధువుల వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది.

వృషభం:— వృత్తిలో పోటీవారిపోటీ పెరుగు తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. రావ లసిన డబ్బు అందదు. వ్యాపారంలో ముఖ్య మైన వ్యక్తులను కలుసుకొంటారు. వారం ఆఖ రులో ప్రయోజనంలేని శ్రమ కలుగుతుంది స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. అనవసర మైన వ్యయం జరుగుతుంది.

మిథునం:— వ్యాపారంలో ఆదాయం బాగుం టుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. పోటీవారిలో మాట పట్టింపులు తగవు. మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి పుణ్యకార్యాలు చేస్తారు.

కర్కాటకం:— మీ మంచితనమే మీకు యిబ్బం దిని కలిగిస్తుంది. ఉద్యోగంలో గౌరవం లభి స్తుంది. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది ఆడంబరంకోసం వ్యయం చేస్తారు.

సింహం:— అధికారులవలన జరగవలసిన వ్యవ హారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. విద్యా వైజ్ఞా నిక రంగాల్లో మీ కృషి రాణించగలదు. స్త్రీలకు — సంతోషకరమైన వార్తలనువింటారు. దైవకార్యాలు నెరవేరతాయి.

కన్య:— మీ శ్రమకు తగిన ఫలితం లభి స్తుంది. రావలసిన డబ్బు అందగలదు. వ్యాపా రవిస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. వారం ఆఖరులో మీ కార్య క్రమాలు హడావుడిగా ఉంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

తుల:— మీ కార్యక్రమాలు బాగుంటాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. సాహిత్య కళా రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వ్యాపారంలో పోటీ తగ్గుతుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. ఆత్మీయుల వలన ఆనందం లభిస్తుంది.

వృశ్చికం:— ఉద్యోగంలో బాధ్యతలు పెరుగు తాయి. ప్రయాణాల్లో [illegible], వారం మధ్యలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపారంలో నూతన పరిచయాలు లభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. దైవ కార్యాలు నెరవేరతాయి.

ధనుస్సు:— వృత్తిలో నూతనావకాశాలు లభి స్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. వారం మధ్యలో మీ తొందరకు చిక్కులు రావచ్చును. వ్యాపారంలో శ్రమకలుగుతుంది. వారం ఆఖ రులో మీ కార్యక్రమాల్లో అనుకూలత లభి స్తుంది. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మకరం:— ప్రయోజనకరమైన సంభాషణలు జరుపగలరు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. వారం ఆఖరులో [illegible] అవకాశాలు [illegible] స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. [illegible] కలుసు కొంటారు.

కుంభం:— [illegible] వార్తలను

22-10-76 [illegible]

క్షయ

(11 వ పేజీ తరువాయి)

ఏర్పడి మూత్ర విసర్జనతో బయటపడి మూత్రపిండాల ఖాళీలు తయారవుతాయి. అంతేకాక మూత్రవాహికలో జున్నువంటిది అడ్డుకుని పేకే ఇబ్బందులు వస్తాయి. మూత్రకోశం సయితం చెడిపోయి రోగి ఎన్నో ఇబ్బందులకి-తరుచుగా మూత్ర విసర్జన అందులో మంట, జ్వరం, మూత్రకోశం సంకోచం వగయిరాలకి-గురి అవుతాడు.

జననేంద్రియాలు

ఆడవారికి పొట్టలో వ్యాధి అంకురించి నప్పుడు అది వారి జననేంద్రియాలకి పాకే అవకాశాలు వుంటాయి. ఆడవారి జననేంద్రియాలు ఎన్నోవుంటాయి. అండాశయం, వీటి వాహికలు, బిడ్డసంచి మొదలయినవి. ఇవన్నీ రోగానికి గురికావచ్చు.

మగవారుకూడా జననేంద్రియాల క్షయకి లోను కావచ్చు. శుక్లం నిలవలయ్యే తిత్తులు వృషణాలు ప్రాస్టేట్ గ్రంధి వగయిరాలు.

బొమికలు

రక్త ప్రవాహం ద్వారా కీళ్లకి క్రిమి సరఫరా వస్తుంది. ఎముకల లోపల వుండే మజ్జాలోకి క్రిములు చేరుకుంటాయి. మజ్జాలో మురుగు జున్ను ఏర్పడినప్పుడు అది ఎముకలలో చిల్లులు చేసి బయటపడాలి. ఈ చిల్లులకి "సైనస్" అంటారు.

కీళ్లు, వెన్నుపూసలో వుండే వెన్నుపాము క్షయకి గురి అయి పక్షవాతం వచ్చే అవకాశం వుంటుంది. ఉంటికాయు, మోకాలు, మడమ కట్టు, కీలమండ కీలు, భుజం కీలు మొదలయినవి క్షయ వారావచ్చు పడవచ్చు.

> ### రైల్వే సిబ్బందిలో 41 శాతం మందికి...
>
> రైల్వే ఉద్యోగులలో సంతానోత్పాదక వయస్సులో వున్న దంపతులలో 41 శాతం మందికి కుటుంబ నియంత్రణ పథకాలను అమలు చేయడం జరిగింది రైల్వే సిబ్బందిలో పిల్లలను కనే వయస్సులోవున్న దంపతులు 11,82,889 మంది ఉండగా, వీరిలో 4,80 817 మంది దంపతులకు గత మార్చి నెల నాటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయడం జరిగింది. 1975 76 లో 2,07,779 మంది రైల్వే ఉద్యోగులు స్టెరిలైజేషన్లు చేయించుకున్నారు
>
> [దా. ప్ర. స.]

లింఫ్ గ్రంధులు

ఇవి ఒక రకం గ్రంథులు. మెడచుట్టూ వుండే లింఫ్ గ్రంధులకి క్షయ వస్తే మెడలో చిన్న చిల్లులద్వారా మురుగు జున్ను పదార్థం బయట పడవలసి వస్తుంది. మెడచుట్టూ కాలిన వాతలవంటి మచ్చలు కనిపిస్తాయి. మెడలోని ఈ గ్రంథుల క్షయని కంఠమాల అంటారు. పిల్లలలో ఇది ముఖ్యంగా కనిపిస్తూ వుంటుంది.

చర్మం

లింఫ్ గ్రంధుల క్షయ చర్మానికి కూడా పాకి పుళ్లు వస్తాయి. వీటిమీద బొప్పాయి పండులోని పచ్చటి పదార్థాన్ని పోలినది ఏర్పడి రోతగా ఉంటుంది.

ఇతర ఇంద్రియాలు

కన్ను, గుండె, చెవి-వీటికి సంబంధించిన భాగాలకి క్షయ సోకుతూ ఉంటుంది.

శరీరంలో క్షయ తగలనిది ఏదయినా ఉందా? పాంక్రియాస్ గ్రంధి కండరంలోని మాంసానికి తప్ప ఇది దేనికయినా తగలవచ్చు.

ఇది ఎక్కడ తగిలినా దీనానికి దారి తీస్తుంది కాబట్టే క్షయ అనే పేరు వచ్చింది.


[ఇంకా వుంది]

వారఫలం

వింటారు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. మీ కంటే పెద్దవారు కూడా మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. మీరు ఆవిరాం లేని ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు:- ప్రణ్యాకార్యాలు చేస్తారు. సంతానానికి సౌఖ్య సంలోషాలు లభిస్తాయి.

మీనం:— మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో క్షాంతి లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. పొటివారిలో గౌరవం లభిస్తుంది.

— మహేష్



ఏకాకి పయనం

పాలడుగు వెంకటేశ్వర రావు

ప్రొద్దు పడమటి కొండమీద వాలిపోయింది. కోపంతో కందిన మొహాలు పెట్టుకొని ఆ దిక్కున నాల్గయిదు మబ్బు తునకలు ఆకాశంలో అక్కడక్కడ వ్రేలాడుతున్నాయి. ఎర్రగా దుమ్ము లేపుకుంటు గేదెల గుంపులు ఇళ్ళ మొహాలు పట్టాయి, వాటి వెనకాలే గొడ్లకాడ బుడ్డాళ్ళు గోలకాయలు విసిరేస్తూ ఆడ్తూ, అరుచుకుంటు వస్తు వున్నారు. చెరువులో బండలమీద వులికి ఆరేసిన బట్టల మూటల్ను మూపుఁమీద పెట్టుకుని పకపక ఊసు కబుర్లు చెప్పుకుంటు, పిటపిటలాడుతు చాకలి పడుచులు వూరిదారి పట్టారు. వంతెన దగ్గర బస్సు ఆగింది. అందులోంచి మాసిన బట్టల్తో లోతుకుపోయిన కళ్లతో 'కరేపాకు' దిగాడు. దిగి, నీరసంగా వంతెన గోడమీద కూలబడ్డాడు. అవతల రెండు ఫర్లాంగుల దూరంలోవున్న వూళ్ళోంచి రక రకాల కలకల ధ్వనులు వినవస్తున్నాయి. అంతలో మసక చీకట్లు కమ్ముకుని వచ్చాయి. వంతెన దగ్గర టీ దుకాణంలో దీపంవెలిగింది. తన్మయత్వ నిండిన కళ్లతో అలాగె వూర్ని చూస్తూ కూర్చుండిపోయాడు కరేపాకు.

వంతెన గోడమీద కూర్చునివున్న కరేపాకుని చూసి చాకలి పడుచులు గుసగుసలు పోయారు.

'ఎవరా మనిషి?'

'ఎక్కడ?'

'అదే ఆ వంతెన గోడమీద కూర్చున్నాడు!'

'ఎవరు బాబూ?' దగ్గరకెళ్ళి గుచ్చిగుచ్చి చూస్తూ అడిగింది ఒకామె.

'నేనేలే' అన్నాడు కరేపాకు నీరసంగా.

'నేనేనంటే?!'

'పుణ్యావతిగారి చిన్నబ్బాయిని.'

'ఓహో! నువ్వా బాబూ! ఎప్పుడొచ్చావు?'

'ఇప్పుడేలే.'

'ఇక్కడ కూర్చున్నావేం బాబూ? వూళ్ళోకి పదరాదా?'

'వస్తాలే. మన్నయ్యకి చెప్పు. నే వచ్చానని' అన్నాడు కరేపాకు.

'అట్లాగే' అని వాళ్ళు వూరివయిపుకి సాగిపోయారు; కరేపాకు, కరేపాకు అంటు గుసగుసలు పోతూ.

చలిగాలి మొదలయింది. చిమ్మ చీకట్లు క్రమ్ముకున్నాయి. సైకిళ్లేసుకుని బస్తీకి వెళ్ళినవాళ్ళు రయ్య రయ్యిన వూరివయిపుగ కబుర్లు చెప్పుకుంటు వెళ్తున్నారు. పొలాలకి వెళ్ళి బళ్ళు తోక్కుంటు మెడల్లోని గంటలు మోగించుకుంటూ వూళ్ళోకి-వూళ్ళోకి సాగిపోయాయి ఎడ్లు. ముసగదీసుకుని కూర్చుండిపోయాడు కరేపాకు మొహం చెల్లక అలాగే కూర్చుండిపోయాడు, మరి ఏం తోచక.

'ఎవర్రా అబ్బాయి అది?' కిర్రు చెప్పులు మోగించుకుంటు వస్తున్న కనకయ్య ఆగి అడిగాడు.

'నేనే' అన్నాడు నీరసంగా.

గొంతు గుర్తుపట్టి 'కరేపాకా?' అన్నాడు కనకయ్య.

'ఆఁ'

'అరె! ఎప్పుడొచ్చావురా?! ఇక్కడ కూర్చున్నావేం?'

'ఇప్పుడేలే.'

'రా. పోదాం.'

'ఏమంది: వస్తా లే ఏద మన్నాయికి చెప్పు నే వచ్చానని'

'అట్లాగేలే. త్వరగా వచ్చెయి. దినెమ్మతో చలిగా వుంది.'

ఎక్కడికీ పయనం

'అలాగేలే బాబాయ్' అన్నాడు కరేపాకు.

కనకయ్య సాగిపోయాడు.

చూస్తూ వుండగానే పొద్దుపోయింది బాగా. కరేపాకు కళ్ళు చీకట్లోకి గుచ్చి గుచ్చి చూస్తు వుండిపోయేయి. చీకటి చీకటిగానే మిగిలిపోయింది. ఆ చీకట్లోంచి ఎవరూ నడిచి వచ్చి 'రా. పోదాం'అని చెయ్యి పట్టుకుని లేవ దీయలేదు అతన్ని.

టీ కొట్లో బల్లలు కాళీ అయేయి—దీపం తీసేసి, తలుపులు వేసుకున్నాడు దుకాణం యజమాని. లాస్టు బస్సు వచ్చి ఆగకుండానే వెళ్ళిపోయింది. వూరు మునగదీసుకుని నిద్ర పోవటానికి సిద్ధపడ్తు వుంది. అయినా అతను అలాగె కూర్చుని నిరీక్షిస్తు వుండిపోయేడు.

కరేపాకు నిరీక్షణ, నిరాశనె తెచ్చిపెట్టింది అతనికి.

కడుపులో పేగులు ఆకలికి అరిచాయి.

అయినా కళ్ళు చించుకుని వూరివైపు పరుచుకున్న చీకట్లలోకి చూడటం మాన లేదు. చలిగాలి వుధృతి నందుకుని ఎముకల్ని కొరుక్కుతినటం మొదలెట్టింది.

అతను ఆ వూళ్ళోనే పుట్టాడు! పెరి గేడు; గారాబంగా పెరిగేడు. అల్లరి చిల్లర గానె తిరిగేడు. తల్లి పుణ్యావతి మొత్తుకునేది. బుద్ధిగా వుండరా అని చెవినిల్లుగట్టుకుని పోరు పెట్టేది. తన పోకిళ్ళకి అయినవాళ్ళు అందరూ చీదరించుకునేవారు. అన్న అనం తయ్య గుర్రుగా చూసేవాడు. అక్క అండా ళ్ళమ్మ తిట్టిపోసేది. గుణాభాయి వున్నవి లేనివి అతనిమీద కల్పించి వూరి వాళ్ళకి చెప్పేది. అలాగ అతన్కి చెడిపోయినవాడుగా ముద్ర పడింది.


చిన్నప్పుడు ఒకసారి అర్ధరాత్రిపూట కన కయ్యగారి దొడ్లోకి చొరబడ్డాడు. గుబురుగా పెరిగిన కరేపాకు చెట్టునుంచి అందినంత ఆకు దూసుకుని రాబోయేడు. కనకయ్య లేచి వెంటబడి పట్టుకున్నాడు. నలుగుర్ని లేపి అల్లరిచేసేడు. అతన్ని అన్న అనంతయ్య, గదిలో పెట్టి పిడిగుద్దులు గుద్దేడు. అన్నీ మౌనంగా భరించేడు. వదిన గుణాభాయి నవ్వుకుంది. 'కరేపాకు, కరెపాకు' అంది. ఆ పేరె వచ్చింది. అసలు పేరు మరుగున పడిపోయింది. అదొక చిత్రమయిన వయస్సు. విచిత్రమయిన ఆలోచనల తీరు లెన్నులు. అటువంటి పన్ను అవసరం వుండి కాదు. అలాగ అన్పించింది. అందులో థ్రిల్ వుందనిపించింది. వెంటనే ధైర్యంగ చేసేడు. పట్టుబడి అభాసుపాలయేడు. చదువులేదు, పనీ పాటా లేదు. పిచ్చి ధైర్యంతో 'ఎడ్వెంచర్సు' చేసేడు. అవన్నీ అపకీర్తినే తెచ్చి పెట్టేయి. నలుగురిలో చులకనవటమే మిగిలింది. ముద్రపడింది. అదీ మొండి తనాన్నె తెచ్చిపెట్టింది. మొండిపనుల్నే చేయించింది.

అండాళ్ళమ్మ పెళ్ళయింది. అత్తారింటికి పోతూ 'బుద్ధిగా వుండరా'-అని మొత్తు కుంది. నవ్వాడు కరేపాకు. అప్పుడె తండ్రి పోయాడు. ఇక అతనికి అదుపు పూర్తిగ పోయింది. విసిగిపోయిన అనంతయ్య తమ్ముడ్ని గురించి పట్టించు కోవటమె మానేసాడు.

'పెళ్ళిచేసుకోరా' అని పోరు పెట్టింది తల్లి. ససేమిరా వద్దన్నాడు – చివరికి విసిగి 'పోన్లే సరే' అన్నాడు. అప్పుడు అతన్కి పిల్లనివ్వటానికి ఎవరూ ముందుకే రాలేదు. ఎవరయినా వచ్చినా గుణాబాయి మాటలువిని అట్నుంచటే పారిపోయారు 'ఇదినీకు తగదు' అని కోడలికి హితవు చెప్పింది పుణ్యావతి 'నను లేని మాటేం అనటంలేదు' అని పోట్లాటకి దిగేది గుణాభాయి. 'ఖర్మ ఖర్మ' అనుకుని నోరుమూసుకొనేది పుణ్యావతి.

అలా అయిపోయింది.

—ఏవిటో అంతా అలా అయిపోయింది. కాలం దొరలి పోయింది.



ఇపుడు తిరిగి చూసుకుని ఆలోచిస్తె అతనికే నవ్వు వస్తుంది అంతా గుర్తువచ్చి తననిచూసి తనే నవ్వుకుంటాడు. అతన్ని చూసి తెలిసిన నలుగురూ కూడా నవ్వుతారు. కాని అతనిలోని ఆ గొప్ప గుణాన్ని గుర్తించరు – కాని ఆ అర్హతని తాత్కాలికంగానైనా తెచ్చిపెట్టుకోరు.

తండ్రి పోగానే వాటాలు వేసి ఆస్తి పంపకాలు చేసేడు అనంతయ్య. కాదని ఎవరూ అనలేదు. అపుడు అతను చూపించిన ఆ స్వార్థాన్ని ఎవరూ వేలెత్తి చూపలేదు. ప్రయోజకుడుగా ముద్ర పడిన వాడు చేసే అప్రయోజకపు పనులన్నీ చెలామణీ అయిపోతాయి సునాయాసంగా. అలాగే సాగాయి అనంతయ్య చెయిదాలు.

ఆ తర్వాత తమ్ముడికి అవసరమయినప్పుడల్లా డబ్బు సర్ది ఒకటొకటిగా అతని ఆస్తిపాస్తులన్నీ స్వాహా చేసేడు అనంతయ్య. అంతా తెగ నమ్ముకుని వూరువదిలి పెట్టి తెగిన గాలిపటంలాగ గాలికి కొట్టుకుపోయేడు కరేపాకు.

పట్నంచేరి రకరకాల వ్యాపారాలు చేసేడు. పుష్కలంగా డబ్బు వున్నంతవరకు పుష్క లంగా స్నేహితులూ దొరికేరు. డబ్బుతో పాటుగా వాళ్ళూ ఎడమెడంగా పోయేరు.

ఒకో జీవిత పయనం అలాగ తాడు బొంగరం లేక సాగిపోవాలనుండవచ్చు. అలాగె అయింది అతని ప్రయాణం. అందుకు అతని బాధ్యతా లేకపోలేదు. ఆ బాధ్యత గుర్తించే సమయానికి అంతా అయిపోయింది!

కరేపాకు మనిషే. హృదయం వుంది. మనసు వుంది. మమతలూ వున్నాయి. అనుబంధాలు పెరిగాయి. కాని వాటికి గుర్తింపు లేదు. అతను మంచి మనసుతోనే బతకాలని ప్రయత్నించాడు. గాని అతను తలపెట్టిన ప్రతి పనీ విఫలమయింది. డబ్బు పోయింది. స్నేహాలు విచ్ఛిన్నమయాయి. బంధువులు చిన్న చూపు చూసారు. పైగా అప్రయో జకుడని ముద్రవేసి చాతనయినంతవరకూ అతన్ని హింసించటానికి ప్రయత్నించారు.

బతుకుబాటలో అతను ఓడిపోయేడు!

'నా అన్న' వాడు లేనివాడయేడు !!

ముద్రపడి చెడిపోయినవాడుగా మిగిలి పోయేడు!!!

ఐనా ఓటమిని చిరునవ్వుతోనె స్వీక రించాడు అతను. చివరిదాకా పోరాడుతూనె

బ్రతకాలని నిశ్చయించుకొన్నాడు. మళ్ళ తిరిగి లాగుకుపోతు వున్న జీవిత ప్రవాహపు ఉరవడిని ఎదిరించలేక తలవంచటానికె నిర్ణయించుకొన్నాడు.

నిజమే – అతను ఎన్నో చెడ్డపన్లూ చేసేడు. అవి అందరి దృష్టిసీ పడ్డాయి. తెలియనితనం, ఆవేశం, కుతూహలంవల్ల అలా జరిగింది అందువలన అనేక సమస్యలు అతనికి ఎదురయేయి.

ఐనా అతనే కొన్ని మంచి పనులూ చేసేడు. అవి అతనికి తప్ప మరొక మనిషికి తెలియదు. దయ, జాలి, మానవత్వం అనే గుణాలు అతనిలో చోటు చేసుకొనటంవలన ఆ మంచిపన్లు జరిగేయి. అందువలన అతనికి సంతృప్తి, శాంతి కలిగి గుండెలు ఆనందం నింపుకొన్నాయి.

ఎంతో వయసు నిండక పోయినా–ఇప్పుడు అతను జీవితపు చరమ దశని చేరుకున్నా ననుకుంటున్నాడు. అందువల్లనే – అతనిలోని మమతానుబంధపు ఝరులు ఉవ్వెత్తున పొంగి–అన్ని కట్టిపడేసి లాగుకొని వచ్చాయి; వచ్చాడు. అతన్ని తిన్నగా గమ్యస్థానం చేర్చటాన్కి అతనిలోని మొహమాటం సిగ్గూ నీలచరిత్రా అడ్డు వచ్చాయి అతనికి!

ఇప్పుడు అనంతయ్య వూళ్ళో మోతుబరి రైతు. అండాళమ్మ కూడా భర్తతో పాటు ఆ వూరే చేరి పప్పు పప్పగానె వుంది. కరేపాకే ఆ వూర్ని వదిలి అందరికీ దూరమయాడు విన్నాళ్ళుగానో.

కరేపాకు చాకలి చిన్నమ్మతో చెప్పాడు. 'మన్నయ్యతో చెప్పు; నె వచ్చానని' అని ఆమె అన్నయ్యతో చెప్పె వుంటుంది. అయన రాలేదు, రాడేమో!

అతనే కనకయ్యతో చెప్పాడు'మక్కాయి'కి చెప్పు నే వచ్చానని' అని. కనకయ్య భోళా మనిషి. ఇంటికయినా వెళ్ళకుండానే తిన్నగా వెళ్ళి అండాళ్ళమ్మకి చెప్పే వుంటాడు అయినా ఆమె కూడా రాలేదు. రాదేమో! ప్చ్.

వాళ్ళు ఇంకేం వస్తారు? అర్ధరాత్రి అవుతోంది.

వివరొస్తారు, ఇంక? తనకి వాళ్ళు కావాలనుకొన్నా వాళ్ళకి తను అవసరం కాదన్పించవచ్చు.

నేను, మన్నయ్య, మక్కాయి అని కొన్ని కొన్ని క్షణాలో ఈ జీవుడు తాపత్రయం, ఉపేక్ష పడటమే గాని–అక్కఎవరు? అన్న ఎవరు? తమ్ముడు ఎవరు? అవసరాలే ప్రాతిపదికగా స్వార్థమే మార్గదర్శిగా జీవితాలో పడి కొట్టుకుపోతు వున్న ఈ మనుషులు 'విలువల్ని' గురించటం జరుగుతుందా?

ఏమో! ఇంక తనకి ఆ వూరికి ఋణం తీరినట్టే. నీర్సంగా – నిరాశతో కరేపాకు లేచాడు.

చీకట్లోనే వెళ్ళి పోవటాన్కి లేచాడు. ఒంట్లో ఓపికలేదు.అయినా ఆచీకటిని, చలిని ఎదుర్కొని వెళ్ళి పోవటాన్కి లేచాడు. విహారంగానే కరేపాకు–నాలుగడుగులు వేశాడు అంతలోనే

'బాబూ! కరేపాకూ'అన్న కాతర స్వరం అతన్ని పట్టి ఆపింది. కరేపాకు నిలబడి ఆశ్చర్యంగానే

> త్వరలో
> **ఆమెకేం కావాలి?**
> ప్రారంభం!

వెనుదిరిగి చూసాడు. అంత దూరాన మినుకు మినుకు మంటున్న వెలుగు! క్రమక్రమంగా ఆ వెలుగు దగ్గరయింది.

'బాబూ!' మమత నిండిన స్వరం.

'ఎవరదీ?' అన్నాడు కరేపాకు ఆశ్చర్యంగా

'బాబూ నేనురా. మీ అమ్మని.'

ఆనందంతో, ఆశ్చర్యంతో పరిగెత్తి, వణుకుతూ వున్న ఆ ముసలి శరీరాన్ని కావలించుకొని ఆనందబాష్పాలు రాల్చాడు, కరేపాకు. కన్నీరు వాగులై ప్రవహించింది.

'ఒరే! కరేపాకూ! 'మెక్కాయ్'కి 'మెన్నయ్య'కి కూడా చెప్పాన్నా, కాని వాళ్ళు రాము పొమ్మన్నారు. నువ్వు అనకపోయినా నేనె 'మెమ్మ'కి చెప్పాను. పిచ్చిది. అప్పట్నుంచీ పోదాం రమ్మని నా ప్రాణం తీసిందనుకో నాకే పన్లు తెమిలేటప్పటికి ఆలస్యమయింది.' అన్నాడు కనకయ్య, లాంతరు పట్టుకుని ఆత్రంగా

'రా బాబూ పోదాం' అంది పుణ్యావతి చివరికి. 'ఎక్కడికి రానమ్మా?' దిగులుగా

'మనింటికేరా' అంది పుణ్యావతి గద్గద స్వరంతో

కరేపాకు నవ్వుకున్నాడు. 'మా ట్నాడ వేంరా?' మొత్తుకుంది పుణ్యవతి


కరేపాకు నవ్వాడు 'అబ్బాయి, నువ్వు అప్పుడూ, ఇప్పుడూ ఇంతేరా. రమ్మని 'తల్లి' అంతగా బ్రతిమాల్తున్నపుడు కాదనటం మంచిది కాదురా.' అన్నాడు కనకయ్య. 'ఇటువంటప్పుడే కోపతాపాలేవన్నా వుంటే మర్చిపోవాలి మరి' అన్నాడు. నవ్వుకున్నాడు కరేపాకు.

నవ్వి నవ్వి – కరేపాకు కళ్లంట నీరు చిమ్మింది

'బాబాయ్! చివరిసారిగా మన్నయ్యని, మక్కాయిని చూడాలని వచ్చాననుకుంటున్నావు? అందుకేగా మరి కానీ వాళ్ళని చూడలేక పోయాను. అమ్మని చూడాలని ఈ 'పిచ్చాడు' అనుకోలేదు–అనుకోకపోయినా నీ దయవల్ల చూసాడు నా కడుపూ, మనసూ నిండింది చాలు బాబాయ్ ఇంక నాకేం అవసరం లేదు వస్తా బాబాయ్, అమ్మా వస్తా, చల్లని నీ మనసుని నేను చచ్చిపోయే దాకా గుర్తు పెట్టుకుంటానమ్మా.'

'ఒరేయ్. ఏంటా అది! ఎక్కడికి పోతావ్!' కనకయ్య అతన్ని పట్టుకున్నాడు

'పోవాల్సిందే బాబాయ్ పోలీసులు నా వెంట పడుతున్నారు. నేను ఒక హత్య కేసులో ఇరుక్కున్నాను. రేపయినా నన్ను పట్టుకుని ఉరి తీస్తారు. తప్పదు అందుకే చివరిసారిగా అందర్నీ చూడాలని వచ్చాను. నా అమ్మని చూసాను – నా వూర్ని చూసాను – చాలు. వస్తా బాబాయ్ కాని నేను నిజంగా చెడ్డవాడ్ని కాదు బాబాయ్ నాకు న్యాయం జరగలేదంతే. అది నా కర్మ. అన్యాయాన్ని సహించలేక ప్రతీకారంగా ఈ హత్య చేసాను శిక్షకి సిద్ధంగానే వున్నాను.' అంటూ కనకయ్య చేతుల వదిలించుకొని చీకట్లో నడిచిపోయాడు, కరేపాకు. ఏడుస్తు వున్న పుణ్యావతిని పట్టుకొని వూరివైపు నాలుగడుగులు వేసాడు కనకయ్య అంతలోనే అక్కడికి పోలీసు వ్యాన వచ్చి ఆగింది!



అట్టమీద బొమ్మ

ఈ వారం (1.10.76) పత్రిక "శ్రీదేవి" ముఖచిత్రంగా అత్యంత శోభాయమానంగా వెలువడింది. "శ్రీదేవి" అని పోల్చుకోవటానికి కొద్ది క్షణాలు ఎక్కువ ఖర్చు పెట్టవలసి వచ్చింది. సీరియల్స్ రెండూ ఉత్సాహవంతంగా వుంటూన్నాయి. "లోకంపోకడ" హ్యూమెన్ కార్టూన్ చాలా బాగుంది. కథలు రెంటిలో "తండ్రిమనసు" మనసును కరిగించేలా ఉంది. సూర్యనారాయణ జీవితానికి సుఖాంతములా మలుపులు లేకపోయేదు నేటి సమాజంలో. నిజానికి వాస్తవికత యిందులో స్పష్టమవుతూందే.

పక్కి గోపాలకృష్ణ పట్నాయక్ (బర్హంపూర్ ఒరిస్సా)

దసరా సంచిక !?

మామూలు పత్రికలో మీరు రెండు కథలు, రెండు సీరియల్స్ వేసేవారు. కాని దసరా సంచిక ప్రత్యేకత ఏమంటే ఒక కథ, ఒక సీరియల్ వేసి, ప్రకటనలు పెంచడం ! ఈ సంచికలో పప్పు,మిగిలి, బెల్లం మాయమైంది !

ఉదయ్ (కాకినాడ—3)

* * *

ఆంధ్రపత్రిక దసరాసంచిక 8.10.76 ఎంతో బాగుంటుందన్న ఆతృతతో పేజీలు గబగబా తిప్పిన మాకు నిరాశే మిగిలింది.

వ్యాపార ప్రకటనలు కొన్ని తగ్గించి, పాఠకులకందించే మామూలు శీర్షికలకైనా ప్రాధాన్యత యివ్వండి. చిన్నాపెద్దా కలిపి ఈ వారం ఏభైకి పైగానే వ్యాపార ప్రకటనలున్నాయి.

ఎం. వి. ప్రసాద్ (కాశీబుగ్గ).

* * *

ఎంతో ఆసక్తితో దసరా ప్రత్యేక సంచికకై ఎదురు చూసినాకు, ఈ దసరా సంచిక నా ఆసక్తికి తగ్గ ఆనందాన్నివ్వలేక పోయింది.

శక్తి హస్తాలలోనూ, మహిషాసురుని హస్తంలోనూ నిండుగా ఆయుధాలుండగా క్రింద సింహం కాలివద్ద ఒక "ఖడ్గము" పడి ఉంది. ఆ ఖడ్గమెవరిది ?

ఇక ప్రత్యేక సంచికలో ఒకే కథ వేయడం శోచనీయం.

'డాక్టర్ వనిత' మొదటి భాగంలోనే నన్ను ఆకట్టుకుంది. 'శోభాదేవి' కథ నాకు నచ్చలేదు. విమర్శలకు ఉత్తరాలలో స్థానం లేదన్న సంగతి తెలిసినా 5 సంవత్సరాలనుండీ పత్రికపై నున్న అభిమానాన్ని చంపుకోలేక వ్రాస్తున్నాను.

కె. సూర్యనారాయణ (రాయగడ—ఒరిస్సా.)

సినిమా

1.10.1976వ ఆంధ్రసచిత్ర వారపత్రికలో శ్రీనివాస్‌గారి సినిమా శీర్షికలో "సూపర్ స్టార్ ఎస్టేర్" తెలుగు చిత్ర రంగానికి వన్నె తెచ్చిన కథానాయకులెందరున్నా నటసామ్రాట్ చక్రవర్తి బిరుదానికి అర్హుడు "నటరత్న" మాత్రమేనన్నది జగమెరిగిన నిజమే. అని వ్రాసినారు. ఇలా వ్రాయడంలో శ్రీనివాస్ గార్కి సమంజసముకాదు. శ్రీ ఎన్. టి. రామారావు గారు కలెక్షన్సు చూసుకొని సంతోషపడతారు కాబోలు. వాస్తవానికి, శ్రీ శోభన్‌బాబుగారు నటించిన సినిమాలకు శ్రీ రామారావుగారి సినిమాల కంటే ఎక్కువ కలెక్షన్స్ వస్తాయి. తారతమ్య మేమిటంటే శ్రీ రామారావుగారు కలెక్షన్సు ప్రేక్షకులకు తెలిసేలా పేపర్లో వేయిస్తారు. శ్రీ శోభన్‌బాబుగారికిఅలాటి ఉద్దేశములేదు. ఇకముందు శ్రీనివాస్‌గారు ఒక రత్నాన్ని 'నటసామ్రాట్ చక్రవర్తి' అని కొనియాడడము మంచిదికాదు.

జి. సురేష్ (జనగామ్)

సినిమా రత్న

మా (వివా) పత్రికల అన్నింటికన్నా, ఇంట్రస్టింగ్ పేపర్ ఏదంటే 'సినిమా' సినీ ఇన్‌ఫర్‌మేషన్ అందిస్తున్న "శ్రీనివాస్" కి "సినిమారత్న" అన్న బిరుదు సమంజసమేనని అనిపించింది.27–3–76 సంచికలో ఉత్తరాల శీర్షికలో చదివిన తరువాత మీరు పత్రిక విలువను పెంచినా, కథలు మాత్రం రెండే వేస్తూ మమ్మల్ని నిరుత్సాహ పరుస్తున్నారు. ఇకమీదట ప్రతివారం తక్కువలో(కథలు)మూడైనా ప్రచురించవలసిందిగా కోరుతున్నాము.

జె. స్వామి, గాయత్రీప్రసాద్, (జగదల్‌పూర్)

విజ్ఞానం

అంగారకునిపై ఇసుక తిరసు వంటి విజ్ఞానదాయకమగు విషయములు ప్రతివారం ఏదోఒకటి ప్రచురించితే బాగుంటుందని నా మనవి.


కె. సుందరయ్యగుప్త (అనంతపురము)

పాలూ — వెన్నా

1.10.76 ఆంధ్రపత్రికలో వంటల శీర్షికలో నేను రాసిన 'రవ్వకేకు' ప్రచురించినందుకు సంతోషము. కాని అందులో 'కావలసిన వస్తువులతో' పాటు ఒక కప్పుపాలు ఒకకప్పు వెన్నగాని నెయ్యిగాని వుండవలెను. నేను అన్ని వస్తువులు వివరంగా రాసినగూర్తు పొరపాటు అయినాగాని సరిదిద్దుకొనాలికదా ?

శ్రీమతి విజయాప్రసాద్ (డోంచింవిల్లి)

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna



SAA/AM/1905 TEL





